WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, జూలై 17, 2025 | సంపుటి - 21 | సంచిక 302 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ముఖం చాటేసిన వానలు

- నైరుతి కానరాక రైతుల్లో ఆందోళన
- పంటలు దక్కుతాయా లేదా అన్న భయం



6లో..

TV3 CHANNEL

## రోడ్డుపక్కన పసికందు వదిలివేత

అక్కున చేర్చుకున్న గ్రామస్థులు

2లో..

## పహల్గామ్ దాడిలో సంచలన విషయాలు

హంతక ముఠా సంతోషంతో గాల్లోకి నాలుగు రౌండ్లు కాల్పులు



2లో..



## ఏసీబీ వలలో

పంచాయతీరాజ్ చీఫ్ ఇంజినీర్

లంచం తీసుకుంటుండగా కనకరత్నం పట్టివేత

పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కనకరత్నం ఏసీబీ వలలో చిక్కారు. డీఈ బదిలీ విషయంలో ఆయన రూ. 50వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

## బ్లడ్‌మనీకి అంగీకరించం



- మృతుడి సోదరుడు
- నిమిష కేసులో కొత్త మలుపు
- న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని వెల్లడి
- ఆమెకు శిక్ష పడాల్సిందేనని డిమాండ్

2లో..

## ట్రంప్ ప్రకటనలపై సమాధానం ఇవ్వాలి

- పార్లమెంట్ వేదికగా ప్రధాని స్పందించాలి
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ నేత జైరామ్ డిమాండ్





- తెలుగు రాష్ట్రాల జల వివాదాలకు చెక్
- సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సీఎంల భేటీ
- ఇచ్చి పుచ్చుకునే వాతవరణంలో చర్చలు
- వెల్లడించిన మంత్రి నిమ్మల రామానాయుడు



అపెక్స్ కమిటీ కాదు కనక ప్రస్తావించలే

# బనకచర్లపై చర్చకు రాలేదు

## కృష్ణా, గోదావరి జలాలపై ఉన్నతస్థాయి కమిటీ

- టెలమెట్రీల ఏర్పాటుకు ఇరు రాష్ట్రాల అంగీకారం
- శ్రీశైలం మరమ్మతులకు సైతం ఓకే
- సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి



2

**న్యూఢిల్లీ,జూలై16(నినాదం):**

తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపై చర్చించడానికి అధికారులు, ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర జలశక్తిశాఖ నిర్వహించిన సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.

## ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు ఖరారు

- రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు
- 566 ఎంపీపీ, జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలు
- 12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులు

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్



2

*త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో ప్రభుత్వం జడ్పీటీ-సీ, ఎంపీపీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటన చేసింది. జడ్పీటీసీ, ఎంపీటీ-సీ స్థానాలను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జడ్పీటీ-సీ స్థానాలు.. 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు- తెలిపింది. 12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులు ఉన్నట్లు- పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.*

**హైదరాబాద్,జూలై16(నినాదం):**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూఎన్సీలు, మండల పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూన్సీ స్థానాల సంఖ్యను ఖరారు చేసింది. మొత్తం 566 జడ్పీటీసీ, మండల ప్రజా పరిషత్ స్థానాలు, అలాగే 5,773 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం చేసిందని చెప్పవచ్చు. ఈ స్థానాలు ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉన్నాయి. అయితే, ఈసారి జడ్పీటీ-సీ, ఎంపీపీ స్థానాల సంఖ్య 539 నుంచి 566కి పెరిగింది.

## గ్రామాల్లో స్థానిక సంబరం

ఎన్నికల కోసం కదులుతున్న పార్టీలు

గ్రామాల్లో ఇప్పటికే ఎవరు దేనికి పోటీ చేస్తున్నారో ఖరారు చేసేసుకుంటున్నారు. సర్పంచ్ ఎన్నికలకు మాత్రం పోటీ విపరీతంగా పెరిగింది.

వివరాలు 2లో..







## టిజిబిజికెఎస్ ఇంచార్జిగా మాజీ మంత్రి కొప్పుల

- కార్మిక సంఘం నుంచి కవితకు ఉద్వాసన
- కెటిఆర్‌తో సమావేశమైన సంఘం నేతలు
- బిఆర్ఎస్‌కు అనుబంధంగాన కార్మిక సంఘం

2

## రాష్ట్రంలోనే తెలంగాణ విశ్వవిద్యాలయం అగ్రభాగాన ఉంది

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



4

## తప్పుడు కేసులకు భయపడేది లేదు..

వడ్డీతో సహా లెక్క చెల్లించడం ఖాయం

- ఈ ప్రభుత్వం మహా అయితే మూడేళ్లు ఉంటుంది
- రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో అధ్వాన పరిస్థితి
- కావాలనే నాపర్యటనలో రెచ్చగొట్టే చర్యలు
- చేసిన అప్పులకు చంద్రాబు లెక్కలు చెప్పాలి
- మీడియా సమావేశంలో మండిపడ్డ జగన్

**అమరావతి, నినాదం:**

తమపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా.. భయపడేది లేదు, ప్రజల తరఫున పోరాటం ఆగేది లేదు అని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తెలిపారు. పెట్టిన తప్పుడు కేసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం అని వార్నింగ్ ఇచ్చారు. మహా అయితే కూటమి ప్రభుత్వం మరో మూడేళ్లు ఉంటుందని, ఆ తర్వాత అన్నీ చెల్లిస్తామని హెచ్చరించారు.చంద్రబాబు ఏడాదిలోనే రూ.లక్షా 75 వేల కోట్లు అప్పులు చేశారని విమర్శించారు.



5

## మానవత్వం పరిమళించిన వేళ

- మంత్రి శ్రీధర్ బాబు ఔదార్యం
- తీవ్రంగా గాయపడి రోడ్డు పక్కన పడి ఉన్న ఓ యువకుడిని చూసి చలించిపోయిన మంత్రి



2

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తన గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు. దిగులు చెందొద్దు... అండగా నేను ఉంటానంటూ రోడ్డు ప్రమాద బాధితుడికి ఆపన్న హస్తం అందించారు. సకాలంలో ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించేలా చొరవ చూపించారు.

## అమరావతి కోసం మరో 40వేల ఎకరాలు

రైతుల్లో తీవ్ర ఆందోళన...భయం

ఉన్నది ఊడ్చేలా ఉన్నారన్న ఆందోళన



5



5

## ఖేలో ఇండియా నిధులివ్వండి

కేంద్రమంత్రికి ఏపీ సీఎం చంద్రబాబు విజ్ఞప్తి

## సవాళ్లు విసరడం.. పారిపోవడం రేవంత్ నైజం

- ఇలాంటి వారు పదవుల్లోకి వస్తారని అంబేడ్కర్ ఊహించలేదు
- దళిత బంధు సాధనసమితి సమావేశంలో కెటిఆర్ ఫైర్



2

**హైదరాబాద్, నినాదం:**

చర్చలకు రమ్మని సవాళ్లు విసరడం..పారిపోవడం రేవంత్‌కు అలవాటు అయ్యిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్ష, అధికార పార్టీల నడుమ సవాళ్ల పర్వం కొనసాగుతోంది. మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపైకేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు తెలంగాణ భవన్‌లో జరిగిన దళిత బంధు సాధనసమితి సమావేశంలో రేవంత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి దొంగలు, లంగలు పదవుల్లోకి వస్తారని ఊహించలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## రాజకీయ అవకాశం దక్కని కులాలకు పదవులు

- 42శాతం రిజర్వేషన్లలో ఆయా కులాలకు పెద్దపీట
- 25వేల మంది బిసిలకు పదవులు దక్కే వరకు పోరాటం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత

2



## రోడ్డుపక్కన పసికందు వదిలివేత

**జనగామ, నినాదం:**
జిల్లాలో ఓ దారుణ ఘటన చోటు–చేసుకుంది. కన్నపేగు బంధాన్ని తెంచుకుంటూ.. ఓ తల్లి రోడ్డు పక్కన పసికందును వదిలేసి వెళ్లిపోయింది. పసిబిడ్డ ఏడుపు విన్న స్థానికులు.. స్నానం పోసి అక్కున చేర్చుకున్నారు. పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా ఆ బిడ్డ తల్లిదండ్రులు కనిపించలేదు. దాంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ముక్కు పచ్చలారని పసికందును బహిరంగ ప్రదేశంలో వదిలేసిన ఘటన జనగామ జిల్లాలో ఇప్పుడు కలకలం సృష్టించింది. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామంలో రోడ్డుపై గుర్తుతెలియని మహిళ పసికందును వదిలేసి వెళ్లింది. బుధవారం తెల్లవారుజామున పసిబిడ్డ ఏడుపు వినిపిస్తుండటంతో.. సమీపంలోని స్థానికులు నిద్ర లేచి చూశారు. అప్పుడే పుట్టిన మగ శిశువు రోడ్డుపై గుక్కపెట్టి ఏడుస్తున్నాడు. నడిరోడ్డుపై ముక్కు పచ్చలారని పసికందును చూసి స్థానికులు చలించిపోయారు. గ్రామంలోని ఒక వృద్ధురాలు చిన్నారిని చేరదీసి.. స్నానం చేయించింది. ఖిలాషాపురం గ్రామస్తులు పసిబిడ్డ తల్లిదండ్రుల కోసం చుట్టు–పక్కల అంతా వెతికినా లాభం లేకపోయింది. బిడ్డకు సంబంధించిన వారు ఎవరూ కనిపించక పోవడంతో గ్రామ పెద్దలు రఘునాథపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు. పసిబిడ్డ తల్లిదండ్రుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. చుట్టు–పక్కల వారా? లేదా దూరం ప్రాంతం నుంచి వచ్చి ఇక్కడ వదిలారా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మొత్తానికి ఈ ఘటన రఘునాథపల్లి మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## పహల్గామ్ దాడిలో సంచలన విషయాలు



**శ్రీనగర్, నినాదం:**
పహల్గామ్ ఉగ్ర దాడి యావత్తు దేశాన్ని కాకుండా ప్రపంచాన్ని కలవరపాటుకు చేసింది. నలుగురు ముష్కరులు తుపాకులతో చెలరేగిపోయారు. మహిళలు, పిల్లల్ని వదిలేసి భర్తలను చంపేశారు. ఇలా 26 మందిని ఉగ్రవాదులు పొట్టనపెట్టుకున్నారు. ఇక ఈ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. దర్యాప్తులో భాగంగా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన స్థానికులను అరెస్ట్ చేశారు. అలాగే సంఘటనాస్థలిలో ఉన్న ప్రత్యక్ష సాక్ష్యులను అధికారులు విచారించారు. అయితే పహల్గామ్‌లో ఉగ్రవాదులు తమ పని పూర్తి చేశాక.. సంతోషంతో గాల్లోకి నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షి ఒకరు అధికారులకు వెల్లడిరచాడు. ఆ దృశ్యాలను ప్రత్యక్షంగా చూసినట్లుగా పేర్కొన్నాడు. ఇక ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. బాట్కోట్ నుంచి పర్వేజ్ అహ్మద్ జోథర్, హిల్ పార్కు నుంచి బషీర్ అహ్మద్ జోథర్‌గా గుర్తించారు. బాట్కోట్, హిల్ పార్క్ రెండు ప్రాంతాలు కూడా పహల్గామ్‌లోనే ఉన్నాయి. విచారణలో ముగ్గురు ఉగ్రవాదుల వివరాలను వెల్లడిరచారు. ఉగ్రవాదులు... లష్కరే తోయిబాతో అనుబంధంగా ఉన్న పాకిస్థాన్ పౌరులుగా నిర్ధారించారు. హిల్ పార్కులోని ఒక గుడిసెలో ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారు. ఆహారం, లాజిస్టికల్ మద్దతు అందించారు. ఇక పర్వేజ్, బషీర్‌ను చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివార) చట్టం, 1967లోని సెక్షన్ 19 కింద అరెస్టు చేశారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని దర్యాప్తు అధికారి మీడియాకు తెలిపారు. ఇక ప్రత్యక్ష సాక్షి దర్యాప్తు సంస్థతో కీలక విషయాలు పంచుకున్నాడు. 26 మందిని చంపిన తర్వాత ముగ్గురు ఉగ్రవాదులు వెళ్లిపోతుండగా తనను ఆపారని చెప్పాడు. కల్మా పఠించమని అడిగారని.. తాను స్థానిక యాసలో మాట్లాడడంతో తనను విడిచిపెట్టేశారని పేర్కొన్నాడు. అనంతరం సంతోషంగా నాలుగు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారని చెప్పుకొచ్చాడు. ఇక పర్వేజ్, బషీర్ కొండ దగ్గర నిలబడి.. ఉగ్రవాదుల వస్తువులను చూసుకున్నారని వెల్లడిరచాడు. కాల్పులు అయిపోయాక.. ముష్కరులు వస్తువులు తీసుకుని వెళ్లిపోయారని పేర్కొన్నాడు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకుని ముష్కరులు దాడి చేశారు. మతం ఆధారంగా దాడి చేశారు. ముస్లిం వ్యతిరేకులను 26 మందిని చంపేశారు. అయితే ఈ దాడిలో నలుగురు ఉగ్రవాదులు పాల్గొన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

## ఏసీబీ వలలో పంచాయతీరాజ్ చీఫ్ ఇంజినీర్

**హైదరాబాద్, నినాదం:**



తెలంగాణ పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కనకరత్నం ఏసీబీ వలలో చిక్కారు. డీఈ బదిలీ విషయంలో ఆయన రూ. 50వేలు డిమాండ్ చేశారు. లంచం డబ్బు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ ఏడాది మార్చి 31న కనకరత్నం పదవీవిరమణ పొందారు. అయితే, ప్రభుత్వం ఆయన పదవీకాలాన్ని మరో ఏడాదిపాటు– పొడిగిచింది. కాగా సొంత శాఖలోని డీఈ తాండూరు నుంచి వికారాబాద్‌కు బదిలీ చేయాలని కోరగా.. కనకరత్నం రూ.50వేలు లంచం అడిగారు. దీంతో డీఈ ఏసీబీని ఆశ్రయించారు. దీంతో కనకరత్నం లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పంచాయతీ రాజ్ కార్యాలయంతోపాటు– కేపీహెచ్‌బీ కాలనీలోని ఆయన నివాసంలోనూ సోదాలు నిర్వహించారు. భారీగా నగదు, ఆస్తులు గుర్తించినట్లు తెలుస్తోంది. అనంతరం కనకరత్నంను అరెస్టు చేసినట్లు– ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ వెల్లడిరచారు.

## బ్లడ్‌మనీకి అంగీకరించం

న్యూఢిల్లీ, నినాదం:



యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. బాధిత కుటుంబాన్ని బ్లడ్ మనీకి ఒప్పించేందుకు సమయం చిక్కిందని అంతా భావించారు. కానీ, అంతలోనే మృతుడి సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహదీ బాంబు పేల్చాడు. నేరానికి క్షమాపణ అంటూ ఉండదని.. చేసిన తప్పుకు నిమిషకు శిక్ష పడాల్సిందేనని ఫేస్ బుక్ వేదికగా పోస్ట్ చేశారు. తాము ఎలాంటి బ్లడ్ మనీని అంగీకరించమన్నారు. బుధవారం శిక్ష అమలు తాత్కాలికంగా నిలిపేసిన అనంతరం మృతుడి సోదరుడు ఫేస్ బుక్‌లో ఇలా పోస్ట్ చేశాడు. ఈ వాయిదాను మేం ఊహించలేదు. మా కుటుంబం రాజీ కుదిర్చేందుకు చేసిన ప్రతిపాదనలు అన్నింటినీ తిరస్కరించింది. ఈ ప్రయత్నాలు మాకు కొత్తేమీ కావు. ఎన్ని విధాలా ఒత్తిడి చేసినా మేం మా అభిప్రాయాన్ని మార్చుకోం. బ్లడ్ మనీకి అంగీకరించే ప్రసక్తే లేదు. నా సోదరుడిని హత్య చేసిన ఆమెకు ఉరిశిక్ష పడితీరాల్సిందే. క్షమాపణ అనే మాటే లేదు. మాకు కావాల్సింది డబ్బు కాదు. న్యాయం అని పోస్ట్ చేశారు. యెమెన్ చట్టం ప్రకారం, మరణించిన వ్యక్తి కుటు–ంబం నిందితులను క్షమించి పరిహారానికి అంగీకరిస్తే శిక్షను రద్దు చేయవచ్చు. అందుకే ఈ విషయమై చాలా కాలం నుంచి భారత ప్రభుత్వం యెమెన్ స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతర చర్చలు జరుపుతోంది. మరో పక్క మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ మృతుడి కుటు–ంబంతో క్షమాధనానికి ఒప్పుకునేందుకు తీవ్ర చర్చలు జరిపారు. నిమిష కుటు–ంబం బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.6కో) క్షమాధనం ఇచ్చేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఇక నిమిషకు బతికే అవకాశాలు లేవని ఆందోళన వ్యక్తం అవుతోంది.

## మానవత్వం పరిమళించిన వేళ

హైదరాబాద్, నినాదం:
రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తన గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు. దిగులు చెందొద్దు... అండగా నేను ఉంటానంటూ రోడ్డు ప్రమాద బాధితుడికి ఆపన్న హస్తం అందించారు. సకాలంలో ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించేలా చొరవ చూపించారు. మంగళవారం రాత్రి అధికారిక కార్యక్రమాలను ముగించుకొని వస్తున్న సమయంలో కేబుల్ బ్రిడ్జి కి సమీపంలో ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రోడ్డు పక్కన పడి ఉన్న ఓ యువకుడిని చూసి చలించిపోయారు. వెంటనే తన వాహనాన్ని ఆపి కిందకి దిగి... బాధితుడికి ఆందోళనకు గురి కావొద్దంటూ ధైర్యం చెప్పారు. స్థానిక పోలీసులను అప్రమత్తం చేశారు. స్వయంగా దగ్గరుండి క్షతగాత్రుడిని ఆటోలో నిమ్స్ ఆసుపత్రికి పంపించారు. సాయంగా ఓ కానిస్టేబుల్ ను కూడా వెంట పంపించారు. ఏదైనా అవసరం అయితే ఫోన్ చేయమని... వ్యక్తిగత సహాయకుడి ఫోన్ నంబర్ ఇచ్చారు. ఆసుపత్రికి చేరుకోగానే నిమ్స్ వైద్యులతో ఫోన్లో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చొరవ తీసుకున్నారు. చికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. సకాలంలో ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందేలా కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు



ఈ భేటీలో ఏపీ ప్రభుత్వం నుంచి గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చే ఉండదన్నారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ– కాదని చెప్పారు. తెలంగాణ హక్కులను కేసీఆర్ గతంలో ఏపీకి ధారాదత్తం చేశారు. ఆయన చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. పెండిరగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించింది. కేంద్రం ఎవరివైపూ మాట్లాడలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రిజర్వాయర్లు, కెనాల్స్ వద్ద యుద్ధప్రాతిపదికన టెలిమెట్రీలు ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై అనుమానాలున్నాయి. టెలిమెట్రీలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాం. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్రమే నిధులు కేటాయిస్తుందని చెప్పాం. వీటి ఏర్పాటుపై గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించింది. ఈ భేటీ– సందర్భంగా టెలిమెట్రీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

### తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఏపీ, తెలంగాణ సీఎంల భేటీ ఇచ్చిపుచుకునే వాతవరణంలో చర్చలు తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వరంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడిరచారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడిరచారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు– పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ– ఏర్పాటు– చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ– పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ– ఏర్పాటు– చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు– తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ– ఏర్పాటు– చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడిరచారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నా రన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ– నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు– చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే –టె–లిమెట్రీ– ఏర్పాటు–కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు– ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం– బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు– తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ–ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ధి చేకూరుతోందని చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం.

# ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల ఖరారు

ఇది 31 జిల్లా పరిషత్‌లలో నిర్వహించబడుతుంది. ఎంపీటీసీ స్థానాల సంఖ్య కూడా 5,817 నుంచి 5,773కి కొద్దిగా తగ్గింది.ఈ ఎన్నికలను ఆగస్టులో జడ్పీటీ–సీ, ఎంపీటీ–సీ స్థానాలకు, సెప్టెంబరులో గ్రామ పంచాయతీలకు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడానికి తీసుకున్న చర్యగా చెప్పవచ్చు. ఈ రిజర్వేషన్ విధానం కింద గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల యూనిట్లుగా, ఎంపీపీలు, జడ్పీటీ–సీలు జిల్లా యూనిట్లుగా, జడ్పీ చైర్పర్సన్‌లు రాష్ట్ర యూనిట్‌గా పరిగణించబడతాయి. ప్రభుత్వం ఈ రిజర్వేషన్‌ను అమలు చేయడానికి ఒక ఆర్డినెన్స్ జారీ చేయనుంది. దీనిని రాష్ట్ర గవర్నర్‌కు పంపించారు. ఈ ఆర్డినెన్స్ చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం హైకోర్టు, సుప్రీంకోర్టులో కేవియట్‌లను దాఖలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ ఎన్నికలు రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు కీలక పోటీ–గా ఉంటాయి. ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామీణ స్థాయిలో తమ పట్టును బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

### గ్రామాల్లో స్థానిక సంబరం

హైదరాబాద్, నినాదం:
స్థానిక ఎన్నికల సమరంపై కాంగ్రెస్‌లో ఉత్సాహం నెలకొంది. బిసి రిజర్వేషన్లు తమను గట్టెక్కిస్తాయని చాలామంది భావిస్తున్నారు. గ్రామస్థాయిలో బిసి నేతలంతా ఇప్పుడు కాంగ్రెస్ జెండా పట్టుకుని ఊరేగుతున్నారు. గ్రామాల్లో ఇంకా బిఆర్ఎస్ పార్టీ కేడర్ బలంగా ఉండగా, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన ఊపుతో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేడర్‌ను బలోపేతం చేసుకోవడం వంటి పరిణామాలతో స్థానిక ఎన్నికల పోరాటం హోరాహోరీగా ఉండనుంది. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చామనే అంశంతో కాంగ్రెస్ ముందుకు వెళ్లనుంది. రిజర్వేషన్లతో పాటు రైతులకు రుణమాఫీ, రైతుభరోసా వంటి కార్యక్రమాలను కూడా కాంగ్రెస్ ఇప్పటికే ప్రచారం చేసుకుంటోంది. కేడర్ కూడా ఉత్సాహంగా ముందుకు సాగుతోంది. గ్రామాల్లో ఇప్పటికే ఎవరు దేనికి పోటీ చేస్తున్నారో ఖరారు చేసేసుకుంటున్నారు. సర్పంచ్ ఎన్నికలకు మాత్రం పోటీ విపరీతంగా పెరిగింది. అలాగే బీఆర్ఎస్ తమకున్న కేడర్, గతంలో చేసిన పనులు, ప్రభుత్వ వ్యతిరేకత కలిసి వస్తుందని అభిప్రాయపడుతోంది. ఇప్పటికే ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తరచూ పార్టీ సమావేశాలు నిర్వహిస్తూ దిశానిర్దేశర చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లు అమలయ్యే పక్షంలో తమ వ్యూహాలను మార్చుకునే అవకాశం ఉంది. ఇక గతంలో ఎన్నడూ లేనంతగా బీజేపీ కూడా స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టింది. ప్రత్యామ్నాయ పార్టీగా ఎదగడానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఉపకరిస్తాయని ఆ పార్టీ నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓటు బ్యాంకును సద్వినియోగం చేసుకుని.. సరైన అభ్యర్థులను నిలిపితే ఫలితం ఉంటుందని నాయకులు అభిప్రాయపడుతున్నారు. అయితే పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తుపై కాకుండా నిర్వహిస్తారు. పరిషత్ ఎన్నికల్లో మాత్రం పార్టీ గుర్తులు ఉంటాయి. కాబట్టి కాంగ్రెస్ పార్టీ ముందుగా పరిషత్ ఎన్నికలను నిర్వహించి, ప్రభుత్వ పనితీరుకు గెలుపు అని చెప్పాలని భావిస్తోంది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని భావిస్తుండగా.. గతంలో రిజర్వేషన్లు తక్కువగా ఉన్న సమయంలోనూ బీసీలు జనరల్ స్థానాల్లో ఎక్కువ సీట్లు గెలుచుకున్నారు. ఒకవేళ బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లు ఇవ్వలేని పక్షంలో పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కాంగ్రెస్ గతంలో భావించింది. దానిపై కొంత విమర్శలు రావడంతో ఎలాగైనా చట్టబద్ధత కల్పించాలని భావిస్తోంది. ఈ విషయమై ఇప్పటికే కేబినెట్ తీర్మానం చేసింది. దాంతో ఆశావహులు పల్లెల్లో ముమ్మరంగా తిరుగుతున్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఇటీవలి కాలంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఎక్కువ సంఖ్యలో నిర్మించడం, సన్న బియ్యం పథకం వంటి అంశాలు తమకు కలిసి వస్తాయని ఆ పార్టీ భావిస్తోంది.



## ట్రంప్ ప్రకటనలపై సమాధానం ఇవ్వాలి

న్యూఢిల్లీ :
ఈ నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్న తరుణంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ప్రశ్నల వర్షం కురిపించడానికి సమాయత్తం అవుతోంది. భారత్ పాక్‌ల మధ్య కాల్పుల విరమణ తానే చేశానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పునరుద్ఘాటించిన సంగతి తెలిసిందే. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ కార్యదర్శి జైరాం రమేశ్ భారత్‌తో వాణిజ్య ఒప్పందంపై ట్రంప్ చేసిన వ్యాఖ్యాలను ట్యాగ్ చేస్తూ సామాజిక మాధ్యమంలో ఓ పోస్టు చేశారు. అందులో భారత్ పాక్ మధ్య అణు యుద్ధాన్ని తానే అపానని ట్రంప్ 23 సార్లు పునరుద్ఘాటించారు. ఈ నెల 21 నుంచి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు జరగనున్నాయి. లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రధాని మోదీ దీనిపై స్పష్టమైన సమాధానం చెప్పాలి. దేశ ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారని జైరాం రమేశ్ పోస్టులో పేర్కొన్నారు. భారత్ పాక్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం తానే చేశానని ట్రంప్ తాజాగా సోమవారం మళ్లీ పునరుద్ఘాటించారు.

## టిజిబిజికెఎస్ ఇంచార్జిగా మాజీ మంత్రి కొప్పుల

**హైదరాబాద్, నినాదం:**
బిఆర్ఎస్ అనుబంధ సింగరేణి కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టిజిబిజికెఎస్ నుంచి ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితను తొలగిస్తూ పార్టీ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు టిజిబిజికెఎస్ వ్యవహారాల ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు టిజిబిజికెఎస్‌ను కల్వకుంట్ల కవిత గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం కెటిఆర్‌తో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం బిఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా అనేక కార్యక్రమాలను చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ దిశగా సింగరేణి ప్రాంతంలో ఉన్న పార్టీ ఎంఎల్ఎలు, ఇంఛార్జీలు, మాజీ మంత్రులతో సమన్వయం చేసుకోవాలని కెటిఆర్ దిశానిర్ధేశర చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోసం పార్టీ తరఫున ఇంచార్జ్‌గా ఇకపై బొగ్గు గని కార్మిక సంఘం వ్యవస్థాపక సభ్యులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యవహరిస్తారని ప్రకటించారు

## సవాళ్లు విసరడం...పారిపోవడం రేవంత్ నైజం

అందుకే ఐదు సంవత్సరాల పాటు– పదవిలో ఉండే విధంగా రాజ్యాంగం రాశారని అన్నారు. లేకుంటే దేశంలో రేవంత్ లాంటి మోసాగాళ్లను రీకాల్ చేసే వ్యవస్థను కూడా ప్రవేశపెట్టేవారని అన్నారు. రేవంత్‌కు దమ్ముంటే.. కూలిందంటున్న మేడిగడ్డ బ్యారేజి మీదనే చర్చ పెడదాం అని.. చర్చకు.. రా అని సవాలు విసిరి చర్చకు వెళితే రేవంత్ రెడ్డి పారిపోయిండని చురకలు అంటించారు. చర్చకు వస్తవా అని పిలిచి పారిపోయిన పిరికి సన్నాసి రేవంత్ రెడ్డి అని సెటైర్లు వేశారు. మరొకసారి నాగార్జునసాగర్ కట్టపైన చర్చకు వస్తావా అని సవాల్ విసిరిండని.. రేవంత్ రెడ్డికి తెలివిలేక కాళేశ్వరాన్ని కులేశ్వరం అంటు–న్నారని ఫైరయ్యారు. నాగార్జునసాగర్ కట్టమీద కాదు.. కానీ మేడిగడ్డ బ్యారేజ్ మీద చర్చకు రావాలని సవాలు విసిరారు. తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం చివరి మడి వరకు నిలిచిన నాయకుడు కేసీఆర్ అన్న సంగతి రేవంత్‌కు తెలుసునని కేటీ–ఆర్ అన్నారు. ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని కేటీ–ఆర్ ఫైరయ్యారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే.. సీఎం రంకెలు వేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏం పీక్కుంటారో పీక్కోండని సీఎం పదేపదే అంటున్నారని.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏం పీక్కుంటారో చూపిస్తారని కేటీఆర్ చురకలంటించారు. రాజకీయాల్లో తిట్లు– వాడడం తమకు ఇష్టం లేదని చెప్పారు. కానీ రేవంత్ రెడ్డికి ఆయన భాషలో చెప్తేనే అర్థమవుతుందని మాట్లాడాల్సి వస్తుందని.. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నట్లు– మేము కూడా తిట్లు వాడక తప్పడం లేదని వ్యాఖ్యలు చేశారు.

## రాజకీయ అవకాశం దక్కని కులాలకు పదవులు

హైదరాబాద్, నినాదం:
25వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. 25వేల పదవుల్లో సగం మంది మన ఆడబిడ్డలకే అవకాశం దక్కుతుందని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇప్పటివరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. బుధవారం తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72కులాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. సర్పంచులు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో.. రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు దక్కేలా సబ్ కోటా ఇవ్వడమూ అంతే ముఖ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. అది కేంద్రం పరిధిలో ఉంటుందని, రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులు కేంద్రం వద్ద పెండిరగ్‌లో ఉన్నాయని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండిరగ్ లో ఉందని వ్యాఖ్యానించారు. గవర్నర్ కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పకుండా వేయించాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, జులై 16 (నినాదం)**

చిన్న పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా సకాలంలో వేయించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం శ్రీరంగా పురం మండల కేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. చిన్నారులకు టీకాలు వేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా సకాలంలో వేయించాలని సూచించారు. టీకాల సమాచారం ఎప్పటికప్పుడు చేరవేయాలని సూచించారు. వంద శాతం పిల్లలకు టీకాలు వేయాలని, వారి సమాచారం ఎప్పటి కప్పుడు అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు. డైబెటిక్ కూడా పరీక్షలు చేసి మందులు ఇవ్వాలన్నారు.

**విద్యార్థులందరికి కంప్యూటర్ శిక్షణ ఇవ్వాలి..**

పిల్లలకు పాఠశాల దశ నుంచే కంప్యూటర్ విద్యపై పట్టు సాధించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశ పెట్టిన కృత్రిమ మేధస్సు (ఎఐ) శిక్షణ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. శ్రీరంగాపురం మండలకేంద్రంలోని జడ్పహెచ్ఎస్ బాలికల పాఠశాలను సందర్శించి కంప్యూటర్ ల్యాబ్ ను తనిఖీ చేశారు. కంప్యూటర్ శిక్షణ ఇస్తున్న అన్ని పాఠశాలల్లో ఇంటర్నెట్ సమస్య లేకుండా నాణ్యమైన ఇంటర్నెట్ కనెక్షన్ తీసుకోవాలని, విద్యార్థులు కృత్రిమ



మేధస్సు శిక్షణ తీసుకునేటప్పుడు హెడ్ సెట్ తప్పకుండా పెట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ఇచ్చిన యూజర్ ఐ.డి ఎవరి ఐ.డి వారే వాడేవిధంగా చూడాలని సూచించారు. పదోతరగతి విద్యార్థులు గణితంలో మంచి పట్టు సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు గణిత ప్రశ్నలను సంధించి విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు



సికింద్రాబాద్ సర్కిల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్‌గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డిని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా డిప్యూటీ మేయర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారంపై ఆయనతో చర్చించారు.

- హైదరాబాద్, (నినాదం):

# మహిళా సంఘాలకు శుభవార్త..!

**కోదాడ (నినాదం):**



మహిళా స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. వారికి అండగా నిలిచి క్రమం తప్పకుండా మహిళా సంఘాలకు వడ్డీలు చెల్లిస్తు బాసటగా నిలుస్తున్నది... తాజాగా రాష్ట్రవ్యాప్తంగా మరో రూ.344 కోట్ల వడ్డీలను విడుదల చేసింది. ఇందులో రూ.300కోట్లు గ్రామీ ణ ప్రాంతాల మహిళా సంఘాలకు, రూ.44 కోట్లు పట్టణ సంఘాలకు కేటాయించారు. ఈ నెల 18 లోగా అన్ని సంఘాల ఖాతాల్లో వడ్డీ రాయితీ నేరుగా జమ చేయనుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 33,932 సంఘాలకు 106.42 కోట్లు విడుదల చేసింది. ఈనెల18 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు వడ్డీ రాయితీ చెక్కులతో పాటు ప్రమాద బీమా, లోన్ బీమా చెక్కులు పంపిణీ చేయనున్నారు.

**బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్వర్యం.!**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో వడ్డీ లేని రుణాల పథకం పూర్తిగా నిర్వీర్యమైపోయింది. 2019 నుంచి 2023 మధ్యకాలంలో రూ. 3,075 కోట్లకు పైగా వడ్డీ రాయితీలు బకాయిలుగా మిగిలి పోయాయి. మహిళా సాధికారతను పరిగణనలోకి తీసుకోకుండా నిర్లక్ష్యం చేయడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. కానీ ప్రజా ప్రభుత్వంలో ఇప్పుడు పథకానికి కొత్త శక్తి వచ్చిందని మహిళా సంఘాలు భావిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశనలో, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చొరవతో పథకం మరింత సమర్థవంతంగా అమలవుతోంది. బ్యాంకుల ద్వారా మహిళలు తీసుకునే రుణాలపై వడ్డీ రాయితీని ప్రభుత్వమే భరిస్తోంది. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రూ. 518.69 కోట్లు మహిళా సంఘాలకు వడ్డీల రూపంలో ప్రభుత్వం చెల్లించగా.. ఇప్పుడు తాజాగా మరో 344.35 కోట్లను విడుదల చేసింది. దీంతో మహిళా సంఘాలకు మొత్తం రూ.862.04 కోట్లు విడుదల చేసింది. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగం గా అన్ని నియోజకవర్గాల్లో బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలు తీసుకున్న రుణాలకు చెక్కుల రూపంలో వడ్డీలను ప్రభుత్వం చెల్లించనుంది. ప్రజా ప్రభు త్వం అధికారం లోకి వచ్చిన తర్వాత సకాలంలో నిధులు జమవుతుండటంతో మహిళా సంఘాల్లో విశ్వాసం, ఉత్సాహం పెరిగింది. ఇది సీతక్క పనితీరుకు నిదర్శనం, కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి ప్రతీక అని సంఘాల సభ్యులు పేర్కొంటున్నారు.

**ఈ నెల 18 వరకు చెల్లింపులు...**

సూర్యాపేట జిల్లాలో 8454 సంఘాలకు డిసెంబర్ 2023 నుండి మార్చి 2024 వరకు 10.88 కోట్లు ఏప్రిల్ 2024 నుండి జనవరి 2025 వరకు 26.88 కోట్లు, వి ఎల్ ఆర్ రిలేటెడ్ బిఎంఎస్ లకు 11.78 కోట్లు మొత్తం 49.54 కోట్లు విడుదల చేసింది. ఈ నెల 18 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు వడ్డీ రాయితీ చెక్కులతో పాటు ప్రమాద బీమా,లోన్ బీమా చెక్కులు పంపిణీ చేయనున్నారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలలో ఈ సంబరాలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. మహిళా సంబరాల పేరిట సమావేశాలు జరిపి పెద్ద ఎత్తున మహిళలను సమీకరించి చెక్కుల పంపిణీ చేయాలని ఆదేశించారు ఎన్నికల ముందు మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేస్తున్నట్లు మహిళలకు చైతన్య పరచాలని సూచించారు. మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. తేట 25 వేల కోట్లకు తగ్గకుండా రుణాలను మహిళా సంఘాలకు సమకూర్చున్నట్లు ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు పేర్కొంటున్నారు. మహిళలా సంఘాలకు వడ్డీల భారం లేకుండా, వారి తరపున ప్రభుత్వమే వడ్డీలను చెల్లిస్తుందని స్పష్టం చేశారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమే

## పుల్ల సాంబయ్య శేష జీవితం ప్రశాంతంగా ఉండాలి

## నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు



**జమ్మికుంట, జూలై 17 (నినాదం)**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమేని పుల్ల సాంబయ్య ఉపా ధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది నేడు పద వి విరమణ పొందడం జరిగిందని వారి శేష జీవితం ప్రశాంతమైన వాతావరణంలో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఉపాధ్యా య వృత్తి పవిత్రమైనదని అలాంటి వృత్తిలో పనిచేస్తూ ఎంతో మంది విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలిచారని వారి శేష జీవితంలో కూడా వీలైనంతవరకు సమాజసేవ చేస్తూ మంచి పేరు పొందాలని ఆయన సూచించారు. పుల్ల సాంబయ్య సతీమణి పుల్ల రాధా కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలిగా పని చేస్తూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో ముందంజలో ఉన్నారని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ వారికి సరైన గుర్తింపు అందిస్తుందని ప్రణవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి మండలాధ్యక్షుడు కొల్లూరు కిరణ్ పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

**సంబంధితులందరికీ**

సాధారణ ప్రజలకు తెలియజేయడమేమనగా కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, రిజిస్టర్డ్ కార్యాలయం, కోరమాండల్ హౌస్, 1-2-10, సర్దార్‌పటేల్ రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ 500003 వారి దిగువ షేర్ సర్టిఫికెట్ దిగువ షేర్ హోల్డర్ పేరున నమోదైన దానిని వారు పోగొట్టుకొన్నారు.

| క్ర.సం. | షేర్ హోల్డర్ పేరు | ఫోలియో నెం. | సర్టిఫికెట్ నెం. | ప్రత్యేక నెం.లు | షేర్ల సంఖ్య |
|---|---|---|---|---|---|
| 1 | అనిల్ కుమార్ ప్రద్యుమ్నకాంత్ మెహత | CFL121448 | 25243 | 12957027 నుండి 12958526 | రూ.1/- ముఖ విలువ కోసం 1500 |

సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమేమనగా పైన తెలియజేసిన షేర్ సర్టిఫికెట్లను కొనుగోలు చేయరాదు లేదా ఏ విధంగాను వాటితో వ్యవహరించరాదు.

సదరు షేర్ సర్టిఫికెట్‌కు సంబంధించి ఏదైనా క్లెయిమ్ కలిగిన ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు ప్రచురణ తేదీనుండి 15 రోజులలోగా సదరు క్లెయిమును కంపెనీకి లేదా వాటి రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ KFin టెక్నాలజీస్ లిమిటెడ్, కార్వీ సెలీనియం, టవర్-బి, ప్లాట్ నెం.31 & 32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్, తెలంగాణ 500032 వారికి దాఖలు చేయగలరు. దాని తర్వాత ఎటువంటి క్లెయిమ్ పరిశీలించబడదు మరియు కంపెనీ డూప్లికేట్ షేర్ సర్టిఫికెట్ జారీకి ముందుకు సాగును.

ప్రదేశము : తెలంగాణ
తేది : 17.07.2025

అనిల్ కుమార్ ప్రద్యుమ్నకాంత్ మెహత



**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda**

**అల్వాల్ బ్రాంచ్,** నెం. 1-5-231/2, గోపాల్ రావ్ కాంప్లెక్స్, అల్వాల్, సికింద్రాబాద్-500010.

**బంగారు వేలము ప్రకటన**

ఈ క్రింద తెలిపిన వ్యక్తులకు తెలియజేయునది ఏమనగా మీరు మీ రుణఖాతాలలోని రుణములు చెల్లించుటలో విఫలమైనారు. బ్యాంక్ నుండి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా మీకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. కావున **తేది: 31.07.2025 మ. 12.00 గం॥లలోగా** మొత్తము రుణము మరియు ఇతర ఛార్జీలతో చెల్లించి, తనఖాపెట్టిన సెక్యూరిటీలను విడిపించుకొనగలరు లేనియెడల బ్యాంక్ ఆవరణములో **తేది: 31.07.2025న మ. 12.30 గం॥లకు** బ్యాంక్‌చే వేలం వేయబడును లేదా ఏదైనా ఇతర వీలైన తేదీలో ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా పూర్తిగా బ్యాంక్ వారి విచక్షణ మేరకు వేలం వేయబడును.

| క్ర.సం. | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత పేరు & చిరునామా | గరిష్ట బరువు (గ్రాములలో | నికర బరువు (గ్రాములలో | బకాయి మొత్తం |
|---|---|---|---|---|---|
| 1. | 3702060 0004771 | కంచరకుంట్ల మెర్సి పర్ణీత, చిరునామా-1: ఇం.నెం. 1-3-221, అజాం గుంజ్, బోధన్ మం॥, బోధన్, నిజామాబాద్, బోధన్-503185. చిరునామా-2: ఇం.నెం. 2-9-50/17, సాయి నగర్ కాలనీ, బొల్లారం, సికింద్రాబాద్-500010. | 72.9 | 61.0 | 296521.01 |
| 2. | 3702060 0004769 | | 35.5 | 31.0 | 150877.36 |
| 3. | 3702060 0004538 | | 59.5 | 50.7 | 283365.90 |

తేది: 17.07.2025
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా



**MANAPPURAM HOME FINANCE LTD.**

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.
సంప్రదించు నెం. 022-68194000/022-66211000

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

అది అలావుండగా, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN")** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీతలను మరియు సహా-రుణగ్రహీతలను** కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవ స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర.సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేది & రావలసిన బకాయి మొత్తం | వాస్తవ స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | పర్వీన్ మహమ్మద్, మహమ్మద్ ఫరీద్ & మహమ్మద్ మున్నెబీ/ MLAP0109003080/ కరీంనగర్ | తెలంగాణ, పిన్‌కోడ్: 505209, కరీంనగర్, గోదావరిఖని పోస్ట్, పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం, జనగాం రెవెన్యూ గ్రామంలోని గోదావరిఖని, శివాజినగర్‌లో మొత్తం 51.93 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ ఏరియాలో 447.37 చ.అ.ల విస్తీర్ణముతో ఇ.నెం. 16-2-177/1తో గల గృహము యావదాస్తి. | 03-09-2024 & Rs. 4,69,165/- | 12-07-2025 |

తేది: 17.07.2025/ ప్రదేశము: కరీంనగర్

సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



**HDFC BANK**

**హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్**

బ్రాంచ్: హెచ్‌డిఎఫ్‌సి హౌస్, ఇం.నెం. 3-6-310, హైదర్‌గూడ రోడ్, బషీర్‌బాగ్, హైదరాబాద్ - 500029.
టెలిఫోన్ నెం: 18002100018/040-66588491- CIN L65920MH1994PLC080618, వెబ్‌సైట్: www.hdfcbank.com

**స్వాధీనతా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్స్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదువబడే సెక్షన్-13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ (ఇంతకుముందు హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ ఉత్తర్వు తేది: 17 మార్చి, 2023** ప్రకారం గౌరవనీయులైన ఎన్‌సిఎల్‌టి ముంబయి వారిచే ఆమోదించబడిన విలీన పథకం ప్రకారం ద్వారా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైంది) (హెచ్‌డిఎఫ్‌సి) వారి అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీత(లు) లకు ఈ క్రింద వారి పేర్లతో సహా తెలియజేసిన బకాయి మొత్తమును వడ్డీతో సహా మరియు వర్తించబడే రేట్లతో సదరు నోటీసు/లు తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులలో తెలిపిన మొత్తము, అనుషంగిక ఖర్చులు, ధరలు, ఛార్జీలు మొ॥గు వాటిని నేటి వరకు/రుణం తీరేవరకు తిరిగి చెల్లించమని కోరడమైనది.

| క్ర సం. | రుణగ్రహీత(లు) & సహ-రుణగ్రహీత(లు) పేరు | మొత్తము రావలసిన బకాయిలు | డిమాండ్ నోటీసు తేదీ | స్వాధీనత తేదీ | సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ కోర్వత్ దామోదర్ నాయక్ (రుణగ్రహీత) | 31-మే-2023* నాటికి రూ.31,59,919/-(రూపాయలు ముప్పై ఒక లక్షల యాభై తొమ్మిది వేల తొమ్మిది వందల పంతొమ్మిది మాత్రమే) | 20-జూన్-2023 | 11-జూలై-2025 (లాంఛనప్రాయ స్వాధీనత) | మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ మండలం, G.O.Ms. No. 215, MA&UD (Elec.I) Dept., Date: 29-5-2012 ప్రకారం ప్రస్తుతం మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, పూర్వం యెనుగొండ గ్రామ పంచాయతీ ఏరియా, యెనుగొండ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.లు 457, 458, 458/2/ఎ మరియు 459 లలోని 200 చ.గ.లు లేదా 94.06 చ.మీ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 63లో నిర్మించబడిన, 1012.50 చ.అ.లు లేదా 94.06 చ.మీ.ల విస్తీర్ణంలో ఉన్న ఆర్.సి.సి. రూఫ్ గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నంబర్ 62, పశ్చిమం: ప్లాట్ నంబర్ 64, ఉత్తరం: ప్లాట్ నంబర్ 80, దక్షిణం: 25 అడుగుల రోడ్డు. |
| 2 | శ్రీ మహ్మద్ అక్బర్ (రుణగ్రహీత) | 31-జనవరి-2024* నాటికి బకాయిలు రూ.85,29,879/-(రూపాయలు ఎనభై ఐదు లక్షల ఇరవై తొమ్మిది వేల ఎనిమిది వందల డెబ్బై తొమ్మిది మాత్రమే) | 12-ఫిబ్రవరి-2024 | 11-జూలై-2025 (లాంఛనప్రాయ స్వాధీనత) | మహబూబ్‌నగర్ రిజిస్ట్రేషన్ మరియు సబ్ జిల్లా, మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, బ్రహ్మణ్‌వాడి వీధి, పాశ బొలి వద్ద ఉన్న 240.00 చ.గ.లు లేదా 200.74 చ.మీ.ల విస్తీర్ణము గల దాబా కట్టుబడి ప్రదేశముతో ఖాళీ భూమితో పాటు ఇం.నెం. 4-9-30 & 4-9-30/ఎ గల ఆర్.సి.సి. గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 10 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: 4-9-96/ఎ, ఉత్తరం: ఇం.నెం. 4-9-31 & 4-9-34, దక్షిణం: 30'-0" అడుగుల రోడ్డు. |
| 3 | శ్రీ ఎండి. అన్వర్ హుస్సేన్ (రుణగ్రహీత) | 31-జనవరి-2024* నాటికి రూ.44,96,184/-(రూపాయలు నలభై నాలుగు లక్షల తొంభై ఆరు వేల నూట ఎనభై నాలుగు మాత్రమే) | 14-ఫిబ్రవరి-2024 | 11-జూలై-2025 (లాంఛనప్రాయ స్వాధీనత) | రిజిస్ట్రేషన్ జిల్లా మహబూబ్‌నగర్ మరియు సబ్ జిల్లా జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలం, జడ్చర్ల గ్రామం & గ్రామ పంచాయతీ వద్ద ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ 1171.91 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియాతో పాటు 153.28 చ.మీ.లకు సమానమైన 183.33 చ.గ.ల విస్తీర్ణము గల సర్వే నెం.281 (పార్ట్) లోని బ్లాక్ నెం.5లో ప్లాట్ నెం. 18 (భాగము)లో గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నంబర్ 18 (పార్ట్) లో మిగిలిన భాగం, దక్షిణం: 30'-0" వెడల్పు రోడ్డు, తూర్పు: 33'-0" వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నంబర్ 15 & 16. |
| 4 | శ్రీ ఎస్ నారాయణ (రుణగ్రహీత) శ్రీమతి సందుల సులోచన (సహ-రుణగ్రహీత) సాగర్ ఎంటర్‌ప్రైజెస్ (సహ-రుణగ్రహీత) ప్రతినిధిగా ప్రొప్రైటర్ శ్రీ ఎస్ నారాయణ | 29-ఫిబ్రవరి-2024* నాటికి రూ.80,19,291/-(రూపాయలు ఎనభై లక్షల పంతొమ్మిది వేల రెండు వందల తొంభై ఒకటి మాత్రమే) | 21-మార్చి-2024 | 11-జూలై-2025 (లాంఛనప్రాయ స్వాధీనత) | రంగారెడ్డి జిల్లా (ఇప్పుడు జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ క్రింద), రాజేంద్రనగర్ మున్సిపాలిటీ, కాటేదాన్ గ్రామం, బాబుల్ రెడ్డి నగర్ వద్ద ఉన్న 300 చ.గ.లు లేదా 250.8 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం.48/6 లోని నెం.లు 32/ఎ మరియు 25/పార్ట్ గల ప్లాట్‌లో మున్సిపల్ నెం. 6-5-54/బి/1 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 25/పార్ట్, దక్షిణం: ప్లాట్ నెం. 32/బి, తూర్పు: ప్లాట్ నెం. 26 మరియు 31, పశ్చిమం: 30' వెడల్పు రోడ్డు. |
| 5 | శ్రీమతి అరుణమ్మ (రుణగ్రహీత) శ్రీ రాజు ఎరుపుల (సహ-రుణగ్రహీత) | 29-ఫిబ్రవరి-2024* నాటికి రూ.27,04,151/-(రూపాయలు ఇరవై ఏడు లక్షల నాలుగు వేల నూట యాభై ఒకటి మాత్రమే) | 23-మార్చి-2024 | 11-జూలై-2025 (లాంఛనప్రాయ స్వాధీనత) | మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలం, జడ్చర్ల గ్రామం & మున్సిపాలిటీ వద్ద ఉన్న బ్లాక్ నెం.7లోని సర్వే నెం.494లో 200 చ.గ.లు లేదా 167.22 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.13లోని 1373.04 [illegible] |
| 6 | [illegible] | 31-జనవరి-2025* నాటికి రూ. 37,02,438.21/-(రూపాయలు ముప్పై ఏడు లక్షల రెండు వేల నాలుగు వందల ముప్పై ఎనిమిది మరియు పైసలు ఇరవై ఒక్క మాత్రమే) | 19-ఫిబ్రవరి-2025 | 10-జూలై-2025 (లాంఛనప్రాయ స్వాధీనత) | [illegible] ప్లాట్ నెం. 207. |

* భవిష్య వడ్డీతో, అనుషంగిక ఖర్చులు, ధరలు మరియు ఛార్జీలు మొదలగునవి నేటి వరకు చెల్లింపు మరియు / లేదా తీరేవరకు.
అయినప్పటికీ పైన తెలిపిన రుణగ్రహీత/లు/ చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు) పైన తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున ప్రత్యేకించి పైన తెలిపిన రుణగ్రహీత/లు/ చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)కు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/వారికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచు హెచ్‌డిఎఫ్‌సి వారి అధీకృత అధికారి/లు పైన తెలిపిన స్థిరాస్తి(ల)ను/ సెక్యూర్డ్ ఆస్తి(ల)ను పైన తెలిపిన తేదీన స్వాధీనం చేసుకోవడమైనది.
కావున ప్రత్యేకించి పైన తెలిపిన రుణగ్రహీత/లు/ చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)ను మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా పైన తెలిపిన స్థిరాస్తి(లు) / సెక్యూర్డ్ ఆస్తి/ల పై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే **హెచ్‌డిఎఫ్‌సి** వారికి తనఖా క్రింద వర్తించును. సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) లోని సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు ఇదే సరైన సమయమని భావించమని కోరుతూ రుణగ్రహీత/లు/ చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు) అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 16-జూలై-2025
రిజిస్టర్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి- 400013

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరపున
సం/- అధీకృత అధికారి


# ఆధార్ సెంటర్ లో కిక్కిరిసిన జనం

## ప్రత్యేక క్యాంపు సెంటర్‌లో మొరాయిస్తున్న కంప్యూటర్లు... వెనుతిరిగి పోతున్న ప్రజలు

**మణుగూరు జూలై 16 (నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా కలెక్టర్ జితేశ్వి పాటిల్ ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా మణుగూరులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లో మొదటి రోజు కంప్యూటర్లు మొరాయించడంతో లబ్ధిదారులు సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర జాప్యం జరిగినట్లు స్థానిక తహసిల్దార్ అద్దంకి నరేష్ పేర్కొన్నారు. ఆధారం అప్డేట్స్ లో రెండో రోజు కూడా పనులు నిర్వహణ మందకుడిగా సాగుతుందని ఆయన తెలిపారు. ఆధార్ కార్డు లో ఉన్న లోపాలను సరిదిద్దుకునేందుకు జిల్లా కలె క్టర్ ద్వారా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం విధితమే. కానీ ఆధార్ కౌంటర్లో అనుకున్న స్థాయి లో ఫలితాలు రాకపోవడం అధికారులు నిరాశను కలిగించింది. ఎర్రటి ఎండలో మహిళలు చంటి బిడ్డ తల్లులు వృద్ధులు క్యూలో నిలబడటం, సరైన ఆధారాలు పత్రాలు లేకపోవడం దానికి తోడు కంప్యూటర్లు మొరాయించడం లాంటి సాంకేతిక సమస్యలతో ప్రజలు పెద్ద ఎత్తులో వెనిదిరిగి వెళ్లాల్సి వచ్చింది. నియోజకవర్గ వ్యాప్తంగా మణుగూరులో ఏర్పాటు చేసిన ఆధార్ కార్డులు క్యాంపులో మొదటి రోజు కేవలం 126 మంది ఆధార్ వివరాలు అప్డేట్ అయ్యాయని





తాసిల్దార్ తెలిపారు. ప్రతి అప్డేట్ కు సగటున 30 నుండి 45 నిమిషాలకు సమయం పడుతుందని, మొదటిరోజు కంప్యూటర్లు సాంకేతిక లోపాల వల్ల పనులు నెమ్మదిగా జరిగాయని ఆయన పేర్కొన్నారు. ఆధార్ క్యాంప్ కి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో స్థానిక తాసిల్దార్ అద్దంకి నరేష్ ప్రజల సౌకర్యార్థం త్రాగునీటి వసతిని, మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. అలాగే ఆధార్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీ సులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన ఆధార్ కార్డులో పెద్ద ఎత్తులో లోపాలు ప్రభుత్వ అధికారులు గుర్తించారని వీటిని అప్డేట్ చేయటంలో తీవ్రమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ఆధార్ సెంటర్లో అప్డేట్ కోసం పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు రావడంతో జిల్లా కలెక్టర్ చొరవతో ఇటువంటి క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ అద్దంకి నరేష్ పేర్కొన్నారు. ఆధార్ కేంద్రాల వద్ద అప్డేట్ కు భారీ స్పందన వచ్చిన నేపథ్యంలో అధికారులు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఆధార్ కార్డులు అప్డేట్ కి వచ్చే ప్రజల వద్ద సరైన ఆధారాలు డాక్యుమెంట్స్ లేకపోవడంతో పనుల్లో తీవ్ర జాపం జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆధార్ సెంట ర్లో ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో దానికి తోడు వాతావరణం సహకరించకపోవడంతో ఎండ కి పిల్లలు వృద్ధులు అల్లాడిపోతున్నారు.

# పెబ్బేరు మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి

## రూ.11 కోట్ల 26 లక్షలతో 30 పడకల ఆసుపత్రి : సుమారు రూ.8 కోట్లతో నిర్మించనున్న గోదాములకు ఎమ్మెల్యే మేఘారెడ్డి భూమి పూజ

**వనపర్తి ప్రతినిధి, జులై 16 (నినాదం):**

ఆసియా ఖండంలోనే గుర్తింపు పొందిన పెబ్బేరు మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయనున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెబ్బేరు మునిసిపాలిటీలో నూతనంగా నిర్మించనున్న 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికీ, ఇటీవల ప్రమాదవశాత్తు కాలిపోయిన వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంతో పాటు మరో నూతన గోదాం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రూ.11 కోట్ల 26 లక్షల వ్యయంతో 6 పడకల నుంచి 30 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించి నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నో ఎళ్లుగా ప్రధానంగా ఉన్న సమస్యను తీర్చేందుకే ప్రభుత్వం ప్రస్తుతం రూ.11.26 కోట్లను విడుదల చేసిందన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీ జాతీయ రహదారిని ఆనుకుని ఉండడంతో రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భంల్లో క్షతగాత్రులను మొదట పెబ్బేరుకే తీసుకువస్తారని,గత పాలకుల నిర్లక్ష్యంతో ఇక్కడి ఆసుపత్రిని 6 పడకలకే పరిమితం చేయడంతో ట్రీట్మెంట్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చిందన్నారు. ఈ సమస్యపై పూర్తిగా స్టడీ చేసి సీఎంతో పాటు మంత్రులను కలిసి వెంటపడి భట్టి విక్రమార్కను ఒప్పించి 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని చెప్పారు. ముందుగా పెబ్బేరు మార్కెట్ యార్డులో గతంలో అగ్ని ప్రమాదంలో దగ్ధమైన గోదాం భవన నిర్మాణం తోపాటు మరో 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల మరో గోదాం నిర్మాణానికి ప్రభుత్వం దాదాపు రూ.8 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకు సంబంధించి ఆయన భూమి పూజ చేసే పనులను ప్రారంభించారు. పెబ్బేరు పట్టణం దినదినాభివృద్ధి చెందుతుందని దానిని దృష్టి లో ఉంచుకొని త్వరలో ఆర్డీవో ఆఫీసు, పోలీసు సర్కిల్ ఆఫీసును కూడా తీసుకొస్తున్నట్లు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు రంజిత్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, సురేందర్ గౌడ్, గంధం రాజశేఖర్, మైనార్టీ అధ్యక్షులు షకీల్, దయాకర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, పాతపల్లి సర్పంచ్ రవీందర్, వెంకటేష్ సాగర్, నాయుడు, పెబ్బేర్ పట్టణ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# వికలాంగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**అల్వాల్, జూలై 16 (నినాదం):** వికలాంగులకు, పెన్షన్ దారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ పెంచి అందించడంతోపాటు వారి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజ్గిరి లో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 13న హైదరాబాదులో జరగనున్న వికలాంగులచేయూత పెన్షన్దారుల మహా గర్జన సభ విజయవంతంచేయాలని ఆయన కోరారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని రేవంత్ సర్కారు వెంటనే అమలు చేయాలని లేదంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలుపొంది 19 నెలలు గడుస్తున్న ఇచ్చినా హామిని నిలబెట్టుకపోవడం సరి కాదని తెలిపారు. వికలాంగుల పెన్షన్ 6000కు, చేయూత పెన్షన్ 4వేలకు కండరాల క్షీణత వారికి పెన్షన్ 15 వేలకు పెంచాలని, వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేయాలని వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలని సూచిం చారు. ఆరోగ్యశ్రీ పథకం, పెన్షన్ పెంపు ఆరు కిలోల బియ్యం, ఇలా పేదల కోసం ఎమ్మార్పీఎస్ అందించిన ప్రజా సంక్షేమ పథకాల విషయాలను ఈ సభలో వివరించారు. పేదల ప్రక్షపాతిగా ఒక పేదవాడిని పేదవాడి కష్టాలు తెలిసిన వాడినై పేదల సమస్యలపై పోరాడుతానని గతంలో పోరాడి సాధించుకున్న చరిత్ర ఎమ్మార్పీఎస్ కు ఉందని ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా ముందుకు వెళ్తామని తెలిపారు.13 ఆగస్టు హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జరిగే వికలాంగుల మరియు చేయూత పెన్షన్దారుల మహా గర్జన సభకు లక్షలాదిగా కదలి రావాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్ వినయ్,ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు కేశపాగ రామచందర్ మాదిగ, కళా మండలి నాయకులు ఎన్ వై అశోక్ మాదిగ, విహెచ్ పిఎస్ జిల్లా ఇన్చార్జి నరసింహ, ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ప్రణయ్ మాదిగ,బచ్చలకూర స్వామి, సిల్వేరి శ్రీను,కేశవ్ అంజి, యాదగిరి, సలోమి, పరశురాం,బాల నరసింహ, లతోపాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని పెన్షన్ దారులు, వికలాంగులు ఈ సభలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గవర్నర్ చేతుల మీదుగా ఎంబీఏ గోల్డ్ మెడల్ అందుకున్న రష్మి




నిజామాబాద్ ప్రతినిధి, జూలై 16 (నినాదం) : తెలంగాణ యూనివర్శిటీలో బుధవారం పట్టభద్రుల మహాసభ లో ఎంబీఏ విభాగంలో ఉత్తమ విద్యార్థిగా ఎంపికైన రష్మి తిగలపల్లికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తెలంగాణ యూనివర్శిటీ ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ గోల్డ్ మెడల్ అందజేశారు. రష్మీ ఈ అవార్డును సాధించడంపై యూనివర్శిటీ అధ్యాపక వర్గం, స్నేహితులు, కుటుంబ సభ్యులు ఆమెను అభినందించారు. ఆమె నిరంతర శ్రమ, అంకితభావం, ప్రతిభకు ఇది నిలువెత్తు గుర్తిం పుగా నిలిచిందని వారు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పురస్కరించుకుని రశ్మి మాట్లాడు తూ "ఇది నా జీవితంలో ఒక ముఖ్య ఘట్టం. నాకు మార్గనిర్దేశనం చేసిన ఉపాధ్యాయుల కు, నా కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని భావోద్వే గంగా స్పందించారు. లత, టీ. అనిల్ కుమార్ దంపతుల రెండవ కుమార్తె రష్మి తిగల పల్లి తల్లి లత ఒక ప్రైవేట్ పాఠశాలలో హెచ్ఆర్ డైరెక్టర్గా బాధ్యతలు నిర్వర్తిస్తు న్నారు. తండ్రి అనిల్ కుమార్ ఇటీవలే పాలిటెక్నిక్ కళాశాలలో లెక్చరర్గా రిటైర్ అయ్యారు. విద్యకు ప్రాధాన్యం ఇచ్చే కుటుంబంలో పెరిగిన రశ్మికి ఇది తగిన గుర్తింపు అని పలువురు కొనియాడారు. ఈ అవార్డు ఆమె భవిష్యత్ కెరీర్కు మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉన్నదని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ ప్రతినిధులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


### కోయచెలకలో 20 మంది లబ్ధిదారులకు
# ఇందిరమ్మ పత్రాలు పంపిణీ



ఖమ్మం,జులై 16(నినాదం): ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామంలో గుర్తించిన20 మంది పేదలకు అధికారులు ఇందిరమ్మ పత్రాలు పనులు చేశారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన సభలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా మొదటి విడతగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి సహకారంతో 20 మంది లబ్దిదారులకు ఇల్లు కట్టుకోవడానికి లిమంజూరు పత్రాలులి లిఇంద్రమ్మ కమిటీలి ద్వారా పంపిణీ చేయడం జరిగిందిని అన్నారు. లబ్ధిదారులు తొందరగా గవర్నమెంట్ సూచించిన విధంగా ఇల్లు కట్టుకోవాలని తెలియజేసినారు. ఇల్లు రాని వాళ్లు ఎవ రూ కూడా ఆందోళన పడాల్సిన అవస రం లేదు మరో 15 రోజుల్లో రెండో విడత ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి లబ్ధిదారులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్ణచంద్రరావు, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 16 మంది కార్మికుల సమస్యలను ఎజెండాలో చేర్చాలి

**మేయర్కు కార్పొరేటర్ బిజి క్లెమెంట్ వినతి**



ఖమ్మం, జులై 16(నినాదం) : ఖమ్మం కార్పోరేషన్లో పని చేస్తున్న 16 మంది ఉద్యోగులను కెఎంసియే నేరుగా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో తీసుకునే అంశాన్ని ఎజెండాలో పెట్టాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఖమ్మం కార్పొరేటర్ బిజి క్లెమెంట్ మేయర్ పునుకొల్లు నీరజను కోరారు. బుధవారం మేయర్ పునుకొల్లు నీరజను వారి చాంబర్లో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు తో కలిసి బిజి క్లెమెంట్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పబ్లిక్ హెల్త్ పనిచేసి ప్రస్తుతం మిషన్ భగీరథ వాటర్ ఫిల్టర్ ఆపరేటర్లు, పంపు ఆపరేటర్లు, లీకేజీ వర్కర్లుగా పని చేస్తున్న 16 మంది ఉద్యోగులకు 2024 ఫిబ్రవరి మూడున జరిగిన కౌన్సిల్ సమావే శంలో ఇచ్చిన హామీ మేరకు వారిని కెఎంసినే –నేరుగా వారిని అవుట్ సోర్సింగ్ విధా నంలో తీసుకోవాలన్నారు. దాని కొరకు ఈ నెల 23న జరిగే జనరల్ కౌన్సిల్ సమావేశం లో ఎజెండాలో పొందుపర్చాలని మేయర్ను కోరారు. బడ్జెట్ సమావేశాల సమయంలో కూడా కమిషనర్తో పాటు జిల్లా కలెక్టర్ హామీ –ఇచ్చినట్లు మేయర్కు గుర్తు చేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు రెండు సంవత్సరాల పెండింగ్ వేతనాలను చెల్లించినందు కు ఈ సందర్భంగా మేయర్కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కర్లు గుడ్ల మహేష్, వేముల హరీష్, పద్మాల వెంకటేశ్వర్లు, సాంపాటి మహేష్, బత్తిని శివకృష్ణ, చోరపాటి గురుమూర్తి, వీరపనూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# కరుణించని వరుణుడు

**వానలు కురవాలి పంటలు పండాలి వరుణ దేవుడా**



ఆళ్లపల్లి జూలై16 (నినాదం) : వానలు కురవాలి విరివిగా పంటలు పండాలి వరుణ దేవుడా అంటూ మండల కేంద్రంలోని బొడ్రాయి కి 108 వెన్నెల నీటితో స్థానిక రైతులు అభిషేకాలు నిర్వహించి సంబరాలు చేశారు. వర్షాలు లేక విత్తిన విత్తనాలు మొలకెత్తక రైతులు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికే విత్తనాల కోసం ఎరువుల కోసం అప్పులు చేసి సాగు చేస్తున్న రైతన్నలకు. అప్పుల భారంతో పాటు వరుణ దేవుడ కరుణించక దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారు. అనాదిగా బొడ్రాయికి మైసమ్మకు సంబరాలు జరుపుతే వర్షాలు కురుస్తాయని నమ్మకం అదే క్రమంలో మండల కేంద్రంలోని స్థానిక రైతులు అబ్బు నాగేశ్వరరావు, నరెడ్ల వెంకన్న, ఆధ్వర్యంలో ఆళ్లపల్లి బొడ్రాయికి నూట ఎనిమిది బిందెల నీటితో డప్పు వాయిద్యాల మధ్య అభిషేకం నిర్వహించి వానలు విరివిగా కురవాలని పంటలు బాగా పండాలని భగవంతుని ప్రార్థించారు. తదనంతరం తునికి బండల గ్రామంలో గోదారమ్మ తల్లి కిన్నెరసాని వాగులో నీటిని ఉంచుకొని మూడు కిలోమీటర్ల మేర బిందెలతో పాదయాత్ర చేసి బొడ్రాయికి నీళ్లు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కందిమల్ల రవి, నరేడ్ల ప్రవీణ్ కుమార్ వర్మ, అబ్బు సమ్మయ్య, నరెడ్ల శ్రీను, పానుగంటి నరసింహారావు, కందిమల్ల రాజు, దేవేంద్రం, శోభన్, నరేడ్ల, వెంకన్న, నరసింహారావు, సత్యం, కందిమల్ల స్వరూప, నరసింరత్నం, భవాని, రమాదేవి, ఉమాదేవి, అనసూర్య, సరిత, సుధారాణి, ఝాన్సీ, మందాకిని తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే తెలంగాణ విశ్వవిద్యాలయం అగ్రభాగాన ఉంది

**తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**






నిజామాబాద్ ప్రతినిధి, జులై 16 (నినాదం) : రాష్ట్రం పేరుతో ఏర్పాటు చేసిన తెలంగాణ విశ్వవిద్యాలయానికి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇందుకు గర్వంగా చెబుతున్నానని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ విశ్వవిద్యాల యంలో ప్రతిష్టాత్మకమైన రెండవ స్నాకోత్సవం వేడు కలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ స్నాతకోత్సవాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ చైతన్య వంతమైన ఈ మట్టిలోని ప్రజల ఆకాంక్షలు, సామర్థ్యాలు విశ్వవిద్యాలయ అభివృద్ధిలో స్ఫూర్తిని స్తున్నాయని పేర్కొన్నారు. ఈ విశ్వవిద్యాలయం సాధించిన విజయాలు, విశేషమైన ప్రగతిపూ ర్వకమైన సంఘటనలు రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. 2006లో ఆరు కోర్సులతో ప్రారంభమై నేడు ఏడు విభాగాలలో 24 ఉపవిభాగాలుగా 31 కోర్సులతో బిక్నూరు సారంగపూర్ క్యాంపస్లతో సహా ఇక్కడ ప్రధాన క్యాంపస్ లో విద్యా వికాసం చెందడం ఆనందంగా ఉందని తెలిపారు. గడిచిన 19 సంవత్సరాల కాలంలో ఇక్కడి అధికారులు అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధకుల ఉమ్మడి కృషి అంకితభావం ప్రతిబింబిస్తుందన్నారు. స్నాతకోత్సవ ఏర్పాట్లు కేవలం విద్యాపరమైన లక్ష్యసాధన మాత్రమే కాదని విశ్వవిద్యాలా యంలో నాణ్యమైన, సాంకేతిక విద్య, ఉపాధి కల్పించే భవిష్యత్ ప్రయాణానికి మార్గాన్ని నిర్దేశిస్తుం దన్నారు. 2023 - 24 రాష్ట్ర ఆర్థిక సర్వే ప్రకారం 51 శాతం పట్టభద్రులు దేశానికి నైపుణ్యాల కొరత తీరుస్తూ ఉద్యోగాలు పొందుతున్నారన్నారు. ఈ విశ్వవిద్యాల యం అనేకమైన, ఆశాజనకమైనటువంటి పారిశ్రామిక విద్యాపరమైన సంబంధాలతో ముందుకు పోవడం స్వాగతించాల్సిం దన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చెప్పినట్లు విద్య యొక్క అంతిమ లక్ష్యం సృజనాత్మకమైన మానవుని తయారు చేయడంతో పాటు , ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ చారిత్రాత్మకమైన అభివృద్ధిని స్పృశించడం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొఠారి కమిషన్ లో చెప్పినట్లుగా దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్ద పడుతుందనేది విశ్వవిద్యాలయ విజయాలు రుజువు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన భారత రసాయన శాస్త్ర సాంకేతిక సంస్థ మాజీ డైరెక్టర్ ఆచార్య శ్రీవారి చంద్రశేఖర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం నుండి బయటకు వెళ్లిన ప్రతి విద్యార్థికి ఆందోళనతో పాటు అవకాశాలు కనిపిస్తాయి అన్నారు. ఆందోళన చెందకుండా అవకాశాల వైపు పరిగెత్తాలి అన్నారు. ఈ ప్రయాణానికి సమయస్ఫూర్తి లోతైన అధ్యయనం తో పాటు తీసుకునే నిర్ణయాలు మీద భవిష్యత్ నిర్ణయం జరుగుతుందని తెలిపారు. ఈ విశ్వవిద్యాలయ మౌలికమైన అభివృద్ధి, ప్రజా ప్రతినిధులతో పాటు, బోధన బోధనేతర సిబ్బంది యొక్క కృషి మీదనే ఆధారపడుతుందని తెలియజేశారు ఈ స్నాతకో త్సవంలో 15 విభాగాలలో 2014 నుండి 2023 వరకు 132 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందించగా,156 మంది పరిశోధకులకు డాక్టరేట్ పట్టాలిచ్చామన్నా రు. ఈ స్నాతకోత్సవంలో డీన్స్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, ప్రొఫెసర్ అపర్ణ, ప్రొఫెసర్ రాంబాబు, ప్రొఫెసర్ లావణ్య, ప్రొఫెసర్ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, ప్రొఫెసర్ హారతి, ప్రొఫెసర్ నాగరాజు, ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ విద్యావర్ధిని, ప్రో అరుణ ప్రొఫెసర్ నాగరాజు పాత, పి ఆర్వో డైరెక్టర్ డా. ఏ పున్నయ్య లతో పాటు బోధన బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్రవర్ణాల ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తొలగించాల్సిందే

**బాసర ట్రిపుల్ ఐటీలో బీసీ విద్యార్థులకు అన్యాయం**

**తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ డిమాండ్**



నిజామాబాద్ ప్రతినిధి, జూలై 16 (నినాదం) : అగ్రవర్ణాలకు కల్పించిన పది శాతం రిజర్వేషన్లను వెంటనే రద్దు చేసి, ఆ కోటాను బీసీలకు వర్తింపజేయాలని తెలంగాణ బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్టలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు లేకపోవడంతో, విద్య, ఉద్యోగ, రాజకీయా ల్లో అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చే ఆర్డినెన్సుకు ఎవరైనా అడ్డుపడితే, తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ట్రిపుల్ ఐటీ బాసర విశ్వ విద్యాలయ అడ్మిషన్లలో బీసీ బిడ్డలకు అన్యాయం జరిగిందని ఆవేదన చెందారు. ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో 564మార్కులకు కటాఫ్ ఉండగా, బీసీ ఏ కేటగిరీలో 571మార్కులు, బీ కేటగిరీలో 578మార్కులు, సీ కేటగిరీలో 566మార్కులు, డీ కేటగిరీలో 579మార్కులకు కటాఫ్ జరిగిందని, బీసీ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయానికి బాసర ట్రిపుల్ ఐటీ అడ్మిషన్ల ప్రక్రియనే నిదర్శనమని లెక్కలతో వివరించారు. రిజర్వేషన్ల ఉద్యమంలో రాజీలేదని, త్వరలో లక్షలాది బీసీలతో సమావేశం నిర్వహించి, భవిష్యత్తు ప్రణాళిక ప్రకటిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంతకముందు ఆయనను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హెచ్.రేవంత్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కరిపె రవీందర్, తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కె. నాగరాజు, ఇరిగేషన్ క్వాలిటీ కంట్రోల్ డివిజనల్ కార్యాలయ సూపరింటెండెంట్ పోల శ్రీనివాస్, నీటిపారుదల శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసిన
# జిల్లా కురుమ సంఘం సభ్యులు



నిజామాబాద్ ప్రతినిధి, జూలై 16 (నినాదం) : జిల్లా కురుమ సంఘ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డిని బుధవారం రూరల్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, పూల గుచ్ఛం ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా కురుమ విద్యార్థుల కొరకు ముబారక్ నగర్ లోని సర్వేనెంబర్ 81 భూమిలో హాస్టల్ భవన స్థలం కోసం 2000 గజాల భూమిని కేటాయించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని కోరారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి సానుకూలంగా స్పందించారాని కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కేశవేణు అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కురుమ సంఘం జిల్లా నాయకులు దండు నరసయ్య, గోపరి లక్ష్మణ్, మోహన్, తిరుమనపల్లి అర్సపల్లి గంగన్న, కసాల శీను, మేతిరాజు, అగ్గు మల్లయ్య,కురుమ సంఘం యువజన కమిటీ గణేష్, తిరుపతి,భూమన్న, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

### శ్రీరామ ఆగ్రో సర్వీసెస్
# ఆధ్వర్యంలో రైతులకు శుభవార్త



దమ్మపేట, జూలై 16(నినాదం): మండల కేంద్రంలోని మందలపల్లి గ్రామంలో హెచ్ పీ పెట్రోల్ బంకు ఎదురుగా శ్రీరామ ఆగ్రో సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో ఆకర్షణీయమైన స్వరాజ్ నయ స్వరాజ్ కొత్త మోడల్, కొత్త డిజైన్ తో 735 ఎక్స్టీ, 733ఎఫ్ఈ, 834ఎఫ్ఈ మోడల్స్ అందుబాటులో ఉన్నాయని డీలర్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మా వద్ద సేల్స్ సర్వీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని సర్వీసులో ప్రతి మోడల్ ట్రాక్టర్ కు ఆరు సంవత్సరాలు వారంటీ ఇస్తూ రైతులకు తక్కువ వడ్డీతో ఫైనాన్స్ సౌకర్యం, తక్కువ డౌన్ పేమెంట్ తో వివిధ రకాల మోడల్ ట్రాక్టర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులకు ఉత్తమమైన సేవ అందిస్తామన్నారు. ఈ సందర్భంగా రైతులకు రైతు సోదరులకు, పరిసర ప్రాంతాల ప్రజలకు ఇంత చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు గురికావద్దు

**సైకియాట్రిస్ట్ డా.ప్రహాసిత్**




భీమదేవరపల్లి జూలై 16 (నినాదం న్యూస్): హనుమకొండ జిల్లా భీమదేవర పల్లి మండలం లోని గట్ల నర్సింగాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో డాక్టర్ ప్రహసిత్ చేత మానసిక సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వంగర ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో డా ప్రహసిత్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మానసిక సమస్యలు అయినటువంటి జ్ఞాపకశక్తి లోపం ,పరీక్షల భయము, ఆత్మహత్య ఆలోచనలు, ఒత్తిడి ఆందోళన, ఒంటరిగా అనిపించడం, అలాగే విద్యార్థులకు లైఫ్ స్కిల్స్, గోల్ సెట్టింగ్, టైం మేనేజ్మెంట్ గురించి వివరించడం జరిగింది. అలాగే మాదకద్రవ్యాలు అయినటువంటి గంజాయి,కొకైను, పొగాకు సంబంధించిన చుట్ట బీడీ సిగరెటు ఉపయోగించడం వలన కలిగే నష్టాల గురించి వివరించడం జరిగింది. విద్యార్థులు ఎవరైనా ఎలాంటి మానసిక సమస్యలు, చెడు వ్యసనాలకు బానిసలైన, వాడి నుండి విముక్తి పొందడానికి టేలిమానస్ 14416 కి కాల్ చేసి మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జీవితంలో మంచి స్థాయికి రావాలని ఆలోచన ఉంటే ఇలాంటి చెడు వ్యసనాలు, మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అని ఉన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల జరిగే సమస్యల గురించి వివరించడం జరిగింది అలాగే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా ఉండాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్యపరమైన సమస్యలు ఉన్న వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంగరలో సంప్రదించగలరన్నారు. కార్యక్రమంలో హై స్కూల్ టీచర్స్, సోషల్ వర్కర్ నరేష్ ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### పలు కుటుంబాలను
# పరామర్శించిన లింగాల రవికుమార్



ఖమ్మం,జులై 16(నినాదం): కొనిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గొర్రె ముచ్చు ప్రసాద్ గారి మాతృమూర్తి గొర్రె ముచ్చు కాంతమ్మ గారు మృతి చెందడంతో వారి చిత్రపటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను లింగాల పరామర్శించారు వైరా పట్టణంలో స్వర్గీయ దారెల్లి చిన్నకోటయ్య గారి సతీమణి దారెల్లి కృష్ణవేణి గారు మరణించడంతో వారి చిత్రపటానికి నివాళులర్పించి డాక్టర్ కోటయ్య గారు కుటుంబ సభ్యులను రవికుమార్ పరామర్శించారు. వైరా పట్టణంలో దళిత నాయకుడు నంద్రు పద్మారావు గుండెపోటుతో మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ పద్మారావు భౌతిక కాయానికి నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులను రవికుమార్ పరామర్శించారు తన ఆత్మీయ బంధువులు అనారోగ్య కారణాలతో మరణించడం పట్ల లింగాల రవికుమార్ తీవ్ర విచారాన్ని బాధను వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు

### జిల్లా మహాసభలను
# జయప్రదం చేయండి




ఖమ్మం,జులై 16(నినాదం): మధిరలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం నగరంలోని సిపిఐ కార్యాలయంలో బాగం ప్రసాద్ అధ్యక్షతన సిపిఐ రఘునాథపాలెం మండల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పగడాల మల్లేష్ మాట్లాడుతూ ఈనెల 19, 20 తేదీల్లో మధిరలో సిపిఐ 23వ జిల్లా మహాసభలు జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలకు –రఘునాథపాలెం మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రజల పక్షాన పోరాడేది సిపిఐ పార్టీ అన్నారు. మండలంలో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలన్నారు. కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్నారన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లుగా విభజించారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు –పడుతున్నా కేంద్ర మాత్రం కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలన్నారు. అర్హులైన పేదలకు డబుల్బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల –సహాయ కార్యదర్శి లచ్చిరాం, జామ్లా, చీనా, రావెళ్ల సురేష్, సత్యనారాయణ, నాదం, కురువెళ్ల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

### నేడు సాయిబాబా
# ఆలయంలో వరుణ యాగం



చింతపల్లి, జూలై 16 (నినాదం) : మండల పరిధిలో గత నెల రోజులుగా వర్ష సూచనలు లేకపోవడంతో రైతులు విలవిలలాడుతున్న విషయాన్ని గమనించి బాబా ఆలయ ప్రాంగణంలో నేడు వరుణ యాగం చేయనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ్య తెలిపారు. దేశానికి వెన్నెముక లాంటి రైతు సుఖ సంతోషాలతో ఉన్నప్పుడే దేశం సస్యశ్యామలంగా విలసిల్లుతుందని, అందుకోసం మానవమాత్ర ప్రయత్నంగా ఆలయంలో వరుణ యాగంతో పాటు, వరుణ హెూమం, వరుణ జపం వంటి కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంటకు స్వామివారికి సహస్ర ఘటాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల రైతులు, ప్రజలు, భక్తులు, పాల్గొనాలని ఆయన కోరారు.

### ఎంపీహెచ్డబ్ల్యూ బ్రిడ్జ్ కోర్స్
# కోసం దరఖాస్తుల స్వీకరణ

చింతపల్లి, జూలై 16(నినాదం) : మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభమైన ఎంపీహెచ్డబ్ల్యూ బ్రిడ్జ్ కోర్సులకు గాను పదో తరగతి ఉత్తీర్ణ పొందిన బాలికలు దరఖాస్తు చేసుకోవాలని ఎస్ ఓ. వాసవి తెలిపారు. కళాశాలలో 30 సీట్లు ఖాళీగా ఉన్నాయని, విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కోర్స పూర్తి చేసినవారిని ఇంటర్మీడియట్ బైపీసీ తో చేసినట్లు గా పరిగణిస్తారని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.

# తప్పుడు కేసులకు లెక్క తేలుస్తాం

**కేసులకు భయపడేది లేనేలేదు**
**వడ్డీతో సహా చెల్లించడం ఖాయం**
**ఈ ప్రభుత్వం మహా అయితే మూడేళ్లు ఉంటుంది**
**మీడియా సమావేశంలో మండిపడ్డ జగన్**



**అమరావతి, జూలై16(నినాదం):** తమపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా.. భయపడేది లేదు, ప్రజల తరపున పోరాటం ఆగేది లేదు అని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తెలిపారు. పెట్టిన తప్పుడు కేసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం అని వార్నింగ్ ఇచ్చారు. మహా అయితే కూటమి ప్రభుత్వం మరో మూడేళ్లు ఉంటుందని, ఆ తర్వాత అన్నీ చెల్లిస్తామని హెచ్చరించారు. రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తున్నారని తమపై అభాండాలేశారని, సీఎం చంద్రబాబు ఏడాదిలోనే రూ.లక్షా 75 వేల కోట్లు అప్పులు చేశారని విమర్శించారు. ఎవరికీ ఏ స్కీమ్ ఇచ్చింది లేదు అని, మరి ఎవరి జేబుల్లోకి డబ్బులు వెళ్లాయో తెలియదన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా తప్పు తెలుసుకో అని, ఆలోచన మార్చుకో అని వైఎస్ జగన్ సూచించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ... '18 వేల కోట్లు- ప్రజలపై విద్యుత్ భారం మోపారు. ఏం పెరిగినా ఎవరూ మాట్లాడకూడదు, పెరిగిన బ్రతుకు భారం గురించి ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారు. నాణ్యత లేని పనులు జరిగినా.. ఒక్క రూపాయికే భూములు ఇస్తున్నా ప్రశ్నించకూడదు. మేం మంచి జరిగేలా పీపీఏలు చేసుకున్నా.. ఇవాళ 4.60 రూపాయలకు పీపీఏ చేసుకున్నా అడగకూడదు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడేది లేదు, ఆగేది లేదు. చంద్రబాబు పెట్టిన తప్పుడు కేసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. మహా అయితే కూటమి ప్రభుత్వం మరో మూడేళ్లు ఉంటుంది. ఆ తర్వాత అన్నీ చెల్లిస్తాం అని హెచ్చరించారు. ఇండో సోల్ కంపెనీకి గతంలో చేవూరు, రావూరులో ఇచ్చాం. అక్కడ రైతులు సంతోషంగానే భూములు ఇచ్చారు. వాళ్ల కోసం సేకరించిన భూములు వాళ్లకు ఇవ్వలేదు. అక్కడ వాళ్లకు పొగపెట్టి కరేడు పొమ్మన్నారు. రెండు పంటలు పండే భూములు ఇవ్వటానికి రైతులు ఇష్టంగా లేరు. బీపీసీఎల్ ల్యాండ్ ఇవ్వాలనుకుంటే మరోచోట ఇవ్వొచ్చు కదా. కృష్ణపట్నం పోర్టులో రామోజీరావు బంధువులకు 10 వేల ఎకరాలు భూమి ఉంది. ప్రకాశం జిల్లాలో కూడా చాలా భూమి అందుబాటులో ఉంది. ఫ్యాక్టరీలు రావాలనా లేదా వద్దనా? మీరు ఇదంతా చేస్తున్నారు. అనేక ఫ్యాక్టరీల యాజమాన్యాలు వీరి దెబ్బకు వెళ్లిపోతున్నారు. బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి సొమ్ము చేసుకోవాలని ఇదంతా చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. గతంలో మెరుగైన పోలీసింగ్ ఉండేది. ఎవరి మీద వివక్ష చూపించకుండా సమస్యల పరిష్కారం జరిగేది. ఇవాళ పోలీస్ అధికారులు చంద్రబాబు మాట వినకపోతే.. డీజీ స్థాయి అధికారి అయినా తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. పీవీ ఆంజనేయులు, సునీల్ కుమార్, సంజయ్ కుమార్, కాంతి రాణా టాటా, విశాల్ గున్నీ లాంటి అధికారులను వేధిస్తున్నారు. చాలా మంది పోలీస్ అధికారులకు అసలు పోస్టింగ్ లు లేవు. 8 మంది డీఎస్పీ లు సస్పెండ్, 80 మంది ఇన్స్పెక్టర్లు, వందల మంది కానిస్టేబుళ్లు పోస్టింగులు లేకుండా ఉన్నారు. ఏపీ డీఐజీ ఒక మాఫియా డాన్. ఒక నియోజకవర్గంలో ఏ పరిశ్రమ నడపాలన్నా ఎమ్మెల్యేకి కట్టే కప్పం కాకుండా పోలీసులు వసూలు చేస్తున్నారు. సగం వీళ్లు, మిగతా సగం పెద్దబాబు, చిన్నబాబుకు పంపిస్తున్నారు. ఇవన్నీ చూసి కొందరు ఐపీఎస్ అధికారులు రాజీనామాలు చేసి వెళ్లిపోతున్నారు. సిద్ధార్థ్ కౌశల్ లాంటి యువ అధికారి వేధింపుల వల్లే రాష్ట్రాన్ని, ఉద్యోగాన్ని వదిలి వెళ్లిపోతున్నారు. డీఐజీలతో వసూళ్లు చేయించి మొత్తం తమ దగ్గరకు తెప్పించుకుంటున్నారు. చంద్రబాబు ఇన్నాళ్లు రాజకీయాలు ఎలా చేశారు?. రాజకీయ పార్టీల హక్కులు ఆయనకు తెలియవా?. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు రాజకీయ పార్టీలకు లేదా?. రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులకు గుడివాడ ఘటన అద్దం పడుతుంది. జెడ్పీ చైర్మన్ హారికపై టీడీపీ సైకోలు కర్రలతో, రాళ్ళతో దాడి చేసిన ఘటన. ఆమె చేసిన తప్పేంటి అని అడుగుతున్నా?. ఆమెపై ఎందుకు దాడి చేశారు, దుర్భాషలాడారో కూటమి నేతలు చెప్పాలి. చంద్రబాబును ప్రశ్నించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తే అక్కడకు వెళుతుంది.. తప్పేంటి?. సాయంత్రం ఐదు గంటలకు మొదలైతే 6.30 వరకు దాడి ఘటన కొనసాగింది. తిడుతూ.. కొడుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం, పోలీసులు తీరుపై జగన్ హాట్ కామెంట్స్ చేశారు. ఏపిలో రాజ్యాంగ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోచేతి నీళ్లు తాగే అధికారులను అవినీతిలో భాగం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. చంద్రబాబు మాట వినకుంటే తప్పుడు కేసులు పెట్టి పోలీస్ అధికారులను వేధిస్తున్నారని మండిపడ్డారు. తన మాట వినని పోలీస్ అధికారులు సస్పెండ్ చేయడం లేదా విఆర్‌కు పంపించడం జరుగుతుందని జగన్ విమర్శలు గుప్పించారు. తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తన సొంత ఇంటికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. హైకోర్టు ఆదేశాలున్నా.. పోలీసులు అడ్డుతగులుతున్న పరిస్థితి నెలకొందన్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై పచ్చ సైకోలు.. అదీ పోలీసుల సమక్షంలోనే దాడికి ప్రయత్నించారని, బీహార్‌లో ఉన్నామా ? ఆటవిక రాజ్యంలో ఉన్నామా ? చంద్రబాబు తనను తాను ప్రశ్నించుకోవాలి అని అన్నారు. చంద్రబాబు ఏం మంచి చేశారని జనం వస్తారు ? అని ప్రశ్నించారు. పాలకుల తప్పిదం వల్లే మామిడి రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. మామిడి రైతులకు తాను సంఘీభావం తెలపడం తప్పా ? అని అడిగారు. ఎల్లో పేపర్లు.. టిష్యూ పేపర్లకు కూడా తక్కువేనని ఎద్దేవా చేశారు. బంగారుపాళ్యంలోనూ కేసులు పెట్టి.. అరెస్టులు చేశారని అన్నారు. రాష్ట్రంలో దిగజారిపోయిన పరిస్థితులు ఉన్నాయని ధ్వజమెత్తారు. సినిమా డైలాగులు చెప్పినా.. పోస్టర్లు ప్రదర్శించినా కేసులేనన్నారు. సినిమా డైలాగులు చెబితే చంద్రబాబుకి వచ్చిన నష్టమేంటి ? అని ప్రశ్నించారు. బాలకృష్ణ, పవన్ సినిమల్లో ఇంతకంటే దారుణమైన డైలాగులే ఉంటున్నాయి.. మరి వాటి సంగతి ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రతీ ఆలోచనా కుట్రేనని ఆరోపించారు. రైతులకు తోడుగా నిలిస్తే తమపై కేసులు పెట్టారు అని చెప్పారు. తమ వాళ్లను తాము పరామర్శించినా కేసులు పెడుతున్నారు అని నిప్పులుచెరిగారు. కావాలనే తన సెక్యూరిటీని తగ్గించారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తన పర్యటనల్లోనూ ఉద్దేశపూర్వకంగానే ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. తన పర్యటనలు అయ్యాక తప్పుడు కేసులు పెడుతున్నారు అని చెప్పారు. చంద్రబాబు ఆదేశాలతోనే పోలీసులు తమకు సహకరించలేదు అని జగన్ అన్నారు. రైతులు సమన్వయంతో ఉంటున్నారు కాబట్టే పరిస్థితి చేజారిపోవడంలేదు అని చెప్పారు. నిజంగా 50 వేలమంది 40 మంది మీద పడి ఉంటే పరిస్థితి ఏంటి ? అని అడిగారు. పోలీసులు ఉంటోంది తన పర్యటనల్లో భద్రత కలిపించేందుకు కాదు అని, తన కార్యక్రమానికి ఎవరూ రాకుండా ఉండేందుకు పోలీసులు.. ఇది ఆశ్చర్యం కలిగించే విషయం అని ఆరోపించారు. చంద్రబాబు ఈ విషయమై అడుగుతున్నా.. ప్రజాస్వామ్యంలో ఉన్నామా?.. ఇంకా ఎక్కడైనా ఉన్నామా అని జగన్ ప్రశ్నలు సంధించారు.


హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరిచడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి విజయ లక్ష్మీ రాజా (రుణగ్రహీత), 2. శ్రీ జ్ఞానోజీ రాజా (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం. చీశీ%. 13-4-54/6/2, వెంగళ రెడ్డి నగర్, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522601. రుణం నెం. AP/VWD/VJDA/A000000722 &CO/CPC/CPOF/A000004313. | 27-03-2025 Rs. 27,89,100/- | 15-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా పల్నాడు జిల్లా, ఎస్ఆర్ఓ నర్సరావుపేట, నర్సరావుపేట, నర్సరావుపేట మున్సిపల్ ఏరియా, వెంగలరెడ్డి నగర్, కోటప్పకొండ రోడ్ యొక్క తూర్పు వైపున, నూతన వార్డు నెం. 13, పాత మున్సిపల్ వార్డు నెం. 3, నర్సరావుపేట, బ్లాక్ నెం. 2/27, అస్సెస్‌మెంట్ నెం. 18621, డోర్ నెం. 13-4-54/5, ప్లాట్ నెం. 2, పాత డి నెం. 212, టిఎస్ నెం. 1559/1, 1560, 1561 లలో ఉన్న 72 చ.గ.లు లేదా 60.19 చ.మీ.ల విస్తీర్ణములో నిర్మిస్తున్న గ్రౌండ్ ఫ్లోర్ కలిగిన సగం పూర్తి అయిన ఆర్.సి.సి. భవనము మరియు భూమి మరియు అన్ని అనుభోగ హక్కులతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇల్లు రాజా విజయ లక్ష్మికి చెందినది (ఐటం నెం. 2) - 48 అడుగులు, దక్షిణం: షేక్ నాగూర్‌కు చెందిన ఇల్లు - 13.6 అడుగులు, పశ్చిమం: ఈండేటి మెహర్ ఆనంద్‌కు చెందిన ఇల్లు - 48 అడుగులు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు - 13.6 అడుగులు. షెడ్యూల్ (5585/2022): రిజిస్ట్రేషన్ జిల్లా పల్నాడు జిల్లా, ఎస్ఆర్ఓ నర్సరావుపేట, నర్సరావుపేట, నర్సరావుపేట మున్సిపల్ ఏరియా, వెంగలరెడ్డి నగర్, కోటప్పకొండ రోడ్ యొక్క తూర్పు వైపున, నూతన వార్డు నెం. 13, పాత మున్సిపల్ వార్డు నెం. 3, నర్సరావుపేట, బ్లాక్ నెం. 2/27, అస్సెస్‌మెంట్ నెం. 18621, డోర్ నెం. 13-4-54/4, ప్లాట్ నెం. 2, పాత డి నెం. 212, టిఎస్ నెం. 1559/1, 1560, 1561 లలో ఉన్న 72 చ.గ.లు లేదా 60.19 చ.మీ.ల విస్తీర్ణములో నిర్మిస్తున్న గ్రౌండ్ ఫ్లోర్ కలిగిన సగం పూర్తి అయిన ఆర్.సి.సి. భవనము మరియు భూమి మరియు అన్ని అనుభోగ హక్కులతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: చెంచు లక్ష్మి మరియు ఈండేటి ఊర్మిళకు చెందిన ఇల్లు - 48 అడుగులు, దక్షిణం: షేక్ నాగూర్‌కు చెందిన ఇల్లు - 13.6 అడుగులు, పశ్చిమం: రాజా విజయ లక్ష్మికి చెందిన ఇల్లు (ఐటం నెం.1) - 48 అడుగులు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు - 13.6 అడుగులు. మొత్తం ఐటెమ్ నెం. 1 మరియు 2 లో 144 చ.గ.లు లేదా 120.38 చ.మీ.ల విస్తీర్ణంలో సగం పూర్తి అయిన ఆర్‌సిసి భవనంతో స్థలం. | | |
| 2 | 1. శ్రీ నరేంద్ర కుమార్ నాగబత్తుల (రుణగ్రహీత), 2. శ్రీ లాజర్ నాగబత్తుల (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నెం. 3-178, మోడెకుర్రు, తూ.గో. (జిల్లా), కొత్తపేట, మహాలక్ష్మీ నగర్ సమీపాన, రూరల్, అమలాపురం, ఆంధ్ర ప్రదేశ్, భారతదేశం- 533229. రుణం నెం. AP/RAJ/AMLP/A000000200. | 04-03-2025 Rs.9,71,015/- | 15-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, గతంలో తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేట మండలం, కొత్తపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, మోడెకుర్రు గ్రామ పంచాయతీ ప్రాంతం, మోడెకుర్రు గ్రామం ఆర్.ఎస్.నెం. 12/3 మరియు 170 చదరపు గజాల విస్తీర్ణంలో ఆర్‌సిసి భవనం, డోర్ నెం. 3-150. సరిహద్దులు: తూర్పు: పాఠశాల భవనం స్థలం - 33'.10", దక్షిణం: పాఠశాల భవనం స్థలం - 45', పశ్చిమం: సిమెంట్ రోడ్డు - 33'.10", ఉత్తరం: మోర్త సూర్యనారాయణ 45' స్థలం. మరియు అన్ని అనుభోగ హక్కులతో కలిగి ఉన్నది. | | |
| 3 | 1. శ్రీమతి శ్యామల దిబ్బ (రుణగ్రహీత), 2. శ్రీ సత్య నారాయణ దిబ్బ, ...(1వ సహ-రుణగ్రహీత), 3. శ్రీ దుర్గా ప్రసాద్ దిబ్బ (...2వ సహ-రుణగ్రహీత), 4. శ్రీమతి కృష్ణ దిబ్బ (...3వ సహ-రుణగ్రహీత). అందరి నివాసం: డోర్ నెం:70-5-38/8, చౌదేశ్వరి నగర్, లాలా చెరువు, రాజమండ్రి అర్బన్, తూర్పు గోదావరి జిల్లా, ఆం.ప్ర.-533101. రుణం నెం. AP/RAJ/THRD/A000000422. | 21-03-2025 Rs.7,16,131/- | 15-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఎస్.ఆర్.ఓ. రాజమండ్రి పరిధిలోని తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి, రాజమండ్రి మున్సిపాలిటీ, సంజీవ్ నగర్ వద్ద ఉన్న ఆర్.ఎస్.నెం. 88/4లోని డోర్ నెం. 58-14-23, అసెస్‌మెంట్ నంబర్ 1064047466 గల భవనముతో పాటు 165.7 చ.గ.ల భూమిలోని దక్షిణం వైపున 111 చ.గ.ల విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సిమెంట్ రోడ్, దక్షిణం: పుంత, పశ్చిమం: జె. సరస్వతికి చెందిన ఇల్లు, ఉత్తరం: "ఎ" షెడ్యూల్ ఆస్తి (అప్పల నరసమ్మకు చెందినది). | | |
| 4 | 1. శ్రీ వివిఎస్ఎన్ మూర్తి బొంతు (రుణగ్రహీత), 2. శ్రీమతి ప్రసన్న బొంతు (సహ-రుణగ్రహీత) 3. శ్రీ సూర్యచంద్రరావు బొంతు (...2వ సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం. 4-184, మగటపల్లి గ్రామం, మామిడికుదురుమండలం, దుర్గమ్మ ఆలయం దగ్గర, అర్బన్, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆం.ప్ర.-533248. రుణం నెం. AP/RAJ/AMLP/A000000172. | 03-03-2025 Rs.5,01,180/- | 15-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, గతంలో తూర్పుగోదావరి జిల్లా, మామిడికుదురు మండలం, మామిడికుదురు సబ్-రిజిస్ట్రీ మగటపల్లి గ్రామ పంచాయతీ పరిధి, మగటపల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం. 112/1 & 112/4 ఒక మేరకు ఎ.0-03 1/2 సెంట్లుకు సమానమైన 169.4 చదరపు గజాల స్థలం, డోర్ నెం. 4-72. సరిహద్దులు: తూర్పు: బొంతు సూర్య చంద్రరావు భూమి, దక్షిణం: బొంతు నరసింహారావు భూమి, పశ్చిమం: 3 1/2 అడుగుల వెడల్పు ఉమ్మడి మార్గం, ఉత్తరం: బొంతు సత్యనారాయణ మూర్తి భూమి. మరియు అన్ని అనుభోగ హక్కులతో కలిగి ఉన్నది. | | |
| 5 | 1. శ్రీమతి ములకల వెంకట లక్ష్మి (రుణగ్రహీత), 2. శ్రీమతి ములకల శ్రావణి (1వ సహ-రుణగ్రహీత), 3. శ్రీ గెడ శ్రీనివాసు (...2వ సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: 1-27, రాజా వీధి, రూరల్, పెరవలి, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534331. రుణం నెం. AP/RAJ/KKND/A000000297. | 03-03-2025 Rs.8,84,890/- | 15-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: పశ్చిమ గోదావరి జిల్లా, సజ్జపురం ఎస్ఆర్ఓ పెరవలి మండలం, తీపర్రు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నెం. 89లో 280 చ.గ.ల స్థలం, డి.నెం.1-18 గల ఆర్.సి.సి. భవనము. సరిహద్దులు: తూర్పు: 56 అ.లు: ఆస్తి గణపవరపు నాగ సత్యనారాయణ తండ్రి సత్యనారాయణకు చెందినది. పశ్చిమం: 62.6 అడుగులు: స్థలం మోతుకూరి రాయుడుకు చెందిన సైట్, దక్షిణం: 43 అడుగులు: రాజవీధి, ఉత్తరం: 42 అడుగులు: ఆస్తి గణపవరపు నాగ సత్యనారాయణ తండ్రి సుబ్బా రావుకు చెందినది. పైన పేర్కొన్న సరిహద్దుల లోపల సాధారణ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని అనుభోగ హక్కులతో కూడిన ఆర్‌సిసి భవనంతో పాటు 280 చ.గ.ల స్థలం ఉన్నది. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేది: 17-07-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## అమరావతి కోసం మరో 40వేల ఎకరాలు

**రైతుల్లో తీవ్ర ఆందోళన... భయం**
**ఉన్నది ఊడ్చేలా ఉన్నారన్న ఆందోళన**



**అమరావతి, జూలై16(నినాదం):** అమరావతి రాజధానిలో మరికొంత భూసేకరణ అవసరమని భావించి, ఇటీవల కేబినేట్‌లో తీర్మానించారు. మరో 40వేల ఎకరాలు సేకరించేందుకు అంగీకరించారు. దీంతో ఇప్పుడు రాజధాని గ్రామాల్లో అలజడి చెలరేగుతోంది. ఇప్పటికే భూములు ఇచ్చినరైతులకు ఎలాంటి ఆర్థిక ప్రతిఫలం దక్కలేదు. మళ్లీ భూములనగానే రైతుల్లో గుబులు మొదలయ్యింది. 40వేల ఎకరాలు అంటేమామూలు విషయం కాదు. అయితే రైతుల్లో ఉన్న వ్యతిరేకతను చల్లబరిచే ప్రక్రియను వేగవంతం చేశారు. భూమి లేని పేదలకు ఇస్తున్న పెన్షన్ల సంఖ్యను పెంచారు. రైతులకు ఇవ్వాల్సిన కౌలును ఒకటీ- రెండు రోజుల్లో చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నామని గ్రామాల్లో ప్రచారం చేశారు. అలాగే మెడికల్ క్యాంపులు, ఇతరత్రా కార్యక్రమాలూ చేపట్టారు. భూ సమీకరణ ప్రక్రియ చేపడుతున్నారా లేదా అనే అంశంపై సామాజిక మాధ్యమాల్లో వేర్వేరు రూపాల్లో ప్రచారం చేస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి కంపెనీల ఏర్పాటు కోసం రెండోదశ భూసమీకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడే సమీకరించాలా? లేదా కొంత కాలం వేచి ఉండాలా అనే ఆలోచనలో పడ్డట్లు తెలిసింది. 20, 496 ఎకరాలు సమీకరణ కింద తీసుకోవాలని ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఏ అథారిటీ- సమావేశంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. దానిపై క్యాబినెట్లోనూ చర్చ జరిగింది. ఆమోదించిన సమయంలో ఎప్పుడు నోటిఫికేషన్ ఇవ్వాలనే అంశం నిర్ణయించలేదు. దీంతో పూలింగ్ ప్రక్రియను ప్రారంభించలేదు. ఇప్పటికే . పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అందరి కంటే ముందుగా అమరావతి మండల పరిధిలోని గ్రామాల్లో సమీకరణ ప్రక్రియపై రైతులతో సమావేశాలు నిర్వహించారు. అప్పట్లో రైతుల్లో పెద్దగా అవగాహన లేకపోవడంతో ఎమ్మెల్యే చెప్పారనే పేరుతో తలూపారు. ఈలోపు వారందరూ గత పూలింగ్ ఏరియాలో ఉన్న పరిస్థితులపై అధ్యయనం చేశారు. అనంతరం పూలింగ్‌కు భూములు ఇవ్వకూడదనే నిర్ణయానికి వచ్చారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి చేరడంతోపాటు- గతంలో సమీకరణకు ఇచ్చిన ప్రాంతంలో ప్లాట్లనే అభివృద్ధి చేయలేదనే అంశంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అథారిటీ- ఆమోదం పొందినప్పటికీ ప్రభుత్వం ముందడుగు వేయడం లేదు. అమితు ప్రభుత్వానికి వీల్కెనప్పుడు ప్రక్రియ చేపడుతుందని అధికారులు తెలిపారు. నిర్దిష్ట కాలపరిమితి ఏమీ నిర్ధారించనందున ప్రభుత్వానికి వీల్కెన సమయంలో నిర్ణయం అమలు చేస్తుందని వివరించారు. సమీకరణ నిలిపేశారనే వార్తలు వస్తున్నాయని ప్రశ్నించగా పూలింగు నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిలిపేయడం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని చెప్పారు.

## రాజకీయాల్లో రాజనాల లాంటి విలన్ జగన్


**పార్టీని బతికించుకునేందుకు డ్రామా కంపెనీ**
**కార్యాలయాన్ని మూసేసి స్టూడియో పెట్టుకుంటే మంచిది**
**జగన్ తీరుపై మండిపడ్డ టిడిపి నేత నక్కా ఆనంద్ బాబు**




**అమరావతి, జూలై16(నినాదం):** జగన్ మోహన్ రెడ్డి వీరీడియాలో వీరీల్లాడిన తీరు చూస్తుంటే చూస్తుంటే.. పాత సినిమాల్లో విలన్ రాజనాల క్యారెక్టర్ గుర్తుకు వస్తోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు అన్నారు. చేయాల్సిన ఘోరాలన్నీ చేసేసి.. తాపీగా ఉండేలా నటించిన రాజనాలను తలదన్నేలా జగన్ నటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. జగన్ మోహన్ రెడ్డి తన పార్టీ కార్యాలయాన్ని మూసేసి.. స్టూడియో పెట్టుకుంటే మంచిదంటూ హితవు పలికారు. ఈమేరకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై నక్కా ఆనందబాబు విరుచుకుపడ్డారు బుధవారం వీరీడియాతో మాట్లాడుతూ.. సినిమాల్లో చేసిన వాటిని అనుకరిస్తే తప్పేంటి అంటూ జగన్ అనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాల్లో చేసే హత్య, మానభంగాలు సమాజంలో చేసినా తప్పు లేదంటారా అంటూ టీడీపీ నేత కౌంటర్ ఇచ్చారు. వివేకం కూడా సినిమానే కదా..కోర్టుకు వెళ్లి ఎందుకు ఆపావంటూ జగన్‌కు ఆనందబాబు సూటి ప్రశ్న వేశారు. రఘురామ కృష్ణం రాజును పోలీసులతో హింసించిన విషయం మరిచారా అంటూ మండిపడ్డారు. అప్పులు చేసింది చాలక.. ఇంకా విమర్శలు చేస్తున్నావా అంటూ చివాట్లు- పెట్టారు. 11 సీట్లు- ఇచ్చి ప్రజలు ఛీకొట్టినా.. ఇంకా సిగ్గు లేకుండా కామెంట్లు- చేస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. అవసాన దశలో ఉన్న పార్టీని బతికించు కోవాలనే ఆలోచనతోనే వైసీపీ అనే డ్రామా కంపెనీని జగన్ నడుపుతున్నారన్నారు. పోలీసుల మనోభావాలు దెబ్బతీసేలా జగన్ నిరంతరం మాట్లాడుతున్నారని.. ఓ డీఐజీని మాఫియా డాన్ అంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చీటికి మాటికి ప్రెస్‌మీట్లు- పెట్టిన పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు ఎందుకు సైలెంట్‌గా ఉంటున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. పోలీసులను జగన్ దూషిస్తుంటే.. పోలీస్ అధికారుల సంఘం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడో 25వ ర్యాంక్‌లో ఉన్న అధికారిని డీజీపీని చేసి.. జగన్ తన పబ్బం గడుపుకున్నారని విరుచుకుపడ్డారు. పోలీసులను జగన్ తన రాజకీయ కక్షలకు వాడుకున్నారని ఆరోపించారు. జగన్‌ను నమ్ముకుంటే పోలీసులకు కారాగార వాసం దక్కిందని... పీఎస్సార్ ఆంజనేయులు వంటి వారు జైలుకు వెళ్లారని గుర్తుచేశారు. లోకేష్ సభలను.. పాదయాత్రను అడ్డుకోలేదా అని ప్రశ్నించారు. మాట్లాడే మైక్ లాక్కున్నారని.. నించున్న స్టూల్ గుంజేశారని అప్పటి సంఘటనలు గుర్తు చేశారు టీ-డీపీ నేత. చంద్రబాబు ఇంటి గేటును తాళ్లతో కట్టి బయటకు రాకుండా చేసిన జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే జగన్ అజెండా అంటూ వ్యాఖ్యలు చేశారు. అమర్ రాజా బ్యాటరీ, లులు గ్రూపు, కాగ్నిజెంట్ కంపెనీలే కాదు.. చివరకు డ్రాయర్ల కంపెనీని కూడా జగన్ తరిమేశారంటూ ఫైర్ అయ్యారు. జగన్ పనికి మాలిన వాడని... ప్రజా జీవితానికి పనికి రాదని ఏపీ ప్రజలు తీర్పు ఇచ్చారని నక్కా ఆనంద బాబు పేర్కొన్నారు.నా బీసీలు.. నా ఎస్సీలని జగన్ అన్నారని.. వారెవరూ జగన్‌కు ఓటేయలేదన్నారు. బీసీలను బానిసలుగా.. ఎస్సీలను అంటరానివారిగా చూశారని వ్యాఖ్యలు చేశారు. బడుగులపై జగన్ హయాంలో దమనకాండ జరిగిందని తెలిపారు. సొంత సామాజిక వర్గం అయితే గుమ్మం లోపలికి.. వేరే వాళ్లు అయితే తన ముందు చెప్పులు కూడా వేసుకోకూడదన్నట్లు- జగన్ వ్యవహరించారని దుయ్యబట్టారు. దొంగ కేసులు ఎలా పెట్టించాలో.. జగన్‌కు తెలిసినంతగా ఎవరి-కై-నా తెలుసా అని నిలదీశారు. గత ప్రభుత్వంలో జగన్ తన సొంత పార్టీ ఎంపీని అరెస్ట్ చేయించి.. చితకబాదించారని.. ఎంపీని నాలుగున్నరేళ్లు నియోజకవర్గానికి రానివ్వకుండా జగన్ అడ్డుకున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం జగన్ సభలకు వచ్చేది జనం కాదని.. సైకో బ్యాచ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలకు ముందు కూడా సిద్ధం సిద్ధం అని సభలకు జనాన్ని తెచ్చారని.. ఆ సభలకు వచ్చిన వారు జగన్‌ను ఇంటికి పంపడానికి సిద్ధమని చెప్పారని.. అదే రుజువు అయిందని టీడీపీ నేత చెప్పారు. కర్ణాటకలో మామిడికి ఎక్కువ ధరలు వస్తున్నాయంటూ చెప్పడం మరో బూటకపు మాట అంటూ కొట్టిపారేశారు. కర్ణాటకలో మామిడికి ఎక్కువ ధర ఉంటే.. తమ దగ్గరున్న మామిడి పంటను కొనుగోలు చేయాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి.. ఏపీ సీఎం చంద్రబాబుకు ఎందుకు లేఖ రాస్తారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం కఠినంగా ఉంటే.. జగన్ ఇన్ని పర్యటనలు చేయగలరా అని నిలదీశారు. 'జగన్ హయాంలో మమ్మల్ని రోడ్డెక్కనిచ్చారా..? పవన్ కళ్యాణ్‌ను రాష్ట్రంలోకి రాకుండానే అడ్డుకున్నారు. చంద్రబాబు మొదలుకుని అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, చింతమనేని, ధూళిపాళ్ల నరేంద్ర వంటి వారిని చాలా మందిని అరెస్ట్ చేయించారు' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు పబ్జీ ఆడుకున్నారని.. ఇప్పుడు కూడా ఆ పని చేస్తే.. జగన్‌కున్న ఫ్రస్ట్రేషన్ తగ్గుతుందంటూ సెటైర్ విసిరారు. బెట్టింగ్ మాఫియాను, బ్లేడ్ బ్యాచ్‌ను పరామర్శించేందుకు వెళ్తున్నారని.. జగన్ దొంగ పరామర్శ యాత్రలను ప్రజలు చూస్తున్నారన్నారు.

## ఖేలో ఇండియా నిధులివ్వండి

**కేంద్రమంత్రికి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి**



**న్యూఢిల్లీ, జూలై16(నినాదం):** ఖేలో ఇండియా నిధులివ్వాలంటూ .... కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు ఏపి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన రెండో రోజు కొనసాగింది. బుధవారం కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయను రామ్మోహన్ నాయుడుతో కలసి చంద్రబాబు కలిశారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు-కు సహకరించాలని కోరారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణ హబ్ ఏర్పాటు-కు అవకాశం ఉందని, కృష్ణా నదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు అవకాశాలున్నాయని, తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలో ఖేలో ఇండియా కింద నిధులిచ్చి మౌలిక సదుపాయాలను కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## చెవిరెడ్డి మోహిత్ ముందస్తు బెయిల్‌పై విచారణ వాయిదా




**అమరావతి, జూలై16(నినాదం):** ఏపీ హైకోర్టులో లిక్కర్ కేసుపై నేడు విచారణ జరిగింది. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముందస్తు బెయిల్ పై విచారణను న్యాయస్థానం వాయిదా వేసింది. అప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సిట్‌ను ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది. తదుపరి తీర్పు వచ్చే వరకు ఈ ఆదేశాలు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే ఈ కేసులో మోహిత్ రెడ్డి తండ్రి వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి నిందితుడిగా ఉన్నారు. భాస్కర్ రెడ్డి ఈ కేసులో ఏ 38గా ఉండగా ఇప్పటికే సిట్ అధికారులు ఆయనను విచారించారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సన్నిహితుడు వెంకటేష్ నాయుడు కూడా ఈ కేసులో అరెస్ట్ అయ్యారు. ఆయన ఈ కేసులో ఏ 34గా ఉన్నారు. భాస్కర్ రెడ్డి డ్రైవర్ ఇచ్చిన వాంగ్మూలంతో అధికారులు మోహిత్ రెడ్డికి నోటీసులు ఇచ్చారు.

## తిరుమలలో ఘనంగా ఆణివార ఆస్థానం

**సర్వభూపాల వాహనంపై మలయప్పస్వామి**



**తిరుమల, జూలై16(నినాదం):** తిరుమలలో ఆణివార ఆస్థానం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మలయప్పస్వామి వారు ఉభయదేవేరులతో సర్వభూపాల వాహనంపై వేంచేశారు. మరో పల్లకిలో సర్వ సైన్యాధ్యక్షుడు విష్వక్సేనులు దక్షిణ అభిముఖంగా వేంచేశారు. ఉత్సవ మూర్తులతో పాటు- మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. జీయర్లు ఊరేగింపుగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సాయంత్రం పుష్పపల్లకి వాహనంపై మలయప్పస్వామి ఊరేగనున్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు. పూర్వం ఈ ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుంచి తితిదే వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. తితిదే ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి-ఏప్రిల్ నెలలకు మార్చారు. ఇకపోతే తిరుమల శ్రీవారి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం ప్రారంభించారు. సంవత్సరంలో నాలుగుసార్లు అనగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలు కొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు-, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంచేశారు

## చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లలో పుష్కలంగా నీళ్ళు

**ఆయకట్టుకు నీళ్లివ్వకుండా రాజకీయాలు**
**ఎంపి వైఎస్ అవినాశ్ రెడ్డి విమర్శలు**




**కడప, జూలై16(నినాదం):** చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లలో పుష్కలంగా నీళ్ళు ఉన్న ఆయకట్టు చెరువులకు నీళ్లు వదలడం లేదని, దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని కడప పార్లమెంటు- సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారంపులివెందుల ఆర్డిఓ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లి, భూమయ్యగారిపల్లి చెరువులకు నీళ్లు వదలమని అధికారులను అడిగితే మోటర్లు పనిచేయలేదని ఒకసారి, ట్రాన్స్ఫర్లు పని చేయలేదని మరోసారి సాకులు చెబుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'మరమ్మతులు మేము చేపిస్తామంటే చేయనివ్వరు, వాళ్ల చేయరు' అని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు పులివెందులను హార్టికల్చర్ హబ్ అని చెప్తున్నా అధికారులు మాత్రం చెరువులకు నీళ్లు వదలడం లేదన్నారు. రైతులు సాగునీరు కోసం బోర్లు వేసుకుని లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్ర మేల్కొని చెరువులకు నీళ్లు నింపాలని ఆయన కోరారు. ఇరిగేషన్ కార్యాలయనికి వెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడారు. అలాగే పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో హౌసింగ్ నిర్మాణ పనులపై డిఇ వాసుదేవ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ కిషోర్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, వైసీపీ నాయకులు గంగాధర్ రెడ్డి, బలరామిరెడ్డి, సాంబశివారెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు తలొగ్గుతున్న కేంద్రం !



దొడ్డిదారిన దోపిడీచేయాలి. ఏదో రకంగా డబ్బులు వెనకేసుకోవడం రాజకీయ నాయకులకు అలవాటుగా మారింది. ముఖ్యంగా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల పాలకులు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నా.. కేంద్రం చోద్యం చూస్తోంది. ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబుకు ఇప్పుడు బిజెపి వంత పాడు తోంది.ఆయన తానా అంటే..కేంద్రం తందానా అంటోంది. కారణం..బాబుఎంపిల మద్దతుతో ఎన్డిఎ ప్రభుత్వం కొనసాగడమే.చాపకింద నీరులా చంద్రబాబు కూడా తనకు అనుకూలంగా ఉన్న పనులను మెల్లగా కానిచ్చేస్తున్నారు. మోడీ, అమిత్ షాలు కూడా బాబు పురమాయిస్తున్న పనులకు తలూపు తున్నారు. విశాఖ ఉక్కుకు నిధులు కేటాయించారు. పోలవరానికి నిధులు ఇచ్చారు. అమరావతికి నిధులు మంజూరు చేశారు. విశాఖలో యోగా డేను పెట్టి ప్రధానిని రప్పించారు. కేంద్రమం త్రులు ఎపికి వచ్చి వాలుతున్నారు. బాబుతో సంప్రదింపు లు చేస్తున్నారు. అశోకగజపతిని గవర్నర్‌ను చేశారు. ఇలా ఇంకా కొన్ని రాష్ట్ర ప్రయోజనాలకు ఉద్దేశించి నవే. అమరావతిలో ఇప్పటికే 35వేల ఎకరాలు సేకరించినా, అవి సరిపోవడంలేదని..మరింత భూమికి బాబు ఎసరు పెట్టారు. మరో 40వేల ఎకరాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. విభజన తరవాత తొలి ఐదేళ్ల కాలంలో అమరావతిని పూర్తి చేయలేదు. పోలవరంను పట్టా లెక్కించలేదు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయలేదు. ఇప్పటికీ చేసిందేమీ లేదు. కానీ,గూడు కోసం అల్లాడుతున్నా పట్టించుకోవడం లేదు. పోలవరం ఇప్పటికీ పూర్తి కాలేదు. ఎపిలో కలుపుకున్న ఐదు మండలాల సంగతి మాట్లాడడం లేదు. భద్రాచలం ఇవ్వాళ దాడి చేసినా కిమ్మనడం లేదు. పోలవరం ఇంకా పూర్తికాకముందే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చంద్రబాబు హడావిడి చేస్తుండడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. నీటి సమస్యలపై ఏనాడూ చర్చలకు పిలవని కేంద్రం చంద్రబాబు చెప్పగానే బనకచర్లపై మాట్లాడుకుందాం రా.. అంటూ తెలంగాణ సిఎంకు కూడా కబురు పెట్టారు. అసలు నీటి సమస్యలు పక్కకు పోయాయి. కొత్తగా బనకచర్లపై కేంద్రం కూడా గంగిరెద్దులా తలూ పుతోంది. అసలు ఈ ప్రాజెక్టు సాధ్యమా కాదా అన్న కోణంలో ఎవరూ ఆలోచించడం లేదు. ఆలోచిస్తే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అని బిజెపి నేతలు భయంతో ఉన్నారు. తెలంగాణ ప్రా జెక్టులపై మాత్రం మాట్లాడడం లేదు. కాళేశ్వరం అక్రమాలపై మాట్లాడిన వారు చర్యలు తీసుకోవడం లేదు. అసలు చంద్రబాబు చేస్తున్న హడావిడి అంతా చూస్తుంటే బనకచర్ల మరో కాళేశ్వరంగా మారడం ఖాయమని చెప్పవచ్చు. కేవలం డబ్బుల కోసమే ఈ ప్రాజెక్టుపై తెగ ప్రచారం చేస్తున్నారని చెప్పవచ్చు. ఎందుకంటే ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల అప్పుల్లోఉన్న ఏపీ సర్కారు, బనకచర్ల కోసం మరో రూ. 82వేల కోట్ల అప్పు చేసేందుకు ఎందుకు తెగిస్తోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు అక్కడ వరద జలాలే లేవని కేంద్ర సంస్థలు చెబుతున్నా.. ఈ ప్రాజెక్టు మరో కాళేశ్వరంలా మారి, ఏపీ పాలిట తెల్ల ఏనుగు అవుతుందని అక్కడి ఇంజినీర్ నిపుణులు, మేధావులు హెచ్చరిస్తున్నా చంద్రబాబు మాత్రం ఎక్కిడికే వెళ్లినా బనకచర్ల అంటూ తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. మిగులు జలాలు అంటూ పలవరిస్తున్నారు. దీని వెనక అసలు కారణం వేరే ఉందనే వాదన వినిపిస్తున్నది. గతంలో తెలం గాణలో కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి లాంటి కీలక ప్రాజె క్టులతో పాటు అటు- ఏపీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి లక్షల కోట్లు సంపాదించిన ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే.. ఇప్పుడు ఈ బనకచర్ల ప్రాజెక్టును చేపట్టేందుకు ముందుకు వచ్చినట్టు తెలిసింది. అవసరమైతే తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పించేలా ఆ కాంట్రాక్ట్ సంస్థ ఆఫర్ ఇచ్చినట్టు అక్కడి అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో చర్చ జరుగుతున్నది. మొత్తమ్మీద 40,500 ఎకరాల వ్యవసాయ భూములు, 17 వేల ఎకరాల అటవీ భూములు సేకరించి, 18 గ్రామాలను ముంచి, 10 లిఫ్టులు పెట్టి, నెలనెలా కరెంట్‌కు వేలకోట్లు- ఖర్చు పెట్టి 575 కిలో మీటర్లకు గోదావరి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యమని వేరుగా చెప్పనక్కరలేదు. ఎందుకంటే కాళేశ్వరంలో ఇలాగే జరిగింది. మహాద్భుత కట్టడంగా ఆనాడు కెసిఆర్ ప్రచారం చేసి లక్షకోట్లు తగలేశారు. గోడకేసిన సున్నం లా చేశారు. కేవలం కమీషన్, తన పొలాలు పారించుకునేలా కాళేశ్వరం డిజైన్ చేసుకున్నారు. ఈ విమర్శలపై ఆరోపణలు ఎదుర్కొంటున్నా పెద్దగా విచారణ సాగడం లేదు. కాళేశ్వరంలో ఎవరు ఎంత తిన్నారో కాని అధికారులు మాత్రం కోట్లకు పడగ లెత్తారు. ఇందులో భాగస్వాములు అయిన అధికారులు ఎసిబికి చిక్కి కేసులు ఎదుర్కొంటున్నారు. ఊచలు లెక్కపెడుతున్నారు.ఇకపోతే బనకచర్ల పేరుతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి, శ్రీశైలం నుంచి కృష్ణ నీటిని మళ్లించే ఎత్తుగడ కూడా ఇందులో దాగివుందని స్పష్టమవుతున్నది. బీఆర్‌ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ అవలంబించిన విధానాలనే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ఫాలో అవుతున్నారని అనిపిస్తోంది. 10 లిఫ్టులు, 38 కిలోమీటర్ల పొడవైన సొరంగాల ద్వారా 575 కిలోమీటర్ల దూరంలో ఉన్న బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు గోదావరి నీళ్లను తరలించేలా ఏపీ లింక్ ప్రాజెక్టును రూ.82 వేల కోట్లతో నిర్మించాలని ఏపీ నిర్ణయించింది. ఇది అంచనా మాత్రమే. ప్రాజెక్టు పూర్తయ్యే సరికి మొత్తం ఖర్చు రూ.లక్ష కోట్లు దాటనుంది. ఈ క్రమంలో ఇప్పటికే పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు నీళ్లను తరలించే సెగ్మెంట్ పనులకు టెండర్లను పిలిచేందుకు ఏపీ సర్కారు రెడీ అవుతోంది. పనిలో పనిగా సెగ్మెంట్ పనులను సమాంతరంగా చేసే అంశం పైనా కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక పనులు దక్కించుకున్న ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే బనకచర్ల మెయిన్ వర్క్స్ చేపట్టేందుకు ముందుకు వచ్చి నట్లు తెలిసింది.దాదాపు రూ.50 వేల కోట్ల పనులను అప్పనంగా పంచే ప్రయత్నాలు జరుగు తున్నాయనే చర్చ ఏపీ అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో జరుగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో దాదాపు 56 సబ్ కాం ట్రాక్ట్ పనులను ఆనాటి బీఆర్‌ఎస్ సర్కారు ఇప్పించిందని కాళేశ్వరం కమిషన్ విచారణలో ఇప్పటికే తేలింది. ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలోనూ అదే రీతిలో సబ్ కాంట్రాక్టులు దండుకు నేలా పావులు కదుపుతున్నట్టు తెలుస్తోంది. లక్షల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మించినా ప్రయోజనం ఉండదని మేధావులు సైతం అంగీకరిస్తున్నారు. పోలవరం పూర్తయితే తప్ప నీటి చుక్క కూడా తరలించే పరిస్థితి లేనప్పటికీ చంద్రబాబు మాత్రం బనకచర్ల ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని చెప్తుండడం పై ఏపీలో ఇరిగేషన్ నిపుణులు, మేధావులు, ఆర్థికవేత్తల నుంచి విస్మయం వ్యక్తమవుతోంది. ఈ క్రమం లోనే బనకచర్లను వ్యతి రేకంగా విజయవాడ కేంద్రంగా ఇటీవల ఆలోచనాపరుల వేదిక పురుడుపోసుకుంది. ఈవేదికను ప్రజల్లో అవగాహన కల్పిం చేందుకు వేదిక బాధ్యులు మాజీ డీజీపీ ఏబీ వెంకటేశ్వర్‌రావు, కంభంపాటి పాపారావు, అక్కినేని భవాని ప్రసాద్, టి.లక్ష్మీ నారాయణ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకు పోయిన ఏపీపై బనకచర్ల ప్రాజెక్టు మరో గుదిబండలా మారబోతోందని, అందుకే ప్రాజెక్టును అడ్డుకోవాలని ప్రజల్ని హెచ్చరిస్తున్నారు. దీనితో అయినా కేంద్రం ఇలాంటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.

ఎడిటోరియల్

# విలక్షణ నటుడు రంగనాథ్


**రంగనాథ్ జయంతి**

ఒక విలక్షణమైన నటునిగా, హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా, కవిగా రచయితగా దర్శకుడిగా తెలుగు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందారు రంగనాథ్ గా సుపరిచితులయిన తిరుమల సుందర శ్రీరంగనాథ్. అవకాశం చేతులోకి వచ్చి, సమయాను కూలంగా లేక రెండు సినిమాలలో హీరోగా నటించే అవకాశం కోల్పోవడం, రెండు చిత్రాలలో నటించిన ఇరువురు హీరోలుగా దూసుకు వెళ్ళిన సంఘటనలను రంగనాథ్ పలు సందర్భాలలో వెల్లడించే వారు. రంగనాథ్ కుటుంబంలో ఎవరు సినీ నేపథ్యం ఉన్న వారు కారు. తాతగారి ఇంట్లో ఆయన పెరిగినవాతావరణం ఆయనను కళాకారుడిగా మారేలా చేసింది. తాతగారి ఇంట్లో అందరూ గాయకులు కావడంతో రంగనాథ్ కూడా ఏదో ఒక కళలో రాణించాలి అనే భావించ గా, చిన్నతనంలో నాటకరంగం వైపు దృష్టి నిలిపి, అనేక నాటకాలలో వివిధ పాత్రలను వేసారు. అక్కడినుంచి సినీరంగం వైపు రావాలనే ఆకాంక్ష మొదలైంది. తల్లి ప్రోత్సాహం కూడా తోడైంది.

రంగనాథ్ తల్లి జానకి గాయని కావాలనుకునే వారట. అదే టైమ్‌లో ఎస్.జానకి కూడా గాయని అయ్యారు. కొన్ని కారణాల వల్ల ఆవిడ కోరిక నెరవేరక పోవడంతో కొడుకు అయినా ఆర్టిస్టు కావాలనుకుంది.

దక్షిణాది సినీ రాజధానిగా ఉన్న చెన్నై నగరంలో 1949లో జూలై 17న టి.ఆర్.సుందరరాజన్, జానకీదేవి దంపతులకు జన్మించిన రంగనాథ్, 1969లో బుద్ధిమంతుడు సినిమాతో తొలిసారి వెండితెరపై కనిపించారు. చందన (1974) చిత్రంలో హీరోగా ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఆయన తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం నుండి డిగ్రీ చేశారు. రైల్వేశాఖలో టికెట్ కలెక్టర్‌గా కొంతకాలం పనిచేశారు.

బాపు తీసిన అందాల రాముడులో రాముని వేషానికి అయాచితంగా , అనూహ్యంగా అవకాశం తలుపు తట్టింది. అదే సమయంలో గిరిబాబు ఆయనను హీరోగా పెట్టి సినిమా తీయాలని అనుకున్నారు. దానిలో నటిస్తున్న సమయాన హీరో అవకాశాలు తప్పిపోయాయి. రెండు సినిమాలు చేజారి పోయాయి. 'ఇద్దరూ ఇద్దరే'లో కృష్ణంరాజు, నటించి పైకొచ్చారు. 'భారతంలో అమ్మాయి'లో మురళీమోహన్ హీరోగా చేసి క్లిక్ అయ్యారని రంగనాథ్ పలు సందర్భాలలో చెపుతుండే వారు. అలా 1969లో బుద్ధిమంతుడు సినిమాతో వెండితెరకు పరిచయమై సుమారు 300



సినిమాలలో నటించాడు. హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ నటుడిగా సినిమా ప్రేక్షకులను మెప్పించారు. మొగుడ్స్ పెళ్లామ్స్ చిత్రానికి దర్శకత్వం వహించారు. కొన్ని టీ.వీ.సీరియళ్లలో కూడా నటించారు.

ఎక్కువగా కుటుంబ కథా చిత్రాల్లో నటించటం ఆయనను మహిళ ప్రేక్షకులకు దగ్గర చేసింది. కానీ సినీ రంగంలో వచ్చిన మార్పులు కారణంగా కెరీర్ స్టార్టింగ్ లోనే ఒడిదుడుకులు వచ్చాయి. దీంతో మరో మార్గం లేక విలన్ గా మారారు. 'గువ్వల జంట' సినిమాతో తొలి సారిగా ప్రతి నాయక పాత్రలో అలరించారు. ఆ తరువాత క్యారెక్టర్ ఆర్టిస్ట్ గాను మెప్పించారు. వెండితెర మీదే కాదు.. బుల్లి తెర మీద కూడా తన నటనతో ఆకట్టుకున్నారు. రంగనాథ్ పౌరాణిక నేపథ్యంతో తెరకెక్కిన భాగవతం సీరియల్ తో పాటు, రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో తెరకెక్కిన శాంతినివాసం సీరియల్ లోనూ కీలక పాత్రలో నటించారు.

రంగనాథ్ నటుడే కాదు మంచి కవి, రచయిత కూడా. వీరు రచించిన కవితా సుదర్శనం, అంతరంగ మథనం, ఈ చీకటి తొలగాలి, పద పరిమళం, అక్షర సాక్ష్యం, రంగనాథ్ కథలు, రంగనాథ్ నడత పుస్తకాలు అచ్చయ్యాయి. సినీరంగంతో అనుబంధాన్ని కొనసాగిస్తున్న ఆయన అర్థాంతరంగా డిసెంబరు 19, 2015 న హైదరాబాదు లోని తన స్వగృహంలో ఆత్మ హత్యకు పాల్పడి లోకాన్ని వదిలి వెళ్లారు.

రామ కిష్టయ్య సంగన భట్ల..
.9440595494

## లక్ష్యానికి దూరంగా అంతర్జాతీయ క్రిమినల్ న్యాయ స్థానం

**ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగకూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకు పునాది. అంతర్జాతీయ న్యాయ దినోత్సవం, అనేది "అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ దినోత్సవం" అని కూడా పిలువ బడుతుంది. దీనిని ప్రపంచ వ్యాప్తంగా జూలై 17న జరుపుకుంటారు.**

యుద్ధ నేరాల ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజకీయ నేతలపై విచారణ జరిపేందుకు ఒక అంతర్జాతీయ న్యాయస్థానం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను మొట్టమొదటిసారి 1919లో జరిగిన పారిస్ శాంతి సదస్సులో కమిషన్ ఆఫ్ రెస్పాన్సిబిలిటీస్ తెరపైకి తీసుకొచ్చింది. లీగ్ ఆఫ్ నేషన్స్ ఆధ్వర్యంలో నవంబరు 1-16, 1937 మధ్య జెనీవాలో జరిగిన సదస్సులో ఈ అంశాన్ని మరోసారి ప్రస్తావించారు. రెండో ప్రపంచ యుద్ధం సందర్భంగా చోటుచేసుకున్న దురాగతాలపై విచారణ జరిపేందుకు ఒక శాశ్వత అంత ర్జాతీయ న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని 1948లో మొదటిసారి ఐక్యరాజ్య సమితి సాధారణ సభలో గుర్తించారు.

రెండో ప్రపంచ యుద్ధం తరవాత నాజీ యుద్ధ నేరాలపై దర్యాప్తు జరిపిన ఒక పరిశోధకుడు, న్యూరెంబర్గ్‌లో అమెరికా అధికారిక యంత్రాంగం జరిపిన పన్నెండు సైనిక విచారణల్లో ఒకటైన ఐన్‌శాట్జ్‌గ్రూపెన్ విచారణలో అమెరికా సంయుక్త రాష్ట్రాల ఆర్మీ ప్రధాన న్యాయవాదిగా వ్యవహరించిన బెంజమిన్ బి. ఫెరెంజ్... ఒక అంతర్జాతీయ చట్ట పాలన, ఒక అంతర్జాతీయ క్రిమినల్ న్యాయ స్థానం ఏర్పాటుకు ప్రధాన మద్దతుదారుగా మారారు.
1975లో ప్రచురించిన 'డిఫైనింగ్ ఇంటర్నేషనల్ అగ్రెషన్ – ది సెర్చ్ ఫర్ వరల్డ్ పీస్' అనే తన మొదటి పుస్తకంలో, ఒక అంతర్జాతీయ న్యాయస్థానం ఏర్పాటు కోసం వాదించారు. అలా

ఒక శాశ్వత అంతర్జాతీయ న్యాయస్థానాన్ని సృష్టించాలని ప్రతిపాదన రావడంతో, 1989లో ఈ ఆలోచనకు రూప కల్పన చేసేం దుకు, ముసాయిదాను తయారు చేసేందుకు నడుం బిగించ బడింది. యుగోస్లావియా, రువాండాల్లో యుద్ధ నేరాలపై విచారణ జరిపేందుకు న్యాయస్థానాలు తొలుత ఏర్పడ్డాయి. దీంతో ఒక శాశ్వత అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం ఏర్పాటు అవసరం

### ప్రపంచ న్యాయ దినోత్సవం



మరింత ప్రాధాన్యత పొందింది. ఇందుకు సంబంధించి ఒక ఒప్పందాన్ని ఖరారు చేసే లక్ష్యంతో ఐక్య రాజ్య సమితి సాధారణ సభ జూన్ 1998లో రోమ్ నగరంలో ఒక సదస్సును ఏర్పాటు చేసింది. 21 దేశాలు ఈ ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఒప్పందానికి చైనా, ఇరాక్, ఇజ్రాయెల్, లిబియా, ఖతర్, యునైటెడ్ స్టేట్స్, యెమెన్ ఏడు దేశాలు వ్యతిరేకంగా ఓటు వేశాయి. జూలై 17, 1998న అంతర్జాతీయ క్రిమినల్ న్యాయ స్థానం రోమ్ శాసనం, 120 – 7 ఓట్ల తేడాతో ఆమోదిం చబడింది. ఇదే రోజున అంతర్జాతీయ న్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ఏప్రిల్ 11, 2002న రోమ్ శాసనం సభ్య దేశాల ఆమోదంతో ఒక బంధన ఒప్పందంగా మారింది. శాసనం న్యాయబద్ధంగా జుల్కె 1, 2002 నుంచి అమల్లోకి వచ్చింది. ఐసీసీ (ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు) కు ఆ రోజు తరువాత జరిగిన నేరాలపై మాత్రమే విచారణ జరిపే అధికారాన్ని కల్పించారు. 18 మంది న్యాయమూర్తులతో కూడిన మొదటి ధర్మాసనాన్ని సభ్యదేశాల సభలో ఫిబ్రవరి 2003లో ఎన్నుకోవడం జరిగింది. ఈ న్యాయమూర్తులు మార్చి 1, 2003న న్యాయస్థాన ప్రారంభ సెషన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు.

అంతర్జాతీయ న్యాయస్థానం, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు రెండూ వేరు వేరు సంస్థలు. వీటి రెండిటికీ పరిధి ఉంది. అంతర్జాతీయ న్యాయస్థానం లేదా ప్రపంచ న్యాయస్థానం ఐక్యరాజ్యసమితి ప్రాథమిక న్యాయ అంగంగా నెదర్లాండ్ లోని హేగ్ నగరంలోగల, శాంతి సౌధం లో యున్నది. దీని ప్రధాన కార్యక్రమం, సభ్యదేశాల ద్వారా సమర్పించబడిన "న్యాయపర వాదనలు" ఆలకించడం, తీర్పు చెప్పడం. అయితే దీని యొక్క విచారణలు ఎక్కడైనా జరగవచ్చు. ఆగస్టు 2010 నాటికి, 113 దేశాలు న్యాయస్థానంలో సభ్య దేశాలయ్యాయి, దాదాపుగా అన్ని ఐరోపా మరియు దక్షిణ అమెరికా దేశాలు, ఆఫ్రికాలోని సగం దేశాలు ఇప్పుడు దీనిలో సభ్య దేశాలుగా ఉన్నాయి. మానవాళి చరిత్రలో మొట్టమొదటిసారి, ఒక అంతర్జాతీయ న్యాయస్థానానికి ఒక వ్యక్తికి నష్టపరిహారాన్ని మరో వ్యక్తి చెల్లించాలని ఆదేశించే అధికారాన్ని కల్పించారు. ఒక అంతర్జాతీయ న్యాయస్థానానికి ఇటువంటి అధికారం కల్పించడం కూడా ఇదే మొదటి సారి. కనీసం 139 దేశాల్లో అనుమానిత నేరాల గురించి న్యాయస్థానానికి ఫిర్యాదులు అందాయి.న్యాయస్థానం ఐదు కేసులపై విచారణలు ప్రారంభించింది: ఉత్తర ఉగాండా, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, డార్ఫూర్ (సూడాన్) మరియు రిపబ్లిక్ ఆఫ్ కెన్యా కేసులపై ఈ న్యాయస్థానం విచారణలు చేపట్టింది. న్యాయస్థానం పదహారు మంది వ్యక్తులను దోషులుగా నిర్ధారించింది. వీరిలో ఏడుగురు పరారీలో ఉండగా, ఇద్దరు మరణించారు (లేదా మరణించినట్లు విశ్వసిస్తున్నారు), నలుగురు నిర్బంధంలో ఉన్నారు. ముగ్గురు స్వచ్ఛందంగా న్యాయస్థానం ఎదుట లొంగి పోయారు.2007 అక్టోబరు 4నాటికి కనీసం 139 దేశాల్లో అనుమానిత నేరాలకు సంబంధించి విచారణకర్తకు 2889 సమాచారాలు వచ్చాయి. అయితే ప్రాథమిక సమీక్ష తరువాత, ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులను న్యాయస్థానం యొక్క అధికార పరిధికి వెలుపల ఉన్న పరిస్థితులుగా గుర్తించి తోసిపుచ్చడం జరిగింది. ఐసిసికి 123 సభ్య దేశాల మద్దతు ఉందని చెపుతున్నా, ఐసిసి ఒక న్యాయ వ్యవస్థగా రోమ్ స్టాచ్యూట్‌కు కట్టుబడి, స్వతంత్రంగా, నిష్పాక్షికంగా పని చేస్తుందని ప్రకటిస్తున్నా, లక్ష్య సాధనకు బహుదూరంలో ఉంది. అమెరికా ఆంక్షల నీడలు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) మీద కూడా పడడం, సభ్య దేశాల సహకార లోపం తదితర కారణాలతో ఆశించిన ఫలితం రావడం లేదు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## అక్కినేని, దుక్కిపాటిలది అద్వితీయ అనుబంధం

**దుక్కిపాటి మధుసూదనరావు జయంతి**





దుక్కిపాటి మధుసూదనరావు ( జూలై 17, 1917 మార్చి 26,2006)కు తెలుగు సినిమాతో 1940 నుంచే అనుబంధం ఉంది. అక్కినేని నాగేశ్వరరావు సినీ జీవితాన్ని ప్రభావితం చేసిన అతి ముఖ్యుల్లో దుక్కిపాటి ఒక్కరు. అక్కినేనికి చిత్రసీమలో మార్గదర్శిగా నిలచి ఆయన నటునిగా సినీ చరిత్రలో నిలచి పోయేలా చేయడంలో ప్రధాన భూమిక పోషించారు దుక్కిపాటి. అన్నపూర్ణ పిక్చర్స్ పతాకంపై సినిమాలు నిర్మించిన ప్రముఖ తెలుగు నిర్మాత. దుక్కిపాటి 1951సెప్టెంబరు10వ తేదీన అక్కినేని నాగేశ్వర రావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు,కొరటాల ప్రకాశరావు టి.వి.ఎ.సూర్యారావు లతో కలసి అన్నపూర్ణ పిక్చర్స్ ప్రయి వేట్ లిమి టెడ్ సంస్థను స్థాపించి, మొదటి ప్రయత్నంగా "దొంగరాముడు" సినిమాను తీశారు. దుక్కిపాటి తనని అమ్మకన్నా మిన్నగా పెంచి పోషించిన సవతితల్లి అన్నపూర్ణ పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించారు. దానికి అక్కినేని నాగేశ్వరరావుని ఛైర్మన్ ను చేశారు.

కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా పెయ్యేరు గ్రామంలో దుక్కిపాటి మధుసూదనరావు జూలై 17, 1917 న సంపన్న వ్యవసాయ కుటుంబంలో గంగాజలం, సీతారామ స్వామి దంపతులకు జన్మించారు. బందరు నోబుల్ కళాశాలలో బి.ఏ చదివారు. ఆంధ్రా యూనివర్సిటీ స్థాయిలో ఇంగ్లీష్ సబ్జెక్ట్ లో యూనివర్సిటీ గోల్డ్ మెడల్ సాధించారు.
చదువు పూర్తిచేసుకున్న దుక్కిపాటి,తాను కార్యదర్శిగా ఎక్సెల్సియల్ క్లబ్బు అనే నాటక సంస్థను ప్రారంభించారు. కోడూరి అచ్చయ్య, ఎం.ఆర్.అప్పారావు వంటి మిత్రులతో కలసి ఆ క్లబ్బు పక్షాన నాటకాలు విరివిగా ప్రదర్శించారు. ఎక్సెల్సియల్ క్లబ్బులో దుక్కిపాటితో పాటు పెండ్యాల, బుద్ధిరాజు శ్రీరామమూర్తి వంటివారు ఉండేవారు. వారి సహకారంతో ఆయన ఆశాజ్యోతి, సత్యాన్వేషణ, తెలుగుతల్లి వంటి సాంఘిక నాటకాలను రాయించి చేపట్టారు. అవి ఘన విజయాలను నమోదు చేసుకున్నాయి.ఆ సమయంలో దుక్కిపాటికి అక్కినేనితో పరిచయం విచిత్రంగా కలిగింది. అప్పటికే అక్కినేని ధర్మపత్ని చిత్రంలో నటించి వెనక్కి వచ్చేశారు. బుద్ధిరాజు శ్రీరామమూర్తి సలహాతో 'విప్రనారాయణ' నాటకంతో దేవదేవి పాత్ర పోషిస్తున్నారు. ఆ నాటక ప్రదర్శన చూసిన దుక్కిపాటి, తమకు కథానాయిక/స్త్రీ పాత్ర లేని లోటు తీరిందని అక్కినేనిని హీరోయిన్ని చేశారు. అలా వారంతా నాటకాల్లో బిజీగా ఉన్నప్పుడే ఘంటసాల బలరామయ్య ఓ రైల్వేస్టేషన్లో అక్కినేనిని చూసి తన సినిమాకు ఆయనే తగిన వ్యక్తి అని నిర్ధారించుకొని చిరునామా తీసుకొన్నారు. తర్వాత గుడివాడకు వచ్చి అక్కినేనికి కబురు చేశారు. దుక్కిపాటి, రామబ్రహ్మం (అక్కినేని సోదరుడు) ఇద్దరూ అక్కినేనిని ఘంటసాల బలరామయ్య వద్దకు తీసుకెళ్లారు. ఆయన వారిని మద్రాసు కొచ్చి 'ప్రతిభ' ఆఫీసులో సంప్రదించ మన్నారు. దుక్కిపాటి, మరో మిత్రుడు సూర్యప్రకాశరావుతో కలసి అక్కినేనిని తీసుకొని మద్రాసులో 'ప్రతిభ' ఆఫీసుకు వెళ్లగా, పేకేటి అక్కినేని స్వాగతించారు. అలా 'సీతారామ జననం'లో అక్కినేని హీరో అయ్యారు. ఆ తర్వాత దుక్కిపాటి, బలరామయ్య, చల్లపల్లి రాజాలతో కలసి గూడవల్లి రామబ్రహ్మం దగ్గరకెళ్లి అక్కినేనిని 'మాయాలోకం'లో చిత్రానికి తీసుకోమ్మని సూచించారు. దుక్కిపాటి మధుసూదనరావు తనని అమ్మకన్నా మిన్నగా పెంచి పోషించిన సవతితల్లి "అన్నపూర్ణ" పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించారు. దానికి అక్కినేని నాగేశ్వరరావుని ఛైర్మన్‌ని చేశారు.ఆసంస్థ ద్వారా తొలిసారి "దొంగరాముడు" చిత్రం నిర్మించారు. కె.వి.రెడ్డి దర్శకత్వంలో అక్కినేని, సావిత్రల జంట కన్నుల పండువుగా నటించడంతో అది ఘనవిజయం సాధించింది. దుక్కిపాటి ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. తోడికోడళ్ళు, మాంగల్యబలం, వెలుగునీడలు, చదువుకున్న అమ్మాయిలు, ఇద్దరు మిత్రులు, డాక్టర్ చక్రవర్తి, ఆత్మ గౌరవం, పూలరంగడు, విచిత్రబంధం, ప్రేమ లేఖలు, రాధాకృష్ణ, పెళ్లీడు పిల్లలు, అమెరికా అబ్బాయి... వంటి అద్భుతమైన చిత్రాలెన్నో దుక్కిపాటి నిర్మించారు. డాక్టర్ చక్రవర్తి చిత్రం రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన తొలి నంది అవార్డును అందుకోవడం విశేషం. అధిక చిత్రాలు ఘనవిజయం సాధించాయనడంలో సందేహం లేదు. తెలుగులో ద్విపాత్రాభినయం చేసిన మొదటి సినిమా "ఇద్దరు మిత్రులు". అన్నపూర్ణ సంస్థ నిర్మించే సినిమాలకు ఎక్కువగా ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వం వహించే వారు. దుక్కిపాటి తన సినిమాలలో కొర్రపాటి గంగాధరరావు, యుద్దనపూడి సులోచనరాణి, గొల్లపూడి మారుతీరావు, ముప్పాళ్ల రంగనాయకమ్మ (సంభాషణల రచయిత్రి), కె.విశ్వనాథ్ (దర్శకుడు), ఆశాలత కులకర్ణి, జి. రామకృష్ణ, జీడిగుంట రామచంద్ర మూర్తి, శారద వంటి కళాకారులను పరిచయం చేశారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కు తరలి రావడానికి అక్కినేనితోపాటు దుక్కిపాటి మధుసూదనరావు ఎంతో కృషి చేశారు. అందుకే ప్రతిష్ఠాత్మకమైన రఘుపతి వెంకయ్య అవార్డుతో రాష్ట్ర ప్రభుత్వం ఆయన్ని సత్కరించింది. అలా దుక్కిపాటి, అక్కినేని ఇద్దరూ తమ సంబంధం, బంధం, అనుబంధం అద్వితీయం అని నిరూపించారు. దుక్కిపాటి 90 యేళ్ళ వయసులో 26 మార్చి, 2006 రోజున మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# ముఖం చాటేసిన వర్షాలు

## నైరుతి కానరాక రైతుల్లో ఆందోళన..వేసిన పంటలు దక్కుతాయా లేదా అన్న భయం

**హైదరాబాద్,(నినాదం):** అనేక జిల్లాల్లో వర్షాలు రైతులను ఊరించి ఉసూరుమనిపించాయి. వానాకాలం సీజన్ ప్రారంభమై 45 రోజులు దాటుతున్నా, సరైన వానలు కురవకపోవడంతో వేసిన విత్తనాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. మే నెల రెండో వారంలో కురిసిన వర్షా లతో అన్నదాతలు సంతోషపడ్డారు. కొందరు పత్తి విత్తనాలు నాటుకోగా, మరికొందరు వరి నారుమడులు దున్నుకున్నారు. ఇంకొందరు నేరుగా వడ్లు చల్లుకున్నారు. ఆ తర్వాత అడపాదడపా వర్షాలు తప్ప వానలు జోరందుకోవడం లేదు. దీంతో ఈ సీజన్‌లో ఇప్పటి వరకు లోటు-వర్షపాతమే నమోదైంది. వెదజల్లుడు పద్ధతిలో వేసిన వరి పొలాలతో పాటు, నారుమడులు, పత్తి మొక్కలు ఎండే పరిస్థితి వచ్చింది. వాటిని కాపాడుకునేందుకు అన్నదాతలు కష్టాలు పడుతున్నారు. బావి, బోర్లున్న రైతులు నీటి తడులు కట్టుకుంటుండగా, పూర్తిగా వర్షాధారంపైనే పంటలు వేసిన రైతులు మాత్రం చినుకు పడకపోతుందా అని ఆశగా ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. అనేక మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. సాధారణం కంటే తక్కువగా వర్షాలుపడ్డాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొంత భిన్నమైన పరిస్థితి ఉంది. 23 మండలాలకు గాను 11 మండలాల్లో లోటు-వర్షపాతం నమోదైంది. నాలుగు మండలాల్లో సాధారణం కంటే



ఎక్కువగా వర్షాలు పడగా, మిగిలిన 8 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. పినపాకలో 46.8 శాతం, కరకగూడెంలో 46.5 శాతం, దుమ్ముగూడెంలో 42.7, మణుగూరులో 34.7 శాతం లోటు-వర్షపాతం నమోదైంది. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా నారుమడులు ఎండిపోతున్న విషయాన్ని బాధిత రైతులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో నాలుగు రోజుల కింద సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని విడుదల చేశారు. రెండ్రోజుల కింద పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని విడుదల చేశారు. నాలుగైదు రోజుల్లో ఆయకట్టు- మండలాల పరిధిలో ఈ ప్రాజెక్టుల ద్వారా విడుదల చేసిన నీరు పంటలకు ఉపయోగపడే అవకాశం ఉంది. ఆయకట్టు- లేని మండలాల్లో మాత్రం పూర్తిగా వర్షాలపైనే ఆధారపడి ఉండడంతో వానలు ముమ్మరంగా కురిస్తే తప్ప పంటలను దక్కించుకునే పరిస్థితి లేదు. సరైన వర్షాలు లేక మొలిచిన పత్తి మొక్కలు వాడిపోతున్నాయి.. మొదట వేసిన విత్తనాలు మొలవకపోవడంతో రెండోసారి వేయాల్సి వచ్చింది. వాన వస్తేనే పెట్టిన పెట్టుబడులైనా వస్తాయని ఆశ పడుతున్నారు. జులై నెల సగం గడిచినా ఆశించిన మేర వర్షాలు పడకపోవడంతో నారు ముదిరిపోతోంది. మరో వారం రోజుల్లో వర్షాలు పడకపోతే నారు పనికి రాకుండా పోతుంది. లక్షలాది మంది రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉంది. వానాకాలం ప్రారంభమై నెలన్నర గడిచినా కనీస వర్షపాతం నమోదు కాకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. లోటు వర్షపాతం నమోదు కావడం కలవరపెడుతోంది. ప్రస్తుత సీజన్‌లో లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు అంచనా వేయగా జులై రెండో వారం గడిచినా 20 శాతం పంటలు కూడా సాగులోకి రాలేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి 3.6 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందని అంచనా వేస్తే ప్రస్తుతం 30 వేల ఎకరాలలోపే సాగవుతుంది. 1.20 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని అంచనా వేయగా 60 వేల ఎకరాల్లో మాత్రమే గింజలు విత్తారు. మొక్కజొన్న 30 వేల ఎకరాల్లో అంచనా వేయగా 15 వేలు, కందులు 10 వేల ఎకరాల అంచనాల్లో 3 వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నారు. జిల్లాలో జులై రెండో వారం నాటికి 183.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 155.9 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసింది. సాధారణ వర్షపాతంలో 27.3 లోటు-వర్షపాతం నమోదైంది.

## కర్కాటక సంక్రమణం దక్షిణాయనం ప్రారంభం (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల, (నినాదం):** ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం ప్రతి జనవరి 15 నుండి జూలై 15 వరకు ఉత్తరాయణం అని జూలై 16 నుండి జనవరి 14 వరకు ఉండే కాలాన్ని దక్షిణాయణం అని అంటారు.ఖగోళ శాస్త్ర పరంగా చూస్తే సూర్యుడి గమనంలో కలిగిన మార్పులే ఉత్తరాయణ, దక్షిణాయనాలు.'అయనం' అంటే ప్రయాణం అని అర్థం. దక్షిణాయనం అంటే దక్షిణ దిశగా ప్రయాణం చేయడమనే అర్థం వస్తుంది. సూర్యుడు తూర్పు దిశలో ఉదయిస్తాడని మనకు తెలుసు. కానీ మనం సూర్యోదయాన్ని గమనిస్తే, అది సరిగ్గా తూర్పు దిశలో జరగదు. సూర్యుడు సరిగ్గా తూర్పు దిశ మధ్యలో ఉదయించేది సంవత్సరంలో 2 రోజులు మాత్రమే. మొదటిది



సెప్టెంబరు 23, రెండవది మార్చి 21. మిగితా రోజులలో 6 నెలల కాలం కాస్త ఈశాన్యానికి దగ్గరగానూ, మరో 6 నెలల కాలం ఆగ్నేయానికి దగ్గరగానూ సూర్యోదయం జరుగుతుంది. సూర్యుడు ఈశాన్యానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'ఉత్తరాయనం' అని, ఆగ్నేయానికి దగ్గంగా ఉదయించే కాలాన్ని 'దక్షిణాయనం' అని అంటారు. ఈ దక్షిణాయనంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణ దిశలో పయనిస్తాడు.ఆధ్యాత్మికంగా చెప్పుకోలవలసి వస్తే ఉతరాయణం దేవతలకు పగలు అయితే, దక్షిణాయనం దేవతలకు రాత్రి కాలం. ఈ కాలంలో శ్రీమహావిష్ణువు యోగనిద్రలో ఉంటాడు. ఇటువంటి సమయంలో మనిషి ఎదుగుదలకు దైవశక్తి సహాయం బాగా అవసరం. అందుకే దేవతల శక్తిని ప్రేరేపించడనికి ఈ కాలంలో అనేక ఉపాసనలు చేస్తారు. అందువల్ల ఇది ఉపాసన కాలం కూడా అయ్యింది. సంవత్సరంలో ఉత్తారాయనానికి ఎంత విశిష్టత ఉందో, దక్షిణాయనానికి కూడా అంతే ఉంది. రెండు కాలపురుషుని అంతర్భాగాలే.

# అరటి కాడలను తినడం వల్ల అనేక లాభాలు

**అరటి పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. అరటి పండ్లను తినడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. అనారోగ్యం బారిన పడిన వారు శక్తి కోసం అరటి పండ్లను తింటుంటారు. అయితే కేవలం అరటి పండ్లు మాత్రమే కాదు, అరటి కాడలు కూడా మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. అరటి కాడలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.**



100 గ్రాముల అరటి కాడలను తింటే సుమారుగా 16 క్యాలరీల మేర శక్తి లభిస్తుంది. కొవ్వులు, కొలెస్ట్రాల్, సోడియం అసలే ఉండవు. పిండి పదార్థాలు చాలా తక్కువగా కేవలం 2 గ్రాములు మాత్రమే ఉంటాయి. అరటి కాడల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. విటమిన్లు బి6, సి, బి3లతోపాటు పొటాషియం, క్యాల్షియం, ఐరన్, ఫాస్పరస్, మాంగనీస్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. అందువల్ల అరటి కాడలను కూడా రోజూ తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**జీర్ణ సమస్యలకు..** అరటి కాడలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. అరటి కాడలు ప్రీబయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. పొట్టలో ఏర్పడిన అసౌకర్యం తగ్గుతుంది. అరటి కాడలను తింటే అజీర్తి, అసిడిటీ, గుండెల్లో మంట వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. పైల్స్ ఉన్నవారికి ఈ కాడలు ఎంతగానో మేలు చేస్తాయి. జీర్ణాశయంలో ఏర్పడే అల్సర్లను సైతం తగ్గిస్తాయి. అరటి కాడల్లో క్యాలరీలు చాలా స్వల్పంగా ఉంటాయి. కొవ్వు అసలే ఉండదు. పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఈ కాడలను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**కిడ్నీ స్టోన్లు ఉంటే..** అరటి కాడ సహజసిద్ధమైన డై యురెటిక్‌గా పనిచేస్తుంది. ఇది మూత్రం ధారాళంగా వచ్చేలా చేస్తుంది. దీంతో మూత్రం ద్వారా వ్యర్థాలు, టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. శరీరంలో అదనంగా ఉండే ద్రవాలు బయటకు విసర్జించబడతాయి. దీంతో కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. అరటి కాడల్లో అధికంగా ఉండే పొటాషియం కిడ్నీల్లో స్టోన్స్ ఏర్పడకుండా చూస్తుంది. కిడ్నీ స్టోన్లు లేదా మూత్రాశయ ఇన్ఫెక్షన్లు ఉన్నవారు, మూత్రంలో మంట వస్తున్నవారు అరటి కాడలను తింటుంటే చక్కని ఫలితం ఉంటుంది. అరటి కాడల్లో అధికంగా ఉండే ఫైబర్ వల్ల ఆహారం నెమ్మదిగా జీర్ణం అవుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీని వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి అరటి కాడలు ఎంతగానో మేలు చేస్తాయి. వీటిని తింటే షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..** అరటి కాడల్లో అధికంగా ఉండే పొటాషియం శరీరంలో సోడియం స్థాయిలను మెరుగ్గా నిర్వహిస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు అరటి కాడలను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. మన శరీరంలో ఉన్న కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించేందుకు కూడా అరటి కాడలు పనిచేస్తాయి. వీటిని తింటుంటే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా అరటి కాడలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# ఈ కాయలు కనిపిస్తే విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి..

అవని

మార్కెట్‌లో మీరు అనేక రకాల కూరగాయలను చూస్తుంటారు. వాటిల్లో చౌ చౌ కూడా ఒకటి. వీటినే కయోట్ స్క్వాష్ అని కూడా పిలుస్తారు. తెలుగులో సీమ వంకాయలని అంటారు. ఇవి చూసేందుకు ఒక రకమైన జామకాయలను పోలి ఉంటాయి. అయితే ఇది కూరగాయ రకానికి చెందినది. దీన్ని కూరగా చేసుకుని తింటారు. ఇందులో అనేక పోషకాలు ఉంటాయి. ఈ క్రమంలోనే సీమ వంకాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. 1 కప్పు ఉడకబెట్టిన సీమ వంకాయలను తింటే సుమారుగా 39 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 9 గ్రాములు, ప్రోటీన్లు 2 గ్రాములు, కొవ్వు 0.5 గ్రాములు, ఫైబర్ 4 గ్రాములు లభిస్తాయి. అలాగే వీటిలో విటమిన్లు బి9, సి, కె, బి6, మాంగనీస్, కాపర్, జింక్, పొటాషియం, మెగ్నిషియం, ఐరన్, ఫాస్పరస్, క్యాల్షియం కూడా ఉంటాయి. ఇవి మనకు పోషణను అందిస్తాయి.

**గుండె ఆరోగ్యానికి..**



సీమ వంకాయలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చు. ముఖ్యంగా విటమిన్ సి లభిస్తుంది. ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు కూడా వీటిల్లో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. తరచూ వీటిని తింటుంటే క్యాన్సర్, గుండె జబ్బులు, నాడీ సంబంధ వ్యాధులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. బీపీ నియంత్రణలోకి వస్తుంది. వీటిల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా చూస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**డయాబెటిస్ ఉంటే..**


సీమ వంకాయల్లో పిండి పదార్థాలు చాలా తక్కువగా ఉంటాయి. పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఇది షుగర్ ఉన్నవారికి ఎంతగానో మేలు చేసే విషయం. వీటిని తినడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది.

సీమవంకాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక వీటిని తింటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది. ఇవి ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అందువల్ల వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. సాధారణ జీర్ణ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు.

**బరువు తగ్గేందుకు..**

సీమ వంకాయల్లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

# కలబందతో మీ అందం మరింత రెట్టింపు





చాలా మంది ఇళ్లలో కలబందను పెంచుకుంటారు. ఆయుర్వేద ప్రకారం కలబంద ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. దీన్ని పలు ఔషధాల తయారీలోనూ ఉపయోగిస్తారు. అలాగే సౌందర్య సాధన ఉత్పత్తుల్లోనూ కలబందను వాడుతారు. కలబందలో ఎన్నో పోషకాలు ఉంటాయి. దీన్ని ఉపయోగించి చర్మ సౌందర్యాన్ని మెరుగు పరుచుకోవచ్చు. ఇది చర్మ కణాలను అభివృద్ధి చేస్తుంది. ఉన్న కణాలకు మరమ్మత్తులు చేస్తుంది. గాయాలు, పుండ్లను మానేలా చేయడంలో ఎంతగానో సహాయం చేస్తుంది. కలబందలో సహజసిద్ధమైన మాయిశ్చరైజింగ్ గుణాలు ఉంటాయి. కనుక చర్మానికి ఇది ఎంతో మేలు చేస్తుంది. ఇందులో విటమిన్లు ఎ, సి, ఇ, బి12 ఉంటాయి. అనేక మినరల్స్, అమైనో ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు కూడా కలబందలో అధికంగా ఉంటాయి. ఇవన్నీ చర్మాన్ని సంరక్షించి ఆరోగ్యంగా ఉంచుతాయి.

**నేరుగా రాయవచ్చు..**

కలబంద గుజ్జులో సహజసిద్ధమైన హైడ్రేటింగ్ గుణాలు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చర్మానికి చల్లదనాన్ని ఇస్తాయి. అందువల్ల అన్ని రకాల చర్మాలకు కలబంద ఎంతగానో పనిచేస్తుంది. ముఖ్యంగా సున్నితమైన లేదా ఇరిటేషన్ ఉన్న, ఎండ వల్ల కందిపోయిన చర్మాన్ని తిరిగి పూర్వ రూపం వచ్చేలా చేస్తుంది. కొద్దిగా కలబంద గుజ్జును ఆకుల్లోంచి సేకరించాలి. దీన్ని మీ ముఖంపై నేరుగా అప్లై చేయాలి. మెడపై కూడా రాయాలి. 15 నుంచి 20 నిమిషాలు వేచి ఉండాలి. లేదా రాత్రి పూట రాసి ఉదయం కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. మెడపై ఉండే నల్లదనం తగ్గుతుంది.

**నిమ్మరసంతో వాడితే..**

కలబందలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు, నీరు అధికంగా ఉంటాయి. ఇవి చర్మానికి చల్లదనాన్ని ఇస్తాయి. అందువల్ల ఎండ కారణంగా కందిపోయిన చర్మానికి హాయి లభిస్తుంది. చర్మం త్వరగా మరమ్మత్తులకు గురవుతుంది. దీంతో ఎరుపుదనం తగ్గిపోతుంది. ఎండ వల్ల కందిపోయిన చర్మంపై నేరుగా కలబంద గుజ్జును రాయాలి. కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజులో 2 నుంచి 3 సార్లు చేస్తుంటే చర్మం తిరిగి పూర్వ రూపాన్ని పొందుతుంది. మొటిమలను తగ్గించడంలోనూ కలబంద బాగానే పనిచేస్తుంది. ఇందుకు గాను 1 టేబుల్ స్పూన్ కలబంద రసంలో 2 నుంచి 3 చుక్కల నిమ్మరసం కలిపి ఈ మిశ్రమాన్ని మొటిమలు లేదా మచ్చలపై రాయాలి. 15 నుంచి 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే మొటిమలు తగ్గిపోయి ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది.

**యవ్వనంగా కనిపించాలంటే..**

కలబందను వాడడం వల్ల చర్మం తన సహజసిద్ధమైన సాగే గుణాన్ని అలాగే ఉండేలా చేస్తుంది. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. కలబంద గుజ్జులో కొన్ని చుక్కల విటమిన్ ఇ ఆయిల్‌ను కలిపి ముఖానికి మాస్క్ లా వేస్తుండాలి. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. ముఖం కాంతివంతంగా మారుతుంది. కలబందను ఉపయోగించి ఫేస్ మాస్క్‌ను కూడా తయారు చేయవచ్చు. ఇందుకు గాను 1 టేబుల్ స్పూన్ కలబంద గుజ్జులో కొద్దిగా పసుపు వేసి కలపాలి. ఇందులోనే 1 టేబుల్ స్పూన్ పెరుగు లేదా పాలు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేయాలి. దీన్ని ముఖానికి రాసి 10 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఈ ప్యాక్ వల్ల ముఖంపై ఉండే మృత కణాలు పోతాయి. ముఖానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. ఇలా కలబందను ఉపయోగించి అందాన్ని మరింత మెరుగు పరుచుకోవచ్చు.

# ప్రతి మనిషి జీవితంలో నిద్ర సర్వసాధారణం




మానసిక ఒత్తిడి కారణంగానో, పని భారం వల్లనో, విందులు వినోదాల వల్లనో కొన్ని సందర్భాల్లో మనం కంటినిండా నిద్రపోలేకపోతాం. ప్రతి మనిషి జీవితంలో ఇది సర్వసాధారణం. అయితే కేవలం ఒక గంట నిద్ర తక్కువైనా దాని ప్రభావం మన శరీరంపై పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆ ఒక్క గంట నిద్రలోటును భర్తీ చేయడానికి కనీసం నాలుగు రోజుల వరకు సమయం పట్టవచ్చని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. నిద్ర అనేది కేవలం అలసటను తీర్చుకోవడానికి ఉపయోగపడే సాధనం మాత్రమే కాదని నిపుణులు అంటున్నారు. అది మెదడు పనితీరు, జ్ఞాపకశక్తి, మానసిక స్థితి, రోగనిరోధక శక్తి లాంటి అనేక శారీరక, మానసిక ప్రక్రియలకు అత్యవసరమని చెబుతున్నారు. మనం నిద్రపోయినప్పుడు మెదడులో రోజువారీ పేరుకుపోయిన వ్యర్థాలు తొలగిపోయి కొత్త సమాచారం నిక్షిప్తం అవుతుంటుందని, కేవలం ఒక గంట నిద్ర తగ్గినా ఈ ప్రక్రియలన్నీ సరిగా జరగక చిన్నపాటి 'స్లీప్ డెట్' అంటే నిద్ర బాకీ ఏర్పడుతుందని వివరిస్తున్నారు. ఆ నిద్ర బాకీని తీర్చడానికి మన శరీరం కేవలం ఒక రాత్రి అదనంగా నిద్రపోవడంతో సరిపోదని, మెదడు, శరీర కణాలు సాధారణ స్థితికి రావడానికి, కోల్పోయిన విశ్రాంతిని తిరిగి పొందడానికి కొన్ని రోజులు పడుతుందని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. అందుకే ఒక రాత్రి గంట నిద్ర తక్కువైతే మరుసటి రోజు అలసట, ఏకాగ్రత లోపం, చికాకు లాంటి లక్షణాలను అనుభవించాల్సి వస్తుందని అంటున్నారు.

**నిద్ర బాకీని తీర్చుకునేదెలా..?**

ఏదైనా కారణం వల్ల నిద్ర బాకీ ఏర్పడితే తర్వాత రోజుల్లో గాఢమైన నిద్రద్వారా దాన్ని తీర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గాఢ నిద్ర కోసం ప్రతిరోజు ఒకే సమయానికి నిద్రపోవడం, ఒకే సమయానికి నిద్రలేవడం చాలా ముఖ్యమని చెబుతున్నారు. వారాంతాల్లో కూడా టైమ్ షెడ్యూల్‌ను తూచాతప్పకుండా పాటిస్తే నిద్రబాకీ పేరుకుపోకుండా ఉంటుందని అంటున్నారు. అదేవిధంగా మంచి నిద్ర కోసం పడకగది చీకటిగా, చల్లగా, నిశ్శబ్దంగా ఉండేలా చూసుకోవాలని సలహా ఇస్తున్నారు. నిద్రకు ఉపక్రమించే ముందు ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా ఉండాలంటున్నారు. రోజూ మధ్యాహ్నం ఓ 20 నిమిషాలపాటు పవర్ నాప్ తీసుకోవడంవల్ల కూడా అలసట తగ్గి, రోజంతా చురుకుగా ఉండవచ్చని చెబుతున్నారు. అయితే పగలు ఎక్కువసేపు నిద్రపోవడం, సాయంత్రం వేళల్లో కునుకు తీయడం మంచిది కాదని అంటున్నారు. సాయంత్రం వేళల్లో కెఫీన్, ఆల్కహాల్ తీసుకోవడం కూడా నిద్రకు భంగం కలిగిస్తుందని చెబుతున్నారు. కాబట్టి నిద్రకు భంగం కలిగించే పనులకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. రోజుకు ఆరు గంటలకు తగ్గకుండా, ఎనిమిది గంటలకు మించకుండా నిద్రపోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెబుతున్నారు.

# 4 శాతం వడ్డీతో ఏకంగా 5 లక్షల లోన్..!

**కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం ద్వారా రైతులు ఇప్పుడు రూ.5 లక్షల వరకు 4 శాతం వడ్డీ రేటుతో రుణం పొందవచ్చు. కార్డు డెబిట్ కార్డులా పనిచేస్తుంది, మెషిన్ ద్వారా లావాదేవీలు చేయవచ్చు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు అందుబాటులో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ పథకం కిసాన్ క్రెడిట్ కార్డ్ కింద ఇప్పుడు రూ.5 లక్షల వరకు రుణం కేవలం 4 శాతం చౌక వడ్డీ రేటుకు అందుబాటులో ఉన్నాయి. ఈ పథకం రైతులకు వ్యవసాయం, పశుపోషణ, ఇతర అవసరాలకు సులభమైన, చౌకైన రుణాలను అందిస్తుంది.**



ప్రభుత్వం 2 శాతం వడ్డీ సబ్సిడీ, 3 శాతం సకాలంలో చెల్లింపు బోనస్‌ను అందిస్తుంది. దీని కారణంగా రైతులు వార్షిక వడ్డీలో 4 శాతం మాత్రమే చెల్లించాలి. ఇది దేశంలోనే అత్యంత చౌకైన వ్యవసాయ రుణం. కాబట్టి అంటే ఏమిటి? ఇది ఎలా పనిచేస్తుంది? రైతులు దాని ప్రయోజనాన్ని ఎలా పొందవచ్చో తెలుసుకుందాం. కిసాన్ క్రెడిట్ కార్డ్ యోజన 1998 లో ప్రారంభించబడింది. రైతులకు వ్యవసాయం, సంబంధిత పనుల కోసం సకాలంలో రుణాలు అందించడం దీని ఉద్దేశ్యం. ఈ కార్డుతో రైతులు వడ్డీ వ్యాపారులతో సంబంధం లేకుండా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేయవచ్చు. అంతేకాదు ఈ కార్డు డెబిట్ కార్డులా కూడా పనిచేస్తుంది, దీనితో రైతులు నుండి డబ్బు తీసుకోవచ్చు లేదా అవసరమైన వస్తువులను కొనుగోలు చేయవచ్చు. ప్రభుత్వ డేటా ప్రకారం.. దేశంలో 7.75 కోట్లకు పైగా యాక్టివ్ ఖాతాలు ఉన్నాయి. 2014లో కింద రూ.4.26 లక్షల కోట్ల విలువైన రుణాలు పంపిణీ చేయగా, డిసెంబర్ 2024 నాటికి ఈ సంఖ్య రూ.10.05 లక్షల కోట్లకు చేరుకుంది. ఈ పథకంపై రైతులకు నమ్మకం పెరిగిందని, దాని అవసరం కూడా పెరిగిందని స్పష్టంగా తెలుస్తుంది.

**ఎంత రుణం లభిస్తుంది?**

కింద రుణ మొత్తం పంట ఖర్చు, భూమి పరిమాణం, బీమా ఖర్చు, పొలాల్లో ఉపయోగించే యంత్రాల నిర్వహణ వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ప్రారంభంలో నిర్ణయించిన రుణ పరిమితి ప్రతి సంవత్సరం 10 శాతం పెరుగుతుంది. ఇది తదుపరి ఐదు సంవత్సరాల వరకు కొనసాగుతుంది. 2025 బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రుణ గరిష్ట పరిమితిని రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచారు. ప్రత్యేకత ఏమిటంటే రూ.2 లక్షల వరకు రుణం పూర్తిగా పూచీకత్తు లేకుండా లభిస్తుంది. అంటే ఏమీ తనఖా పెట్టాల్సిన అవసరం లేదు. కానీ రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణంపై, బ్యాంకు తన పాలసీల ప్రకారం పూచీకత్తు అడగవచ్చు. రుణాన్ని రెండు భాగాలుగా విభజించారు.. స్వల్పకాలిక రుణం, దీర్ఘకాలిక రుణం. స్వల్పకాలిక రుణం విత్తనాలు, ఎరువులు కొనడం వంటి పంటలకు. అయితే టర్మ్ రుణం దీర్ఘకాలిక రుణం, ట్రాక్టర్ కొనడం లేదా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేయడం వంటివి. రెండింటి వడ్డీ నిబంధనలు భిన్నంగా ఉంటాయి. దీనివల్ల రైతులు రుణం తీసుకొని తిరిగి చెల్లించడం సులభం అవుతుంది. బ్యాంకుల ఖాతాలు కూడా శుభ్రంగా ఉంటాయి.

## భారత్‌లో పరుగులు పెట్టనున్న

# బుల్లెట్ రైలు ఇదే..

**భారత్‌లో బుల్లెట్ రైలు రయ్ రయ్ మంటూ పరుగులు పెట్టబోతుందా అంటే.. వచ్చే ఏడాది ఇది నిజం కాబోతుంది అంటుంది కేంద్రం. దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్ ట్రాక్ పనులు ఎక్కడి వరకు వచ్చాయి.. మన దగ్గర ఎటువంటి బుల్లెట్ ట్రైన్స్ వినియోగించబోతున్నారో.. చూద్దాం. వచ్చే ఏడాది భారత్‌లో బుల్లెట్ ట్రైన్ ట్రయల్ రన్ నిర్వహించేలా వాయువేగంతో పనులు చేస్తుంది రైల్వేశాఖ. బుల్లెట్ ట్రైన్ ముంబై అహ్మదాబాద్ కారిడార్ పొడవు 508 కిలోమీటర్లు.**



ఇందులో 310 కిలోమీటర్ల వయాడక్ట్‌ల నిర్మాణం పూర్తయింది. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో కీలకంగా మారిన 21 కిలోమీటర్ల అండర్ వాటర్ టన్నెల్ కూడా పూర్తి చేశారు అధికారులు. దీంతో ఈ ప్రాజెక్టులో మేజర్ మైల్ స్టోన్ సాధించినట్లైంది. ఇక ట్రాక్ నిర్మాణం, ఎలక్ట్రికల్ వర్క్, స్టేషన్స్, బ్రిడ్జిల నిర్మాణం వేగంగా పూర్తి చేస్తున్నారు. 15 రివర్ బ్రిడ్జిల నిర్మాణం ఇప్పటికే పూర్తయిందన్నారు అధికారులు. మరో 4 పూర్తి దశలో ఉన్నాయని తెలిపారు. మొత్తం 12 స్టేషన్లలో 5 కంప్లీట్ అవ్వగా.. మరో మూడు పూర్తి దశకు చేరుకున్నాయి. బాంద్రా కుర్లా కాంప్లెక్స్ దగ్గర నిర్మించే స్టేషన్ ఇంజినీరింగ్ మార్వెల్‌గా చెబుతున్నారు. భూమికి 32మీటర్ల లోతులో ఈ స్టేషన్ నిర్మాణం ఉండబోతుందని అధికారులు చెబుతున్నారు. జపాన్ నుంచి బుల్లెట్ ట్రైన్స్ తీసుకురానుంది భారత్. వ్యూహాత్మక భాగస్వామ్యం కింద జపాన్ భారత్‌కు రెండు షింకన్‌సెన్ రైళ్లయిన సిరీస్‌లను బహుమతిగా ఇవ్వనుంది. ఇవి 2026 ప్రారంభంలో డెలివరీ చేయనున్నట్లు సంస్థ తెలిపింది. తనిఖీ వ్యవస్థలు అమర్చబడి ఉంటాయి. ఇవి ట్రాక్ స్థితి, ఉష్ణోగ్రత, దుమ్ము నిరోధకత లాంటి సమాచారాన్ని నమోదు చేస్తాయి. ఈ డేటాను భవిష్యత్తులో మేక్ ఇన్ ఇండియా కింద రూపొందించే నెక్స్ట్ జనరేషన్ ట్రైన్స్.. 10 సిరీస్ బుల్లెట్ రైళ్ల తయారీలో ఉపయోగిస్తారు. బుల్లెట్ రైలు గంటకు 320 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించనుంది. ఈ 508 కి.మీ. పొడవైన కారిడార్‌లో ముంబై నుండి అహ్మదాబాద్ వరకు ప్రయాణం కేవలం 2 గంటల 7 నిమిషాల్లో పూర్తవుతుంది. ఈ మార్గంలో థానే విరార్, వాపి, సూరత్, వడోదర వంటి నగరాలు సహా 12 స్టేషన్లు ఉంటాయి. ఈ ప్రాజెక్ట్ కోసం 2016లో భారతదేశం-జపాన్ మధ్య ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా ఆరు బుల్లెట్ రైళ్ల కారిడార్ల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుంది.

# పోస్టాఫీసులో అద్భుతమైన స్కీమ్

**రూ.10 వేల పెట్టుబడితో రూ.7 లక్షలు!**

చిన్న పొదుపు పథకాలలో పెట్టుబడి పెట్టడానికి పోస్ట్ ఆఫీస్ పథకాలు చాలా అనుకూలంగా ఉంటాయి. షేర్లు, మ్యూచువల్ ఫండ్లలో ఉన్న రిస్క్ ఫ్యాక్టర్ పోస్ట్ ఆఫీస్ పథకాలలో ఉండదు. వాటిని ప్రభుత్వం నిర్వహిస్తుంది కాబట్టి, డబ్బుకు హామీ ఇస్తుంది. పోస్ట్ ఆఫీస్ నిర్వహిస్తున్న డజన్ల కొద్దీ చిన్న పొదుపు పథకాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం. ఇది బ్యాంకుల్లోని లాంటిది.


**పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం:**



మీరు ప్రతి నెలా ఒక స్థిర మొత్తాన్ని రికరింగ్ డిపాజిట్ ఖాతాలో జమ చేయవచ్చు. పోస్ట్ ఆఫీస్ పథకం 60 నెలల (ఐదు సంవత్సరాలు) కాలపరిమితిని కలిగి ఉంటుంది. మీరు 60 నెలలు చెల్లిస్తే మీరు ఒకేసారి రాబడిని పొందవచ్చు. ప్రస్తుతం వడ్డీ రేటు సంవత్సరానికి 6.7 శాతంగా ఉంది. ప్రభుత్వం ప్రతి త్రైమాసికంలో వడ్డీ రేటును సవరిస్తుంది. ఈ 60 నెలల్లో మీరు ఆర్డీ ఖాతాలో రూ. 6,00,000 పెట్టుబడి పెట్టారు. ఐదు సంవత్సరాలలో మీకు లభించే వడ్డీ ఆదాయం రూ. 1,13,659 అవుతుంది. మీరు మీ పెట్టుబడి మొత్తాన్ని రెట్టింపు చేస్తే, అంటే నెలకు రూ. 20,000 పెట్టుబడి పెడితే, మీ పెట్టుబడి విలువ ఐదు సంవత్సరాలలో రూ. 14,27,315 అవుతుంది. ఈ పథకంలో తెరిచిన ఖాతా ఐదు సంవత్సరాల పాటు మెచ్యూరిటీ చెందుతుంది. ఆ తర్వాత మీరు దానిని మరో ఐదు సంవత్సరాలు పొడిగించవచ్చు. మీరు నెలకు రూ. 10,000 చొప్పున 10 సంవత్సరాల పాటు పెట్టుబడి పెడితే, అది రూ. 17 లక్షలు అవుతుంది. మీరు రూ. 20,000 పెట్టుబడి పెడితే అది రూ.34 లక్షలు అవుతుంది.

నినాదం మార్కెట్

# పసిడి ప్రియులకు ఎగిరి గంతేసే న్యూస్..



కూర్చోవడంతో గోల్డ్ కొనలేని పరిస్థితికి వచ్చింది. కానీ బంగారం ధరలు దిగొస్తున్నాయి. ఇప్పటికే ఈ విషయం వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ స్పష్టం చేసింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పడితే మరింతగా దిగొచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపింది.. మగువలు పసిడి ప్రియులు. పండగలు, ఫంక్షన్లకు ఒంటినిండా బంగారు నగలు ధరించి మురిసిపోతుంటారు. అయితే గత కొంతకాలంగా బంగారం ధరలు కొండెక్కి కూర్చోవడంతో గోల్డ్ కొనలేని పరిస్థితికి వచ్చింది. కానీ బంగారం ధరలు దిగొస్తున్నాయి. ఇప్పటికే ఈ విషయం వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ స్పష్టం చేసింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పడితే మరింతగా దిగొచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఇందుకు శుభశూచకంగా మంగళవారం (జులై 16) బంగారం, వెండి ధరలు కాస్త దిగొచ్చాయి. ఈ రోజు ధరలు ఎలా ఉన్నాయంటే.. మగువలు పసిడి ప్రియులు. ఇప్పటికే ఈ విషయం వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ స్పష్టం చేసింది. భౌగోళిక రాజకీయ రోజు ధరలు ఎలా ఉన్నాయంటే.. 24 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ49 తగ్గడంతో.. రూ.9,928 వద్ద కొనసాగుతుంది. 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ.45 తగ్గింది. ప్రస్తుతం గ్రాము ధర రూ.9,100గా ఉంది. ఇక 18 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ.37 తగ్గి.. రూ.7,446వద్ద కొనసాగుతుంది. బులియన్ మార్కెట్లో మంగళవారం (జులై 16) 24 క్యారెట్ల బంగారం తులం (10 గ్రాములు) రూ.99,280 (రూ.490 తగ్గింది), 22 క్యారెట్ల బంగారం తులం రూ.91,000, 18 క్యారెట్ల బంగారం తులం రూ.74,460 వద్ద ట్రేడ్ అవుతున్నాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర తులం రూ.99,280, 22 క్యారెట్ల బంగారం తులం రూ.91,000, 18 క్యారెట్ల బంగారం తులం రూ.74,460గా ఉంది. ఇక చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర తులం రూ.99,280, 22 క్యారెట్ల బంగారం తులం రూ.91,000, 18 క్యారెట్ల బంగారం తులం రూ.75,000గా ఉంది. గుంటూరులో 24 క్యారెట్ల బంగారం ధర తులం రూ.99,280, 22 క్యారెట్ల బంగారం తులం రూ.91,000, 18 క్యారెట్ల బంగారం తులం రూ.74,460గా ఉంది. మిగతా అన్ని నగరాల్లోనూ దాదాపు ఇవే ధరలు కొనసాగుతున్నాయి. వెండి ధరలు కూడా ఈ రోజు భారీగా తగ్గాయి. కేజీ వెండికి ఏకంగా వెయ్యి రూపాయలు తగ్గింది.

## చెట్లు పెంచడం సామాజిక బాధ్యత

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



**మేడ్చల్ మల్కాజిగిరి, జులై16(నినాదం):** 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఘట్కేసర్ మున్సిపాలిటి ఔషాపూర్ గ్రామంలో బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధిక గుప్తా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక సంఖ్యలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఇంటింటికి ఒక మొక్క నాటి వాటిని సంరక్షిరాలన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్, అనురాగ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు కూడా ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు.

### అప్పాయిపల్లి అంబేద్కర్ యువజన సంఘం

## నూతన కమిటీ ఎన్నిక



**కొడంగల్, జులై, 16 (నినాదం):** కొడంగల్ మండలం అప్పాయిపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకై మంగళవారం సాయంత్రం భూమి పూజ చేశారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా పిల్లి కండ్ల శ్రీనివాస్, అధ్యక్షులుగా కుంటి పకీరప్ప, ఉపాధ్యక్షులు గా(1) పిల్లికండ్ల శివప్రసాద్ (2) పిల్లికండ్ల పకిరప్ప, ప్రధాన కార్యదర్శి: మ్యాథరి సంగప్ప, సహాయ కార్యదర్శులు: అబ్దులప్ప, అజయ్,పి. ప్రకాష్, పి.ఆనంద్, కోశాధికారి: పిల్లికండ్ల నర్సప్ప, సాంస్కృతిక కార్యదర్శి: దొబ్బలి పకీరప్ప, సలహాదారులు:పి.అంజిలప్ప (టీచర్),మ్యాథరి రాములు, పిల్లికండ్ల అమృతప్ప,పిల్లికండ్ల భగవంతు,ఆర్. శ్రీనివాస్, రాములు గండిప్ప, సభ్యులుగా: నరేష్, శేఖర్, రమేష్, శ్రీనివాస్, వెంకటప్ప,అంజిలప్ప, రాములు, పకీరప్ప, లక్ష్మప్ప లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో,అంబేద్కర్ ప్రజాసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, కవి,రచయిత మాసాని వెంకటయ్య, లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు అంటే ఒక జ్ఞానం, ఐక్యమత్యం, స్ఫూర్తి అని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు.

## ప్రోటోకాల్ ఉల్లంఘనపై ఫిర్యాదు



**అల్వాల్, జూలై 16 (నినాదం):** సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి గారిని కలిసి నిన్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ అల్వాల్లో జరిగిన బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన వివాదంపై సైబరాబాద్ కమిషనర్ గారికి కార్పొరేటర్లు నాయకులతో కలిసి వినతి పత్రము అందజేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.అందుకుగాను సైబరాబాద్ సీపీ సానుకూలంగా స్పందిచారని ఎమ్మెల్యే వివరించారు.ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీమతి శాంతి శ్రీనివాసరెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, బద్దం పరశురామ్ రెడ్డి,ఏకే మురుగేష్, లడ్డు నరేందర్ రెడ్డి , అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, హేమంత్ పటేల్, ఢిల్లీ పరమేష్, చిందం శ్రీనివాస్, శివ గౌడ్, మోసిన్, సందీప్, శైలేందర్, దినేష్, సుమన్ గౌడ్, సురేష్, పవన్ , ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎల్లప్పుడూ..

# అండగా ఉంటా

### సిద్దిపేట శాసనసభ్యుడు, మాజీ మంత్రి హరీష్ రావు

### రైతుల సమస్యలను వివరించిన రాష్ట్ర నాయకుడు గోవర్ధన్ రెడ్డి



**జిన్నారం, జూలై 16 (నినాదం):** రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 109 భూములకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సి.జి.ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి బుధవారం మాజీమంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావుని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి వివరించారు. ఈ భూములు గత కొన్ని దశాబ్దాలుగా రైతుల వినియోగంలో ఉన్నప్పటికీ, రెవెన్యూ రికార్డుల్లో సరైన నమోదు లేకపోవడంతో ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ ప్రక్రియలో వారు అన్యాయానికి గురవుతున్నారని గోవర్ధన్ రెడ్డి హరీష్‌రావుకు వివరించారు. ఫలితంగా నష్ట పరిహారం అందక, రైతులు తమ జీవనాధారాలు కోల్పోయే పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై స్పందించిన హరీష్ రావు, సంబంధిత అధికారులతో పూర్తిస్థాయిలో చర్చించి సమస్యకు తగిన పరిష్కారం తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జిన్నారం మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్, నాయకులు చంద్రారెడ్డి, సూర్య నారాయణ, ఆంజనేయులు యాదవ్ పాల్గొన్నారు.

### అరకొర సౌకర్యాలతో

## డబుల్ బెడ్‌రూములు

### లబ్ధిదారుల అవస్థలు

### అమ్మడం, కొనడం నేరంగా పరిగణిస్తాం

### కాప్రా ఎంఆర్ఓ సుచరిత



**మేడ్చల్ మల్కాజిగిరి, జులై16,(నినాదం):** కాప్రా మండలం చర్లపల్లి డివిజన్ డబుల్ బెడ్ రూమ్ వద్ద అరకొర సౌకర్యాలతో సమస్యలు ఎదురొంటున్నామని అధికారులు ప్రజా నాయకులు పట్టించుకోవాలని బస్తి నాయకులు కోరుతున్నారు. అక్కడి పరిస్థితులను పలువురు స్థానిక నాయకులు, సామాజిక కార్యకర్తలు జిల్లా ఉన్నత అధికారులకు గత వారం వినతులు సమర్పించారు. స్పందించిన అధికారులు కాప్రా ఎం ఆర్ ఓ సుచరిత, చర్లపల్లి సిఐ మంగళ వారం డబుల్ బెడ్ రూమ్ బస్తీని సందర్శించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రక్షణ, మంచి నీరు, నిర్వహణ సమస్యలు ఉన్నాయని ఈ సందర్భంగా స్థానిక బస్తి నాయకులు జాహంగీర్ పాషా, అధికారులకు వివరించారు. సమస్యల పరిస్కారానికి చర్యలు తీసుకుంటామని వాటితో పాటు 2 బి హెచ్ కె లబ్ధిదారులు తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు సలహాలు చేశారు.

## కాప్రా డివిజన్‌లో అభివృద్ధి వేగం

### రూ.కోటి 33 లక్షల నిధులు మంజూరు

### మందుముల పరమేశ్వర్‌రెడ్డి, స్వర్ణరాజ్ శివమణి కృషికి ధన్యవాదాలు చెప్పిన స్థానిక నాయకులు



**మేడ్చల్ మల్కాజిగిరి, జులై16,(నినాదం):** కాప్రా డివిజన్ కాలనీల అభివృద్ధి పనుల కోసం కోటి 33 లక్షల నిధులు మంజూరు.. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి చొరవతో ఈ నిధులు మంజూరైనట్టు స్థానిక నాయకులు పేర్కొన్నారు. డివిజన్‌కు భారీగా నిధులు తెచ్చినందుకు కాలనీల నాయకులు వారికి కృతజ్ఞతలు చెప్పారు. కాప్రా డివిజన్‌లోని ఎల్లారెడ్డిగూడ శ్మశానవాటికలో అభివృద్ధి, సౌకర్యాల కల్పనకు రూ.84 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో స్మశాన వాటికలో సమస్యలు తీరిపోనున్నాయి. మరోవైపు డివిజన్‌లో కృష్ణానగర్, ఎల్లారెడ్డిగూడలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సైతం మరో రూ.49.50 లక్షలు మంజూరు అయ్యాయి. ఆయా కాలనీలవాసులకు నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాలను పరమేశ్వర్‌రెడ్డి, స్వర్ణరాజ్ అందచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి. ఉప్పల్ నియోజక వర్గానికి బారి నిధులు ఇస్తున్నారని వారికి నియోజక వర్గం ప్రజల తరపున పరమేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, విఠల్ నాయక్,కాప్రా డివిజన్ అధ్యక్షులు కోబారి నాగశాషు, పూర్ణ యాదవ్, మల్లా రెడ్డి, నాగరాజు,శ్రీధర్ రెడ్డి, సత్తి రెడ్డి, అల్లం మల్లేష్, రాకేష్ యాదవ్,అల్లం లక్ష్మణ్, తండా జ్ఞానేశ్వర్ గౌడ్, మాధురి ధోమధర్ రెడ్డి, వర్ల రామ్ రెడ్డి,కోరమ శ్రీశైలం,అల్లాడి కుమార్ యాదవ్, ధుబాల నర్సింగ్, కావలి బాలయ్య, అశోక్,ఎల్లారెడ్డి గూడ గ్రామ వాసులు,కృష్ణానగర్ కాలనీ సభ్యులు ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చర్లపల్లి డివిజన్ అభివృద్ధిపై సమీక్ష



**నాచారం, జులై 16 (నినాదం) :** డీఈ బాలకృష్ణతో కలిసి జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చర్లపల్లి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై చర్చించారు.


## బొల్లారంలో క్రీడా స్థలప్రాంగణాన్ని స్వాధీనం చేసుకున్న జిల్లా క్రీడాశాఖ



**జిన్నారం, జూలై 16 (నినాదం):** గత కొన్ని సంవత్సరాలనుండి కబ్జాకు గురైన క్రీడా స్థల ప్రాంగణాన్ని కోర్టు ఉత్తర్వుల మేరకు సంగారెడ్డి జిల్లా క్రీడా శాఖ అధికారులు, రెవిన్యూ, మున్సిపల్, పోలీస్ అధికారుల సంయుక్త సహకారంతో బుధవారం స్వాధీనం చేసుకున్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్ 254లో క్రీడా ప్రాంగణం ఏర్పాటు కోసం3వ తేదీ జూలై 2015 లో 4.24 గుంటల స్థలాన్ని కేటాయించి,9 జూన్ 2017లో క్రీడాశాఖ అధికారులు పంచనామా చేసి ఆ స్థలాన్ని క్రీడా ప్రాంగణం కోసం ఏర్పాటు చేశారు.అయితే ఇట్టి స్థలం తమదే అంటూ కొందరు వ్యక్తులు కోర్టుని ఆశ్రయించడంతో, కోర్టు అట్టి స్థలంపై పూర్తి హక్కులు క్రీడాశాఖ కే చెందుతుందని తీర్పు ఇవ్వడంతో బుధవారం ఉదయం క్రీడాశాఖ అధికారులు క్రీడాస్థల ప్రాంగణంలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఈ క్రీడా ప్రాంగణం నిర్మాణం కోసం 2 కోట్ల 65 లక్షల రూపాయలను కేటాయించినట్టు అధికారులు తెలిపారు.ఈ క్రీడా ప్రాంగణానికి మహాత్మా గాంధీ క్రీడా ప్రాంగణం అని నామకరణం చేసినట్లు, అలాగే ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలో మినీ స్టేడియం ఏర్పాటు చేయనున్నట్లు, దీనికి సంబంధించిన పనులు ప్రారంభించనునట్లు క్రీడాశాఖ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడా అధికారి కాశిం బేగ్, సీనియర్ అసిస్టెంట్ అభినవ్ కుమార్, బొల్లారం మున్సిపల్ కమీషనర్ బి. కిషన్, బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, జిన్నారం రెవిన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాశ్ నారాయణ, మున్సిపల్ ఆర్ఓ నరసింహులు, ఎస్ఐ లు దశరథ, కిష్టా రెడ్డి, వార్డు ఆఫీసర్స్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైన్ సమస్యను పరిష్కరించండి

### నెమలి అనిల్ కుమార్



**నాచారం, జులై 16 (నినాదం):** కాప్రా సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్ కి వినతి పత్రం అందించారు. మల్లాపూర్ డివిజన్ లోని భవాని నగర్ కాలనీలో నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా వెలువడిన సమస్యల్లో ప్రధానంగా ఉన్న బాక్స్ డ్రైన్ నిర్మాణం కోసం గత ప్రభుత్వంలో సుమారు 73 లక్షలు మంజూరు అయినట్టు రెండు సంవత్సరాల క్రితం గత ప్రభుత్వ నాయకులు మరియు అధికారుల సమక్షంలో 10-08-2023 రోజున శిలాఫలకం కూడా ఏర్పాటు చేసి బాక్స్ డ్రైన్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించినప్పటి నుండి పని కూడా జరగలేదు అని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి వివరించారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు అతిత్వరలో పనులను ప్రారంభించి బాక్స్ డ్రైన్ సమస్యని పరిష్కరించాలని కోరుతూ నాగేందర్ కి వినతి పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, భవాని నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నిర్మల దేవి, శ్రవణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధిలో మహిళలది కీలకపాత్ర

### మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట

### పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### పటాన్‌చెరులో ఘనంగా ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు

### ముఖ్య అతిథులుగా హాజరైన కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి





**జిన్నారం, జూలై 16 (నినాదం):** గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు సృష్టించి.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా సమైక్య సంఘాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత అందిస్తోందని.. ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 618 మహిళ సమైక్యలకు 58 కోట్ల 24 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు, 4255 మహిళ సమైక్య గ్రూపులకు మంజూరైన 11 పోట్ల ఎనిమిది లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను ఆయా గ్రూపులకు అందజేశారు. వివిధ కారణాలతో మృతి చెందిన ఐదుగురు మహిళా సమైక్య సంఘాల సభ్యురాల కుటుంబాలకు 12 లక్షల 50 వేల రూపాయల విలువైన ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో 7 వేలకు పైగా మహిళా సమైక్య గ్రూపులు పనిచేయడం సంతోషకరమన్నారు. ఒక మహిళ చదువుతోపాటు ఆర్థిక క్రమశిక్షణ, ఆర్థిక స్వాతంత్రం కలిగి ఉంటే ఆ కుటుంబం ఉన్నత స్థాయికి చేరుకుంటుందని.. ఇందుకు మహిళా సమైక్య సంఘాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని తెలిపారు. ఒక్కొక్క రూపాయి పొదుపు చేసుకుంటూ లక్షల రూపాయల రుణ సౌకర్యం పొందుతూ కిరాణా దుకాణం మొదలుకొని పెట్రోల్ బంకులు నడిపే స్థాయికి మహిళా సంఘాలు చేరుకోవడం వారి కృషికి తార్కానమని అన్నారు. ప్రపంచాన్ని మార్చే గొప్ప శక్తి మహిళలకు మాత్రమే ఉందని తన తల్లి ఎప్పుడు చెబుతూ ఉండేదని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. భగవంతుడు సైతం మహిళలకు ప్రణమిల్లాల్సిందేనని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాలు వినియోగం రోజురోజుకీ పెరుగుతోందని.. ప్రతి మహిళా వీటి కట్టడిలో కీలక పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు.

**నిరంతరం శ్రమించే తత్వం కలెక్టర్ ప్రావీణ్యకే సొంతం**

ప్రపంచవ్యాప్తంగా సంచలం సృష్టించిన సిగాచి పరిశ్రమ దుర్ఘటన అంశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చూపించిన ప్రతిభ ప్రతి ఒక్కరి ప్రశంసలు అందుకుందని.. ఇటు ప్రభుత్వానికి అటు బాధితులకు మధ్య సమన్వయం చేసుకుంటూ 15 రోజులపాటు 18 గంటల చొప్పున పని చేస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలిచిందని ఎమ్మెల్యే జిఎంఆర్ కొనియాడారు. మృతుల కుటుంబాలతోపాటు బాధితుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలిచిందని అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజ, డి ఆర్ డి ఏ ల అధికారి వెంకటేశ్వర్లు, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్, ఎంపీడీవోలు, తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్, ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా సమైక్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులు సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**కుత్బుల్లాపూర్, జులై 16 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అర్హులైన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అనుమతి పత్రాలను అందజేశారు. అందులో భాగంగా యం.మహేష్ కు రూ.18,500/-, కోట వెంకటేష్ కు రూ.32,500/-, ఎ.ప్రసాద్ కు రూ.26,000/-, మహమ్మద్ షహనాజ్ బేగం కు రూ.60,000/-, షహీన్ ఫాతిమా కు రూ.49,000/-, కొంగరి ఎల్లేష్ కు రూ.60,000/-ల చెక్కులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం నిరుపేదలకు వరంగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం, ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడమే మన ముఖ్యమంత్రి ప్రధాన లక్ష్యం అన్నారు. అరకులైన పేద మధ్యతరగతి ప్రజలు ముఖ్యమంత్రి సహాయనిధి పథకమును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల పేరున ఒక మొక్క నాటాలి

### గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి





**కుత్బుల్లాపూర్, జూలై 16 (నినాదం):** భూమిపై పెరుగుతున్న తాపాన్ని తగ్గించాలంటే భూమి పైన మొక్కలు నాటి, వాటిని సంరక్షించి వనాల సంఖ్యను పెంచితేనే సాధ్యమవుతుందని గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ షిరిడి హిల్స్ లోని జిహెచ్ఎంసి పార్కులో ఏర్పాటుచేసిన వన సంరక్షణ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ ఇతర అధికారులతో కలిసి డివిజన్ కార్పోరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రేటర్ కమిషనర్ కరన్ తో పాటు గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం కమిషనర్ కరణ్ డివిజన్ కార్పోరేటర్ రావుల శేషగిరి ఇతర ఉన్నతాధికారులు ఒక్కో మొక్కను నాటి వన సంరక్షణ మన సంరక్షణ అంటూ నినాదాలు చేశారు. స్థానిక ఓ ప్రైవేట్ పాఠశాల చెందిన ఎల్ కే జి చదివే చిన్నారులు ఈ కార్యక్రమానికి హాజరుకాగా మేయర్ ఆ చిన్నారుల చేతుల మీదుగా మొక్కలు నాటి, వాటికి నీటిని సహితం పోయించారు. అనంతరం మేయర్ గద్వాల విజయలక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ మానవులంతా సురక్షితంగా, సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలంటే భూమిపై అడవులను పెంపొందించాలని సూచించారు. అడవుల సంఖ్య ఎంత పెరిగితే భూమిపై వాతావరణ కాలుష్యం అంతగా తగ్గి వేడిని ప్రసరించకుండా వనాలు నిరోధిస్తాయని, సమాజంలోని ప్రతి వ్యక్తి, ప్రతి విద్యార్థి సంవత్సరానికి కనీసం ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలని పేర్కొన్నారు. భూమాతను మన తల్లితో సమానంగా ప్రతి వ్యక్తి ప్రేమించాలని భూమి పచ్చదనంగా ఉండాలంటే భూమిపై వృక్ష సంపదను ఆ స్థాయిలో పెంచినప్పుడే అది సాధ్యమవుతుందన్నారు. కావలసిన స్థాయిలో వనాలు పెరిగి, వృక్ష సంపద అభివృద్ధి చెందితే సమస్త మానవాళి మనుగడతో పాటు భూమిపై నివసించే ప్రతి జీవరాశి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించడంతోపాటు కావలసిన నీటిని అందించుటకు పుష్కలంగా వర్షాలు కురుస్తాయని ఆమె వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వన సంరక్షణ మన బాధ్యతగా పేర్కొంటూ ప్రత్యేక కార్యక్రమంగా చేపట్టిందని వన సంరక్షణ, మన సంరక్షణ అనే నినాదం నిజం కావాలంటే ప్రతి వ్యక్తి చిత్తశుద్ధితో పనిచేయాలని, అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని మేయర్ గద్వాల విజయలక్ష్మి అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ ల అధికారులు, సిబ్బందితో పాటు గ్రేటర్ లోని పలువురు అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి ఘన స్వాగతం



**జమ్మికుంట, జూలై 17 (నినాదం) :** వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఎర్రం సతీష్ రెడ్డి. బుధవారం కరీంనగర్ డిసిసి భవన్ లో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు సుంకరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు నాయకులకు సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు పాతకాల అనిల్, రవి తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి : ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**మల్యాల, జులై 16( నినాదం):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని నూక పెల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి నులుగొండ సురేష్, వార్డు సభ్యుడు బినవేణి రమేష్ తో పాటు 30 మంది సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు .ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల, కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు . పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపునిస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి -శ్రీనివాస్ గౌడ్, నాయకులు దారం ఆది రెడ్డి, మ్యాక లక్ష్మణ్, శనిగారపు తిరుపతి, మిలిటరీ శీను, తదితరులు ఉన్నారు.

## బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో
# ఉచిత మెగా వైద్య శిబిరం

*- పొంచి ఉన్న ప్రాణాంతక వ్యాధులు - ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి*

*- కార్తికేయ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ముక్క శరత్, మౌనిక*



**జమ్మికుంట, జులై 17 (నినాదం):** ఆధునిక జీవన పోకడలలో ప్లాస్టిక్ వాడకం, క్రిమిసంహారక మందుల వాడకం పెరిగిపోవడం వల్ల ప్రాణాంతక వ్యాధులైన క్యాన్సర్ గుండె జబ్బులు వస్తున్నాయని జమ్మికుంట కార్తికేయ ఆసుపత్రి వైద్యులు ముక్క శరత్ బాబు ముక్క మౌనికలు ఆందోళన వెలిబుచ్చారు. బుధవారం కోరపల్లి గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో కార్తికేయ ఆసుపత్రి సౌజన్యంతో మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తినే ఆహారం మొత్తం క్రిమిసంహారక మందులతో నిండిపోయి ఉన్నదని ప్రజలు ఈ విషయంలో జాగ్రత్త వహించాలని వారు కోరారు. ప్రజలందరికీ వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లా డుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రకృతి సేద్యంతో పండించిన కూర గాయలను ఎవరికి వారే పండించుకోవాలని బాలవికాస సభ్యులందరికీ ఉచితంగా ఆకుకూరలు, కూరగాయ విత్తనాలు సరఫరా చేశామని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కార్తికేయ ఆసుపత్రి డాక్టర్లు ముక్క మౌనిక శరత్ బాబులు మాట్లాడుతూ, ప్రజలు పొంచి ఉన్న రోగాల బారిన పడకుండా ఉండాలంటే పరిశుభ్రమైన వాతావరణం మన చుట్టూ ఉంచుకునే విధంగా చూసుకోవాలని ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకానికి దూరంగా ఉండాలని చిన్నా రోగమైన వైద్యుల సూచన మేరకు మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్స్ సుమలత శ్రీ కార్తికేయ హాస్పిటల్ స్టాఫ్ అయిత రమేష్, రాము, అలేఖ్య, శృతి కోరపల్లి గ్రామ కార్యదర్శి తారక రామారావు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ దేశానికే రోల్ మోడల్ కావాలి

**దేవుళ్ళు, దేవతల పేర్ల మీద ప్రాజెక్టులు నిర్మించి లక్షల కోట్లు దండుకున్నా కేసిఆర్**

**శాసనమండలి సభ్యులు జిల్లా ఇంచార్జ్ అద్దంకి దయాకర్**



**కరీంనగర్, జులై 16(నినాదం):** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణం సన్నాహక సమావేశం కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సభాధ్యక్షత వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనమండలి సభ్యులు జిల్లా ఇంచార్జ్ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గానికి త్వరలో నియమించే బోయే కార్యవర్గం లోకి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గము నుండి ఒక జిల్లా ఉపాధ్యక్షుడు నియమించాలి జిల్లా మొత్తంగా ఒక ట్రెజరర్ ఉండాలన్నారు. ఒక జిల్లా అధికార ప్రతినిధిని నియమించాలి ప్రతి బ్లాక్ నుండి ఒక ప్రధాన కార్యదర్శిని నియమించాలి అన్నారు.ప్రతి మండలం నుండి ఒక కార్యదర్శిని ఎంపిక చేయాలి పార్టీలో గత మూడు సంవత్సరాల నుండి నిబద్ధతతో పనిచేస్తున్న వారిని కులాల వారీగా గుర్తించి నియామకం చేపట్టాలని కార్యకర్తలు మొక్కవోని దీక్షతో పనిచేస్తే మాకు పదవులు వచ్చినాయి, ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది.రాహుల్ గాంధీ మాకు చెప్పిండు మిమ్మల్ని నాయకుల్ని చేసిన వారిని మర్చిపోకుండా, వారిని నాయకులూ చేసే వరకు విశ్రమించొద్దని అన్నారు. సమన్వయ కర్తలు ఇచ్చిన మీ అందరి జాబితా నా దగ్గరికి చేరింది అందరికీ న్యాయం చేస్తా అన్నారు.గతంలో దేశంలో మెంబర్షిప్ విషయంలో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిన విషయం అందరికి తెలిసిందే తెలంగాణ దేశానికే రోల్ మోడల్ కావాలి ప్రభుత్వ పదవుల్లో, పార్టీ పదవుల్లో నియామకాలు చేపట్టి అందరికీ న్యాయం చేస్తాం.దేవుళ్ళు, దేవతల పేర్ల మీద ప్రాజెక్టులు నిర్మించి లక్షల కోట్లు దండుకున్నారు టిఆర్ఎస్ పార్టీ ఎవడైనా ప్రాజెక్టు మీద కట్టి కిందికి నీరు పారిస్తారు, కానీ కెసిఆర్ దేడు దిమాక్ గాడు కింద ప్రాజెక్టు కట్టి పైకి మీరు పారిస్తా అని చెప్పి మనల్ని కింద మీద చేసిండు అన్నారు.నమ్మిన తెలంగాణను నిండముంచిన కేసీఆర్ను పాతాళలోకి తొక్కింది కాంగ్రెస్ కార్యకర్తలేనాని అమ్మ సోనియమ్మ తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ ఎక్కడుండేటోడు చంద్రబాబు, జగన్ సంక నాకేటోడు,తెలంగాణ సంపద దోచుకుని తన పార్టీ పేరు నుండి తెలంగాణ పదాన్ని తొలగించిన మూర్ఖుడు కేసీఆర్ అన్నారు. ఆంధ్రకు పోయి రోజా ఇంట్లో రొయ్యల పులుసు తిన్న కేసీఆర్ రాయలసీమను రతనాలసీమ చేస్తా అన్న కేసీఆర్, ఇయాల తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుతా అని అంటుండని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ నాయిని రాజేందర్ రెడ్డి, శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,రుద్ర సంతోష్, సత్తు మల్లేశం, రహమతు హుస్సేన్, వైద్యుల అంజన్ కుమార్, వెలిచాలా రాజేందర్రావు, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఒడితల ప్రణవ్, ఊట్కూరు నరేందర్ రెడ్డి,కటకం మృత్యుంజయం,ఆరేపల్లి మోహన్, కోదూరి సత్యనారాయణ గౌడ్,బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఎం డి తాజ్,కర్ర సత్య ప్రసన్న రెడ్డి, ముత్యం శంకర్, కొరివి అరుణ్ కుమార్, బానోతు స్రావన్ నాయక్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు
# ఘన స్వాగతం పలికిన వోడితల ప్రణవ్

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి**

**నాయకులకు సూచించిన జిల్లా స్థానిక సంస్థల ఇన్చార్జి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**



**జమ్మికుంట, జూలై 17 (నినాదం)** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణ సన్నాహక సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా సంస్థాగత ఎన్నికల ఇన్చార్జిగా నియమించబడ్డ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి కరీంనగర్ కు వచ్చిన సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్. అనంతరం కరీంనగర్ పట్టణంలోని ఇందిరా భవన్ డీసీసీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మానకొండూరు శాసనసభ్యులు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సన్నాహక సమావేశ కార్యక్రమంలో అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటేనే రాబోయే రోజుల్లో స్థానిక నేతలకు భవిష్యత్తు ఉంటుందని ప్రతి కార్యకర్త ఒక సైనికుడి వలె కష్టపడి పని చేయాలని వారికి నాయకులు అండగా ఉండాలని సూచించారు. అంతర్గత విభేదాలతో పార్టీకి నష్టం జరిగిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా వారు తెలిపారు. పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ఉందని అందరి సమిష్టి కృషితోనే ఈ సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. అనంతరం పార్టీ బలోపేతానికి తీసుకురావాల్సిన చర్యలపై సూచనలు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి నాయకులు దొంత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘ భవన నిర్మాణానికి
# నిధులు మంజూరు చేయాలి

***కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి మున్నూరు కాపు సంఘ సభ్యులవినతి***



**కరీంనగర్, జులై 16(నినాదం):** బద్దిపల్లి మున్నూరు కాపు సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి 10 లక్షల ఆర్థిక సహకారం అందించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ బద్దిపల్లి గ్రామ మున్నూరు కాపు సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి అవసరమైన 10 లక్షల రూపాయలు తన పార్లమెంట్ సభ్యుడి నిధుల నుండి ఆర్థిక సహాయం అందజేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ప్రకటించారు నేడు కేంద్ర మంత్రివర్యులను కలిసిన బద్దిపల్లి మున్నూరు కాపు సంఘ నాయకులు వారి గ్రామ సమస్యల గురించి చర్చించారు ఈ సందర్భంగా సంఘ భవన నిర్మాణానికి నిధులను ప్రకటించిన మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలియజేసి వారిని ఘనంగా సన్మానించారు ఇట్టి సమావేశంలో డాక్టర్ మంగళారపు సునీల్, రాచమల్ల కరుణాకర్, రాచమల్ల సత్యనారాయణ, పోర్తి మల్లారెడ్డి, పోర్తి అనిల్, రాచమల్ల సంజీవ్, కోల ప్రభాకర్, పేరుక శ్రీకాంత్ పాల్గొన్నారు.

# అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ క్లబ్

**చల్లూరు జడ్పీహెచ్ఎస్ ఆదర్శనీయం**

**బుధవారం బోధనలో**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**జమ్మికుంట, జూలై 17 (నినాదం)** విభిన్న రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదర్శనీయమని, ఆంగ్లంలో పట్టు సాధించేందుకు ఇక్కడ ప్రారంభించిన ఇంగ్లీష్ క్లబ్ ను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. వీణవంక మండలం చల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "బుధవారం బోధన" కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, పెయింటింగ్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. అనంతరం " బుధవారం బోధన" కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లోనూ తీర్చిదిద్దేందుకు చల్లూరు పాఠశాల ఉపాధ్యాయ బృందం తీసుకున్న చర్యలను అభినందించారు. ఇక్కడి విద్యార్థి ప్రపంచ వేదిక టెడ్ హెడ్ కార్యక్రమానికి ఎంపికవడం పట్ల అభినందించారు. వినూత్న రీతిలో జడ్పీహెచ్ఎస్ చల్లూరు పేరుతో వార్త ఛానల్ ప్రారంభించడాన్ని అభినందించారు. ఇలాంటి వినూత్న ఆలోచనలను ప్రతి పాఠశాలకు చేరవేయాలని, అన్ని పాఠశాలల్లోనూ ఇలాంటి విధానాలు అమలు చేయాలని అన్నారు. బుధవారం బోధన కార్యక్రమం అన్ని పాఠశాలల్లోనూ అమలు చేస్తున్నామని, ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాఠాలను ఉపాధ్యాయుల సమక్షంలో మరింతగా నేర్చుకోవచ్చని తెలిపారు. చల్లూరు పాఠశాలలో ఇంగ్లీష్ క్లబ్ ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థిని ఆంగ్ల విద్యలో పట్టు సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారని, జిల్లా వ్యాప్తంగా ఇంగ్లీష్ క్లబ్ లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. చల్లూరు విద్యార్థులు రూపొందించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పెయింటింగ్స్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, ఈ ఎగ్జిబిషన్ ను తల్లిదండ్రులకు కూడా చూపించాలని అన్నారు. విద్యాశాఖ వివిధ కార్యక్రమాలపై విద్యా వాహిని యూట్యూబ్ ఛానల్ ని ఏర్పాటు చేశా మని, ఈ ఛానల్ లో ప్రభుత్వ పాఠశాల కార్యక్రమాలు వీక్షించవచ్చని తెలిపారు. విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపిస్తూ వాటిపై రివ్యూ రాయించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభారాణి తహసిల్దార్ రజిత ఎంపీడీవో శ్రీధర్ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్ చారి పాల్గొన్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలన ...**

వీణవంక మండలం చల్లూరులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. లబ్ధిదారు ఐలవేణి స్వరూప కుటుంబ సభ్యులతో మాట్లాడి నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలని నిర్మాణం దశను బట్టి వెంట వెంటనే ప్రభుత్వం నుండి సొమ్ము చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రజిత, ఎంపీడీవో శ్రీధర్ ఉన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రాలను
# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి



**జమ్మికుంట, జులై 17 (నినాదం):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ,పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సన జవేరియా తో కలిసి జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కొత్తగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. అలాగే జమ్మికుంట పట్టణంలో గల ఆరోగ్య ఉపకేంద్రం1, ఆరోగ్య ఉప కేంద్రం2,కొత్తపల్లి ఆరోగ్య ఉప కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టర్ ను రికార్డులను పరిశీలించడం జరిగింది. తనిఖీ లో భాగంగా ఆరోగ్యశాఖ సిబ్బందికి పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు. ఎన్ సి డి క్లినిక్స్ ను పగడ్బందీగా నిర్వహించాలి అందులో ఎన్ సి డి పరీక్షలు హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలని టీబి వ్యాధి నిర్ధారణ కొరకు ఏ సి ఎఫ్ క్యాంపులు లు పెట్టి, శాంపిల్స్ సేకరించాలని తెలిపారు. అవసరం అనుకున్న వారికి ఎక్సరే తీయించాలని ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం శుక్ర వారం తప్పనిసరిగా నిర్వహించాలని అందులో మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని మహిళలందరూ పాల్గొనేలా చూడాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శుక్రవారం సభ లో మహిళలందరూ పాల్గొనేలా ప్రోత్సహించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల మీద తీసుకోవాల్సిన జాగ్రత్తలు మీద డ్రైడే మీద ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. .సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అభ కార్డ్స్ ను ఇంప్రూవ్ చేయాలని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకునేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సనా జవేరియా, డిపిఓ స్వామి, డాక్టర్ చందన, డాక్టర్ మహోన్నత పటేల్, డాక్టర్ ఫరహానుఉద్దీన్, డాక్టర్ సంధ్య, హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అత్యున్నత విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన అల్ఫోర్స్ విద్యార్థులు



**కరీంనగర్, జులై 15 (నినాదం):** భారతదేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ 2022,23 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులను ఘనంగా సన్మానించిన విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి చక్కటి ప్రణాళికలు నిరంతర పర్యవేక్షణతో విద్యను అందించడం ద్వారా ఘన విజయాలను చాలా సులభంగా నమోదు చేయవచ్చని విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించగలుగుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో 2022 -23 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు భారతదేశంలోని అత్యున్నత విద్యాసంస్థల్లో సీట్లు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల ప్రారంభం నాటి నుండి విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి ఐఐటీలో నీట్ లో అత్యంత అనుభవజ్ఞులైన నిపుణులైన ఉపాధ్యాయులచే చక్కటి ఫౌండేషన్ ఇవ్వడం జరుగుతుందని. ఆ ఫౌండేషన్ ఫలితంగానే నేడు ప్రతిష్టాత్మక విద్యా సంస్థలైన ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ఐటి, ఎన్ఎఫ్ఐటి, ఎయిమ్స్ లలో సీట్లు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. సుమారు 35 మంది విద్యార్థులకు ఐఐటిలలో, ఎన్ఐటిలలో, ఐఐఐటి లలో సీట్లు సాధించారని, ఒక విద్యార్థికి హైదరాబాద్ ఎయిమ్స్ లో నలుగురు విద్యార్థులకు ప్రతిష్టాత్మక మెడికల్ కళాశాలల్లో సీట్లు రాబోతున్నాయని హర్షం వ్యక్తం చేశారు..ప్రణాళికబద్ధమైన విద్య ద్వారా విజయం సాధ్యమైనదని యజమానం వారు అందించే తోడ్పాటు, వారు చేసే కృషి చాలా మార్గదర్శకమని విద్యార్థులు, తల్లిదండ్రులు యజమాన్యాన్ని ప్రశంసించారు. ఐఐటీలో సీట్లు సాధించిన విద్యార్థుల వివరాలు. ఎన్.అనిరుద్ సాయి, జె. వామిక, ఐఐటి హైదరాబాద్, వి సంజితారెడ్డి, కే.వీరేంద్ర ప్రసాద్, డి.త్రిదం సాయి ఐఐటి ఖరగ్పూర్, యు.హాసిని ఐఐటి ధన్బాద్, జి.ప్రభంజన్ రెడ్డి ఐఐటి ఇండోర్ తదితరులు మెడికల్ విభాగంలో వి.శశాంక్ రెడ్డి ఎయిమ్స్, హైదరాబాద్ తదితరులు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు చాలా ఆలోచింపచేసాయి వారి పిల్లలకు అత్యుత్తమ విద్య ద్వారా ప్రతిష్టాత్మక విజయాన్ని సాధింపచేసిన విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డిని తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన
# యూత్ కాంగ్రెస్ నేత నాగరాజు

**50 కిలోల బియ్యం అందజేత**



**జమ్మికుంట, జూలై 17 (నినాదం)** జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన పర్లపల్లి భద్రయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా బుధవారం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాచనపల్లి గ్రామంలోని మృతుడు పర్లపల్లి భద్రయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేసి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుడి భార్య భాగ్య, కూతురు రవళిలను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. భద్రయ్య మృతి వారి కుటుంబానికి తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ఆశీర్వాదం ఎల్లవేళలా వారి కుటుంబానికి ఉండాలని కోరారు. ఆయన వెంట హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి సందీప్, నాగులపల్లి మహేందర్, ఎడ్ల వెంకటేష్, మాద్దుల వివేక్ తదితరులు ఉన్నారు

# పారిశుధ్య పనులను మరింత మెరుగుపరచాలి



**కరీంనగర్, జులై 16(నినాదం)** నగరం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కళాభారతి లో పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో నమస్తే డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ పారిశుధ్య విభాగం కు చెందిన స్వచ్ఛ ఆటో, ట్రాక్టర్ కార్మికులకు, డ్రైన్ క్లీనర్లకు, ఆప్రాన్స్, గంబూట్స్, గ్లౌజ్ లు, హెల్మెట్లు, మాస్కులతో కూడిన రక్షణ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం పారిశుధ్య విభాగం సానిటేషన్ ఇన్ స్పెక్టర్లు, జవానులకు సలహాలు సూచనలు చేసి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, నగర వ్యాప్తంగా పారిశుధ్య పనులను ఇంకా మెరుగు పరుచాలన్నారు. రోడ్లు పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చెత్త కనబడకుండ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోడ్ల పై ఎక్కడ గార్బెజ్ కనబడిన ఎస్సె, జవానులే బాధ్యత వహించాలన్నారు. గార్బెజ్ పాయిట్లను కూడ పరిశుభ్రంగా ఉంచాలని... ఎక్కడ చెత్త కనబడిన సంబంధిత జవాను, ఇన్ స్పెక్టర్లు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధుల్లో జవానులు, ఎస్సెలు నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీస్కుంటామని అన్నారు. ప్రతి స్వచ్ఛ ఆటో ఎవరి డివిజన్ లో వారు హౌజ్ టూ హౌజ్ తిరిగి డ్రై పేస్టు, వెట్ వేస్టు వేరు వేరుగా సేకరించాలన్నారు. సేకరించిన చెత్తను తప్పకుండ డీఆర్ సీసీ సెంటర్లకు తరలించాలన్నారు. నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన డీఆర్ సీసీ లకు స్వచ్ఛ ఆటోలు తప్పక వెళ్లాలని అన్నారు. డీఆర్ సీసీ కి వెళ్లిన తర్వాతే మిగిలిన చెత్తను డంపు యార్డుకు తరలించాలన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛ ఆటో వెళ్లేలా జవానులు మానిటరింగ్ చేయాలన్నారు. రోడ్లు, పరిసరాల్లో ఎవరు చెత్త వేసిన జరిమానాలు వేయాలని అన్నారు. నగరంలోని జంక్షన్ లలో ఫ్లేక్సీలు ఉంటే పారిశుధ్య కార్మికులు కూడ తొలగించాలని ఆదేశించారు. హౌజ్ నెంబర్ ప్రకారం ఇచ్చిన పెండింగ్ ట్రేడ్ లైసెన్స్ ను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వేగవంతం గా 9 వేల ట్రేడ్ లైసెన్స్ కట్టించేలా సానిటేషన్ ఇన్ స్పెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నివారించాలని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. నగరంలో ఎక్కడ చాంబర్లు ఉన్న క్లీనింగ్ చేయాలన్నారు. చాంబర్లలో ప్లాస్టిక్ కవర్లు చెత్త ఇరుకున్న దాన్ని తొలగించేలా చూడాలని అన్నారు. పారిశుధ్య కార్మికులు తప్పకుండ ఇచ్చిన ఆప్రాన్లు, బూట్లు, గ్లౌజ్ లు, మాస్కులు దరించి పని చేయాలని ఆదేశించారు. వర్షకాలం కాబట్టి మీ మీ ప్రాంతాల్లో ఎక్కడైన నీరు నిలిచే ప్రాంతాలు ఉంటే వాటిని తొలగించేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. సీజనల్ వ్యాదుల రాకుండ చేపట్టాల్సిన చర్యలు చేపట్టాలని కోరారు. నీటి గుంటలను తొలగించడం తోపాటు ఓపెన్ ఖాళీ స్థలాల్లో చెత్తను శుభ్రపరచాలని అన్నారు. కరీంనగర్ నగరం మొత్తం నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూడటమే పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది భాధ్యత అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ వేణు మాధవ్, వెటర్నరీ అధికారి దుర్గాప్రసాద్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్లు స్వామీ, రమేష్, ఎస్సైలు, జవానులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దాం

**18న సాగర్ నీటి విడుదల**

**శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ జూలై 16 ( నినాదం) :** మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు అందరం కలిసి కృషి చేద్దాం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి, డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ జే శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు కింద నాన్ కొనుకున్న రైతులు రైతులు నారుమల్లు ఎండిపోతున్నాయని వాటిని దక్కించుకునేందుకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో తడకమల్ల వరకు ఈనెల 18 నుండి నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయనతెలిపారు.మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ శుభ్రపరచడం, విద్యుత్, రోడ్డు తదితర సమస్యల పరిష్కారం కోసం స్పెషల్ డ్రైవ్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు ఐదు వార్డుల చొప్పున ఆయా వార్డులలో వర్షాకాలంలో ఎలాంటి సమస్యలు ప్రజలకు రాకుండా ముందస్తుగా డ్రైనేజీలను క్లీన్ చేయించడంతోపాటు విద్యుత్ సమస్య రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్యలు చేపట్టనున్నారని తెలిపారు. . వార్డులలో చెత్తకుప్పలు ఎక్కడ బడితే అక్కడ వేయకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తారని తెలియజేశారు. స్పెషల్ డ్రైవ్ తదుపరి చెత్తకుప్పలు ఎవరైనా రోడ్లపై వేసినట్లయితే మున్సిపల్ నిబంధనలకు అనుగుణంగా జరిమానా విధిస్తారని ఆయన తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కూరగాయల మార్కెట్ వద్ద ఎన్నో సంవత్సరాల నుండి ఉన్న ట్రాన్స్ ఫారంల సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు భాగస్వామై పెద్ద ఎత్తున మొక్కలు నాటి పెంచే బాధ్యతలను తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు 3500 మంజూరు కాగా ఇప్పటివరకు 2000 ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఇతర నిర్మాణ పనులకు ఇసుక కొరత నివారించేందుకుగాను, ఇసుక సౌలభ్యం కోసం.. "సాండ్ బజార్" ఏర్పాటు చేయడం జరిగిందని లబ్దిదారులు ఈ అవకాశాన్ని సదినియోగం చేసుకోవాలన్నారు. . రేషన్ కార్డులు లేని అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. , వారందరికి రేషన్ అందించేందుకు ప్రస్తుతం ఉన్న రేషన్ షాపులకు అదనంగా అవసరమున్న రేషన్ షాపులను కొత్తగా ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులకు చెందిన ఏ సమస్య ఉన్న ఏ సమయంలో అయినా తన దృష్టికి తీసుకుని వచ్చినట్లయితే ఆయా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఇకనుంచి ప్రతి బుధవారం, శుక్రవారం సమస్యలను వినతి పత్రాలు స్వీకరించేందుకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టనున్నట్లు ప్రకటించారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల ఏ శాఖ సంబంధించిన సమస్య ఉన్నా నేరుగా వచ్చి వినతుల రూపంలో దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అందుబాటులో ఉంటి అభివృద్ధి చేస్తానని అందరూ సహకరించాలని కోరారు ప్రజాసేవ లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారు సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెం పాటి ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా 18 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. రకరకాల భూ సమస్యలపై రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్నారని, ప్రతి దరఖాస్తును పూర్తిస్థాయిలో విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మిర్యాలగూడ పట్టణంలో రాజీవ్ చౌక్ నుంచి ఈదుల గూడా వరకు జాతీయ రహదారి పనిలో భాగంగా ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు 50 కోట్ల రూపాయలు మంజూరు కాగా ఇప్పటివరకు 23 కోట్ల రూపాయలు నిర్వాసితులకు అందించడం జరిగింది అన్నారు. మిర్యాలగూడ సబ్ డివిజనల్ నియోజకవర్గ పరిధిలో లోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో కళాశాలలో వర్షాకాలంలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. వంటగదిలను పరిశీలించడంతోపాటు ప్రతిరోజు భోజన సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణకు కృషి.. ల్యాండ్ సెటిల్మెంట్ వ్యవహరిస్తే కఠిన చర్యలుడి.ఎస్.పి రాజశేఖర్ రాజు మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు విశేష్టస్తున్నామని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు అన్నారు. గంజాయి విక్రయించిన సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు మిర్యాలగూడ పట్టణంలో రాత్రి 10 గంటల తర్వాత అనవసరంగా రోడ్లపై తిరగరాదన్నారు. ఎవరైనా అవసరం ఉండి రాత్రి 10 గంటల తదుపరి రోడ్లపై వచ్చినట్లయితే ఏదైనా ఐడి కార్డు తప్పనిసరిగా ఉండాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాలలో ల్యాండ్ సెటిల్మెంట్ వివరిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మిర్యాలగూడ అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు నిఘా ఏర్పాటు చేస్తున్నామని, అన్ని కెమెరాల తో పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమావేశంలోమున్సిపల్ కమిషనర్ జే శ్రీనివాస్ విద్యుత్, ఆర్ అండ్ బి అధికారులు తదితరులున్నారు.

## కనకదుర్గ అమ్మవారికి శాఖంబరి అలంకరణ మహోత్సవం



**మిర్యాలగూడ జూలై 16 (నినాదం):** ఆషాడమాసాన్ని పురస్కరించుకొని పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ మహాలక్ష్మి మహేశ్వరస్వామి త్రికోణ స్వరూపిణి కనకదుర్గ అమ్మవారికి శాఖంబరి అలంకరణ మహోత్సవమును ఈ నెల 18 వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తిరుగరు భార్గవ్ తెలిపారు.ఆషాఢ మాస నాల్గవ శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి వివిధ రకాలైనటువంటి కూరగాయలను సమర్పించి అమ్మవారి కృపకుపాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.కూరగాయలు ఇవ్వదలచిన భక్తులు గురువారం సాయంత్రం వరకు దేవాలయంలో అందించాలని అదేవిధంగా కూరగాయలను మాలలుగా చేయు కార్యక్రమం కూడా గురువారం సాయంత్రం నుండి ప్రారంభం అవుతుందని ఇట్టిసేవలో భక్తులు పాల్గొనగలరని కోరారు.

## కుంట్లం గ్రామ సమస్యలపై సబ్ కలెక్టర్ సమావేశం



**మహాదేవపూర్ జులై 16, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కుంట్లం గ్రామ సమస్యలపై కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ బుధవారం గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల విషయంలో, గోదావరి ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు ముంపునకు గురవుతున్నందున ప్రత్యామ్నాయ స్థలం చూపించాలని సీఎంఓ ప్రజా దర్బార్ నందు గ్రామ ప్రజలు ఆర్జీ పెట్టడంతో ఈ సమావేశం నిర్వహించారు. వెంటనే సబ్ కలెక్టర్ ఇరిగేషన్ అధికారులతో చర్చించి శాఖ అధికారులు సమగ్ర పరిశీలన చేసి పూర్తి నివేదిక సమర్పించిన తర్వాత జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తానని గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

**కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్**



**మహదేవపూర్ జూలై 16, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను బుధవారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యాబోధన, హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ గురించి ఉపాధ్యాయులను అడిగి పరిశీలించారు.విద్యార్థులకు మెను ప్రకారం భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. పాఠశాల వద్దకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ఏవైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చని వారికి సూచించారు. ఆయన వెంట మహాదేవపూర్ డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ పాల్గొన్నారు.

## నల్లగొండ తహసీల్దార్ కార్యాలయాన్ని అర్బన్, రూరల్‌గా విభజించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున**



**నల్లగొండ ప్రతినిధి జూలై 16(నినాదం):** హెూండా తాసిల్దార్ కార్యాలయాన్ని నల్లగొండ అర్బన్ మరియు రూరల్ ప్రాంతాలలో విభజించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. బుధవారం దొడ్డి కొమరయ్య భవనంలో సిపిఎం నల్లగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ, లక్షన్నర మందికి పైగా జనాభా ఉన్న నల్లగొండ మండలంలో వీఆర్వో, వీఆర్ఏల వ్యవస్థ లేకపోవడంతో కులం, ఆదాయం, జనన మరణ పత్రాలు, భూమి సమస్యల పరిష్కారానికి ప్రజలు రోజూ గంటల తరబడి క్యూలలో నిలబడి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఎన్నికల సమయంలో పాలకులు ఇచ్చే వాగ్దానాలు అమలవడం లేదని విమర్శించిన ఆయన, వెంటనే అర్బన్ మరియు రూరల్ మండలాలుగా విభజించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నల్లగొండ ఎమ్మెల్యే , మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపనలకే పరిమితం కాకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కార్యదర్శి నలుపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, జిల్లా అంజయ్య, బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయండి



**నర్సంపేట, జులై 16(నినాదం):** ఈ నెల 19న ఇల్లందులో అరునోదయ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని రాష్ట్ర నాయకులు ఇట్టబోయిన రవి, గుర్రం అజయ్ లు ఆరోపించారు.నర్సంపేట పట్టణం లోని న్యూ డెమోక్రసీ కార్యాలయం లో సదస్సు కరపత్రాలను బుధవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రవి, అజయ్ మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న మతోన్మాద బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పాలనలో ప్రజల మౌలిక సమస్యలు పక్కనపెట్టి కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు ప్రజా సంపాదన దోచిపెట్టె ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకొస్తున్నదన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతీస్తూ, విభజించు పాలించు అనే నీతిని బిజెపి అవలంబిస్తుందన్నారు. కలిసి ఉన్న ప్రజల మధ్య కులమతాలకు పేరుతో వైశామ్యాలు సృష్టిస్తూ దేశంలోని దళిత, మైనార్టీలపై దాదులు చేసిందని, ఫాసిస్ట్ పాలన కొనసాగిస్తుందన్నారు.ఇందులో భాగంగానే అడవి ప్రాంతంలో పోలీసు మిలిటరీ బలగాలతో నింపి అడవిలో నివసిస్తున్న ఆదివాసులను హింసించి చంపుతున్నారని,ప్రశ్నించే మేధావులను జైల్లో నిర్బంధిస్తున్నారని, కళాకారులుగా దీనిని వ్యతిరేకించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత రాజ్యాంగంలోనే హక్కుల కోసం నిర్వహించే ఉద్యమానికి ప్రజలంతా ఆసరాగా నిలవాలని,జులై 19న ఇల్లందులో జరుగు రాష్ట్రస్థాయి అరుణోదయ సదస్సును జయప్రదం చేయాలని రవి, అజయ్ పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో రవితేజ, ఉషాకిరణ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అండ..

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రేవంత్ రెడ్డి లక్ష్యం**

**దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**





**వనపర్తి ప్రతినిధి, జూలై 16 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని, అందుకు అనుగుణంగా మహిళలు వ్యాపారాలు చేసుకునేందుకు వడ్డీ లేని రుణాలు అందించి ప్రోత్సహిస్తున్నట్లు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజక వర్గంలోని రెండు మండలాలు మదనాపూర్, కొత్తకోట కు సంబంధించి రాయల్ ఫంక్షన్ హాల్లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే కుటుంబాలు బాగుపడతాయనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసేందుకు ప్రభుత్వం వీలు కల్పించి రూ.6500 కోట్లు ఆర్టీసీ యాజమాన్యానికి చెల్లించిందన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో 43 వేల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందిస్తుందన్నారు. ఇందుకు రూ.1.26 కోట్లు విద్యుత్ శాఖకు చెల్లించడం జరిగిందని, రూ.500 కే సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రజలు సన్న బియ్యం కొనుక్కోలేక లావు బియ్యం తినలేక ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం చౌకధర దుకాణాల ద్వారా ప్రజలకు తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేస్తుందన్నారు. రైతు భరోసా ద్వారా రైతులకు వ్యవసాయ సాగుకు పెట్టుబడి సాయం కింద రైతులందరికీ రైతు భరోసా ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. విద్యా, వైద్యానికి బలోపేతం చేసేందుకు నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మించడం జరుగుతుందని, రూ.200 కోట్ల వ్యవయతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్కూల్ యూనిఫారంలు మహిళా సంఘాల ద్వారానే కుట్టించడం జరిగిందన్నారు. తాను న్యాయవాద వృత్తిని వదిలేసి ప్రజా సేవలో నిమగ్నమయ్యానని.. దేవరకద్రలో రూ.2000 కోట్ల వ్యయంతో బ్రహ్మోస్ క్షిపణుల కర్మాగారం ఏర్పాటు, అడ్డాకుల వద్ద డ్రై పోర్ట్ ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఏ కుటుంబంలో అయితే మహిళా ఆర్థికంగా బలోపేతంగా ఉంటుందో ఆ కుటుంబం ఆర్థికంగా బాగుంటుందన్నారు. కుటుంబంలో మహిళ విద్యావంతురాలు అయితే కుటుంబం మొత్తం విద్యావంతులుగా ఉంటారని, అందుకే ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబనకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసిందన్నారు. జిల్లాకు రూ.15.5 కోట్ల వడ్డీని తిరిగి మహిళా సంఘాల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. దేవరకద్రలోని రెండు మండలాలకు కలిపి రూ.3.44 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే జిల్లాలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా మహిళా సమాఖ్యలకు, మండల మహిళా సమాఖ్యలకు స్వంత భవనాలు ఉండేందుకు వనపర్తి లో రూ.5 కోట్ల వ్యయంతో మహిళా సమాఖ్య భవనం నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు 50 వేల ఏకరూప దుస్తులను మహిళా సంఘ సభ్యుల ద్వారానే కుట్టించడం జరిగిందన్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, మహిళలు తమకిష్టమైన రంగాల్లో వ్యాపారం చేసుకోడానికి ముందుకు వస్తే ప్రభుత్వం బ్యాంకు రుణాలు ఇప్పించి ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పి.డి.డీఆర్డిఒ ఉమా దేవి వనపర్తి జిల్లాలో మహిళా సాధికారితకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. మహిళా సంఘాలలో ఉన్న సభ్యులకు ఇకనుండి ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షల బీమా ఇవ్వడం జరుగుతుందన్నారు. వారికి లోన్ భీమా సైతం కల్పించడం జరిగిందని, లోన్ తీసుకున్న మహిళా చనిపోతే లోన్ మాఫీ అవుతుందన్నారు. అనంతరం మండల సమాఖ్య నుంచి 5 మంది ఉత్తమ మహిళా సంఘాల సభ్యులకు సన్మానం చేశారు. 2025-26 సంవత్సరానికి వడ్డీ లేని బ్యాంకు రుణాలు రూ.8.30 కోట్ల చెక్కును మహిళా సంఘాలకు ఇచ్చారు. మండల మహిళా సంఘాలకు ప్రమాద బీమా, లోన్ భీమా చెక్కు రూ.2.38 లక్షల చెక్కును, కొత్తకోట మున్సిపాలిటీకి సంబంధించి రూ. 65,29,903 చెక్కును అందజేశారు. ఆర్టీసీ బస్సు నుండి వచ్చిన అద్దె రూ.1,38,936 చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, మాదాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ ప్రశాంత్, మార్కెట్ యార్డు డైరెక్టర్ పావని, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మండల సమాఖ్య అధ్యక్షులు చెన్నమ్మ, జయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేటిమొక్కలే భవిష్యత్ తరాలకు కల్పతరువులు

**భవిష్యత్ తరాల కోసమే వనమహోత్సవం**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**భూపాలపల్లి జూలై 16 (నినాదం):** నేడు మనం నాటుతున్న మొక్కలే రేపటి భవిష్యత్తు తరాలకు కల్పతరులుగా మారుతాయని, భవిష్యత్తు తరాల సంక్షేమమే వన మహోత్సవ కార్యక్రమ లక్ష్యమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించగా, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా పోలీసులు ముందుండాలని, అన్ని పోలీసు స్టేషన్లలో పెద్దఎత్తున మొక్కలు నాటాలని ఆదేశించారు. అలాగే సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఎస్పీ పేర్కొన్నారు. ప్రకృతికి అందం మొక్కలేననీ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ ఏ. నరేష్ కుమార్, వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ సాధించిన పేద విద్యార్థులకు ఆర్థికసాయం

**దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు**



**కోదాడ,జూలై 16(నినాదం):** ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆర్థిక సహకారం అందించి అండగా ఉంటుందని సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో 10 ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి బాసర ట్రిపుల్ ఐటీ కాలేజీలో సీటు సాధించిన విద్యార్థులు పొట్ల వర్షిత, షేక్ ఆషీఫా లను అభినందించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. కేవలం విద్య ద్వారానే పేదరికం జయించి సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకుంటామన్నారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న కళలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బానోతు సుశీల బాయి, పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సాదినేని అప్పారావు, మల్లెల పుల్లయ్య, సాతులూరి హనుమంతరావు, వేమూరి విద్యాసాగర్, రావెళ్ల కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, ముత్తవరపు రామారావు, ఉపాధ్యాయులు పుణ్యవతి, మంగమ్మ, స్వరూప, వరలక్ష్మి, శ్రీదేవి, యామిని,నీరజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి



**కమలాపూర్, జులై 16 (నినాదం):** విద్యార్థులు కష్టపడి చదివేకంటే ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు పొందవచ్చని ప్రముఖ సైకాలజిస్ట్ ఏ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రలో గల ఆదర్శ పాఠశాలలో 21వ శతాబ్దపు నైపుణ్యాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి సైకాలజిస్ట్ శ్రీనివాస్ మాట్లాడుతూ జీవిత సమయం కంటే విలువైనది ఏది లేదని కానీ దానినే చాలా మంది దుర్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు సమయం విలువను గుర్తించి నడుచుకోవాలని అన్నారు.విద్యార్థులు ఎప్పుడు పాజిటివ్ దృక్పథం అలవర్చుకోవాలని,అదేవిదంగా క్రమశిక్షణతో కూడిన విద్యార్థి జీవితం భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి తోడ్పడుతుందని తెలిపారు. విద్యార్థులు విషయ పరిజ్ఞానం కోసం ప్రశ్నించాలి, వినాలి,అనుసరించాలి అనే పద్ధతుల ద్వారా విషయాలను అవగతం చేసుకోవాలన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థుల దశ చాలా కీలకమైన దశ అని ఈ దశలో సరైన దిశా నిర్దేశం లోపించి వాళ్లు రకరకాలుగా ఒత్తిళ్లకు గురవుతారన్నారు. వీటిని సమర్థవంతంగా ఎదుర్కొగలిగిన వారు బావి నిర్దేశకులు అవుతారని తెలిపారు. టైం మేనేజ్మెంట్, పర్సనాలిటీ డెవలప్మెంట్ గురించి పాజిటివ్ నెగిటివ్ దృక్పథం గురించి వివరించారు.మానవులు విలువలతో కూడిన జీవితాన్ని గడపడం సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా జి అనిత ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సానిటరీ కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులు ప్రారంభం



**కమలాపూర్, జులై 16 (నినాదం):** మండలంలోని ఉప్పల్ గ్రామపంచాయతీ పరిధిలోగల గ్రామైక్య సంఘం భవనం వద్ద కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను బుధవారం మండల అభివృద్ధి అధికారి జి బాబు ప్రారంభించారు.ఈ భవన నిర్మాణానికి నిధులు స్వచ్ఛభారత్ మిషన్ నిధుల ద్వారా మంజూరు అయ్యాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యక్రమ అధికారి రమేష్, ఏపీఎం నారాయణ,ఉప్పల్ ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు మంద సుజాత, ఉప్పల్ గ్రామైక్య సంఘాల అధ్యక్షురాలు మమత, సలీమా, వివోఏలు లావణ్య,అపర్ణ, ఐకెపి సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ డీలర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా శంకర్



**మహాదేవపూర్ జూలై 16, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ డీలర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడుగా కడార్ల శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కటకం అశోక్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ డీలర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించగా సభ్యులు అధ్యక్షునిగా కడార్లశంకర్, ఉపాధ్యక్షుడిగా సామ నాగేందర్, ప్రధాన కార్యదర్శిగా బాసాని కృష్ణమూర్తి, కోశాధికారిగా ఆకుతోట రాజ్ కుమార్ లతో పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కడార్ల శంకర్ మాట్లాడుతూ డీలర్లకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు తోట సుధాకర్, వెంకట్ రెడ్డి, తడకల జగదీశ్వర్ తో పాటు మహదేవపూర్, పలిమెల మండలాల డీలర్లు పాల్గొని సన్మానించారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**సూర్యాపేట ప్రతినిధి జూలై 16 (నినాదం):** సూర్యాపేట పట్టణంలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో స్యాప్ సాన్వి కన్సల్టెంట్ హైదరాబాద్ కు చెందిన గ్లోబల్ ట్రైనర్ డి సుధాకర్ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా.వెంకటేశులతో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 90 శాతం పరిశ్రమలు ఈ సాఫ్ట్వేర్‌ను ఉపయోగించి ఆర్థిక వ్యవహారాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. సాఫ్ట్వేర్‌ను ఉపయోగించడం వలన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ అధ్యాపకులు చక్రవర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి, జూలై 16(నినాదం) :** జిల్లాలోని గ్రామపంచాయతీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి జిల్లా అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఆపరేటర్లతో గ్రామాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామపంచాయతీలలో



చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల భవనాలలో నెలకొన్న మరమ్మత్తుల వివరాలతో నివేదిక రూపొందించాలని, విద్యార్థులకు అందించే త్రాగునీరు, మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, సంక్షేమ వసతి గృహాలను సందర్శించి ఒక రోజు అక్కడ నిద్రించాలని, మండల ప్రత్యేక అధికారులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలో పంట సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ప్రభుత్వంచే గుర్తించబడిన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు.

## డిజిటల్ తరగతులు ప్రారంభం



**మంథని టౌన్ జూలై 16 (నినాదం) :** మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం డిజిటల్ తరగతులు ప్రారంభమయ్యాయి. విద్యార్థిలో నైపుణ్యాన్ని పెంచేందుకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా అకాడమిక్ ఇయర్ లో భాగంగా వీటిని ప్రారంభించారు. సైన్స్ గ్రూపు కు సంబంధించి నీట్, ఎంసెట్ తరగతులు, ఆర్ట్స్ గ్రూపు సంబంధించి క్లాట్, సిఏ ఫౌండేషన్ తరగతులను బోధించనున్నారు. రెగ్యులర్గా జరిగే తరగతులతో పాటు డిజిటల్ క్లాస్ లు నిర్వహిస్తారు.డిజిటల్ క్లాసులను ప్రారంభించడం పట్ల విద్యార్థినులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యను అందించడమే లక్ష్యంగా ఇంటర్మీడియట్ బోర్డు ఉన్నట్లు ప్రిన్సిపల్ సయ్యద్ సలీం తెలిపారు.

## పీఆర్టీయూసీ సంఘం రాజకీయంతో నడుస్తుంది



**మంథని జూలై 16( నినాదం):** రాజకీయాలకు తావు లేకుండా నడవవలసిన పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం రాజకీయంతో నడుస్తుందని పి ఆర్ టి యు బాధిత నాయకులు కర్ర సురేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలో బీసీ ఎస్సీ ఎస్టీ కమిషన్, మానవ హక్కుల కమిషన్, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలను కలిసి పిఆర్టియు నాయకుల అహంకారం గురించి వివరిస్తామని, బాధితులకు న్యాయం జరిగేలా చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బహుజన కార్యకర్తలను ఏకం చేసి కార్యాలన్నీ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

## అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, పిల్లల సంక్షేమానికి కృషి

**కేంద్ర రోడ్డు, రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర**

**ఆసిఫాబాద్,జులై 16 (నినాదం న్యూస్) :** అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికల సంక్షేమానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కేంద్ర రోడ్డు, రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద 19 లక్షల రూపాయలతో నిర్మించిన ఆదర్శ అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనప కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి సందర్శించి కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అందిస్తున్న పోషక ఆహారంపై సమీక్షించి, పిల్లలతో అక్షరాభ్యాసం చేయించి, వంటశాలను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలు, టీచర్లు ఏక రూప దుస్తులు ధరించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు సరైన సమయంలో పోషక ఆహారాన్ని అందించాలని, బరువు, ఎత్తు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఆంగ్లంలో వ్రాసిన కథలపై విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, ధ్రువపత్రాలు అందజేశారు. భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ సౌజన్యంతో అందించిన సంచార సైన్స్ ప్రయోగశాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్



తివారి, సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల శాసనసభ్యులు హరీష్ బాబు, కోవ లక్ష్మి లతో కలిసి సందర్శించి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వారికి సేవలు అందిస్తున్న డయాలసిస్ సెంటర్ ను పరిశీలించి, ఆసుపత్రిలోని వివిధ వార్డులలో చికిత్సలు పొందుతున్న ప్రజలతో మాట్లాడి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి పర్యవేక్షకులను ఆదేశించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో చదువుతున్న వైద్య విద్యార్థుల వివరాలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న కేంద్ర సహాయ మంత్రి బృందాన్ని భవన సముదాయంలోని స్టేట్ చాంబర్ లో శాలువాలతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి ఆడేపు భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్

**సుల్తానాబాద్, జూలై 16(నినాదం):** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు ను సుల్తానాబాద్ బిజెపి శ్రేణుడు మిట్టపల్లి ప్రవీ ణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.హైదరాబాద్ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బి జె పి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామ్ చందర్ రావుని కలిసి పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో భారతీయ జనతా పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని, నాయకులు కార్యకర్తలు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తే రాబోవు ఎన్నికల్లో స్థానిక సంస్థల్లో భారతీయ జనతా పార్టీ అన్ని స్థానాల్లో జెండా ఎగురవేస్తుందని తెలిపినారు .ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సం జీవరెడ్డి , మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, అమరగాని ప్రదీప్ గౌడ్, కొల్లూరి కుమార్ పాల్గొన్నారు.



## విద్యార్థినికి ల్యాప్ టాప్ అందజేసి ఔదార్యాన్ని చాటిన మాజీ సర్పంచ్

**సుల్తానాబాద్, జూలై 16(నినాదం):** నిరుపేద విద్యార్థినికి పై చదువుల కోసం ల్యాప్ టాప్ ను కాట్నపల్లి మాజీ సర్పంచ్ మోరపల్లి మోహన్ రెడ్డి అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నా డు.సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన మేకలఓదెలు కూతురు బీటెక్చదువుతుం డగా పై చదువుల కోసం ల్యాప్ టాప్ అవసరమ ని తెలుపగా, వెంటనే స్పందించి మాజీ సర్పంచ్ మోరపల్లి మోహన్ రెడ్డి 50వేల రూపాయల వి లువ గల ల్యాప్ టాప్ కొనుగోలు చేసి బిటెక్ విద్యార్థి పూజితకు బుధవారం తన నివాసంలో అం దజేశారు. ఈ సందర్భంగా తనకు అండగా నిలి చిన మాజీ సర్పంచ్ కి



విద్యార్థిని తో పాటు కా ట్నపల్లి ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పల్లె పల్లెకు బస్సు నడిపిస్తాము : ఎమ్మెల్యే బాలునాయక్



**చింతపల్లి, జూలై 16(నినాదం) :** నియోజకవర్గంలోని ప్రతి మారుమూల పల్లెకు ఆర్టీసీ బస్సును నడిపించడమే తన లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ నుంచి వైజాగ్ కాలనీ వరకు నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును బుధవారం ఆయన ఆకు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజాగ్ కాలని, కంబాలపల్లి, కాచరాజు పల్లి, పెద్ద మునిగల్ , కొత్తపల్లి, నేరేడు గొమ్ము, తిమ్మాపురం గ్రామస్తులు ఆర్టీసీ బస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.ప్రయాణికులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు నడపాలని, ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షించాలని అధికారులను ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని వివరించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడిపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ రీజినల్ మేనేజర్ జానిరెడ్డి మాట్లాడుతూ దేవరకొండ కి దాదాపు తొంబై సంవత్సరాల చరిత్ర ఉందని, ప్రయాణికులు ఆర్టీసీని ఆదరించాలని,రద్దీకి అనుగుణంగా సేవలను విస్తరిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజ్ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ సైదులు, ఏం ఎఫ్ కృష్ణయ్య, వెల్ఫేర్ బోర్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు,సంస్థ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయండి

**మహాదేవపూర్ సిఐ రాంచందర్ రావు**



**మహాదేవపూర్ జూలై 16,( నినాదం):** మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కర కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సీఐ రాంచందర్ రావు అన్నారు. బుధవారంజిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.అనంతరం మండలంలోని ఎనిమిది మంది గంజాయి వినియోగ దారులకు స్థానిక పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తో పాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బెదిరింపు చర్యలు.. అక్రమ కేసులకు భయపడేది లేదు

**ముమ్మాటికి తెలంగాణ ఆధారితం కాళేశ్వరమే**

**తొలి సీఎం కేసీఆర్, కేటీఆర్ ప్రజా నాయకులు**

**బీఆర్ఎస్ నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి**

**గోదావరిఖని: జూలై 16 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలో, రామగుండం నియోజకవర్గంలో అరాచక పాలనపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తొలి సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో ప్రజాక్షేత్రంలో అవుట్ రైట్ పోరాటం తప్పదు అని బీఆర్ఎస్ నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం అమెరికా నుండి తొలిసారి గోదావరిఖనికి క్రియాశీలక రాజకీయాల్లో అరంగేట్రం చేస్తూ వచ్చిన నాయకుడికి స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు, ముస్లిం మైనారిటీ మహిళలు ఘనస్వాగతం పలికారు. వీర తిలకం దిద్ది మంగళ హారతులు పట్టారు. ఈ సందర్భంగా ముందుగా రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం జంక్షన్ వద్ద ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి



నివాళులర్పించారు. అనంతరం గాంధీ విగ్రహానికి క్షీరాభిషేకం, జలాభిషేకం నిర్వహించి పూలదండ వేశారు. అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడతాం అని హెచ్చరిక చేశారు. బెదిరింపు చర్యలు, అక్రమ కేసులకు భయపడేది లేదు అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నియంతృత్వ పాలనను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తామని అన్నారు. గులాబీ కండువాతో ప్రజలకు అండగా నిలుస్తాం అని



తెలిపారు. ముమ్మాటికి తెలంగాణ ఆధారితం కాళేశ్వరమే అని అన్నారు. కనీస ఆలోచన అవగాహన లేని నాయకులు ఇప్పటికీ కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయే కూలేశ్వరం అని ఎద్దేవా చేస్తున్నారని, రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని తీవ్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత 10 సంవత్సరాలు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ విజనరీతో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా కొనసాగింది అని అన్నారు. ఇక కాంగ్రెస్ 420 హామీలపై, అసత్యపు ప్రచారాలపై యుద్ధం మొదలైంది అని బల్ల చరిచి చెప్పారు.

## ఫోటోగ్రాఫర్లకు అండదండగా ఉంటా

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, జులై 16 (నినాదం) :** వనపర్తి నియోజకవర్గంలోని ఫోటో గ్రాఫర్లందరికీ తాను ఎల్లవేళలా అండగా ఉంటారని, ఎలాంటి సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంవైఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఫోటోగ్రాఫర్లకు సంఘం తరపున అందించే రాష్ట్రస్థాయి గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్లందరికీ తాను ఎల్లవేళలా అండదండగా ఉంటానని, ఫోటోగ్రాఫర్ల సంఘానికి కావలసిన సంఘ భవన నిర్మాణాన్నీ త్వరలోనే ఏర్పాటు చేసుకుందామని ఎమ్మెల్యే అన్నారు. సోనీ కంపెనీ తరపున నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం నాయకులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మడేలయ్య స్వామి బోనాల జాతర

**డప్పు చప్పులు బోనాలతో**

**భారీ ర్యాలీ నిర్వహించిన మహిళలు**

**గోదావరిఖని జూలై 16 (నినాదం):** రజకుల కుల ఆరాధ్య దైవమైన శ్రీ మడేలయ్య స్వామి బోనాల జాతరను ఎల్బీనగర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా మహిళలు ప్రతి ఇంటి నుండి బోనాలు ఎత్తుకొని, డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల నడుమ ఊరేగింపుగా అడ్డగుంటపల్లి పల్లి లోని శ్రీ మడేలయ్య స్వామి ఆలయానికి చేరుకున్నారు.ఆలయంలో స్వామివారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని రజకులు స్వామివారిని కోరుకున్నారు.ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ, “భవిష్యత్తులో మడేలయ్య స్వామి బోనాలను మరింత వైభవంగా, ఐక్యతతో నిర్వహిస్తామనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కొండపర్తి సంజీవ్,



మామిడి పోషం,బొడ్డు పెల్లి రంజిత్, మామిడి రమేష్, గూడెపు రామచందర్, మామిడి రాజయ్య, పూసాల రాజయ్య, కొత్తపెల్లి శంకర్, పున్నం సారయ్య,మామిడి కుమార్, మామిడి మహేందర్, మామిడి అశోక్, మామిడి రమేష్, పూసాల శ్రీనివాస్, పూసాల శీను,యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ తల్లి బోనాల వేడుకలు



**మంథని, జూలై 16 (నినాదం):** గంగమ్మ తల్లి బోనాల జాతర వేడుకలను గంగపుత్ర బెస్తలు బుధవారం అంగరంగ వైభవంగా ఘనంగా జరుగుపుకున్నారు. ప్రత్యేకంగా ఆలంకరించిన పల్లకిలో శ్రీ గంగామాత విగ్రహాన్ని ఉంచి కొబ్బరి కాయ కొట్టి గంగమ్మ తల్లి బోనాల వేడుకను ప్రారంభించారు. గంగాపుత్ర బెస్తలు తమ సంపద్రాయ వృత్తి అయిన చేపలు పట్టే పెద్ద వలన అందంగా ఆలంకరించి ప్రదర్శిస్తుండగా, మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని ర్యాలీగా గోదావరి వరకు తరలి వెళ్లారు. ర్యాలీలో భాగంగా ప్రధాన రస్తాలో డీజే సౌండ్స్?తో పాటు సంప్రదాయల నృత్యాలు చేయడంతో పాటు చేపలు పట్టే విధానాలను ప్రదర్శించారు. అదే విధంగా డప్పు కళాకారులతో సైతం ప్రత్యేక నృత్యాలు చేశారు. గంగపుత్ర బెస్తలు నిర్వహించిన బోనాల వేడుకలను పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆనంతరం గోదావరి తీరం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గద్దెపై గంగమ్మ తల్లి, గౌరమ్మ, మత్స్యగిరింద్ర, చేప, తాబేలు ప్రతిమలను పెట్టి వివిధ రకాల పూలు, పసుపు, కుంకుమలతో ప్రత్యేకంగా పూజించారు. ఆనంతరం గంగ, గౌరమ్మలతో పాటు మత్స్యగిరింద, చేప, తాబేలు ప్రతిమలను గోదావరిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి సమర్పించిన బోనాలను గంగాపుత్రులు ప్రసాదంగా స్వీకరించడంతో పాటు సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గంగాపుత్ర సంఘం నాయకులు గంధం వెంకటస్వామి, అంకరి ప్రకాశ్, అంబటి సతీష్, అంబటి శ్రీనివాస్, గట్టయ్య, సొల్ల స్వామి, అటికేటి నరేష్, అంకరి శివమురళీ, అటికేటి కోటేష్, మోసం నర్సయ్య, జీదుల రాజేందర్, మోసం శంకర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.


## సుల్తానాబాద్లో ఘనంగా గోరింటాకు వేడుకలు



**సుల్తానాబాద్,జూలై 16(నినాదం):** ఆషాడ మాసం సందర్భంగా సుల్తానాబాద్ పట్ట ణంలోని బ్యాంక్ కాలనీ మహిళలు గోరింటాకు వేడుకలను వైభవంగా నిర్వహించుకున్నారు. బుధవారం బ్యాంక్ కాలనీలోని ధనలక్ష్మి సతీష్ నివా సంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అమ్మవారి ఫోటోకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముత్తయిదువలు అంతా కలిసి గో రింటాకులను నూరి అమ్మవారికి పెట్టిన అనంత రం మిగతా మహిళలంతా తమ చేతులకు కాళ్లకు అలంకరించుకున్నారు అనంతరం రిటైర్డ్ ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయురాలు వనజ, ఐల రాధ, అనసూయ,స్వరూప,శారద,మంజుల,శ్రీదేవితదితరు లు మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు విశిష్టత గురించి దానిని మహిళలు అలంకరించు కోవడం వెనుక ఉన్న పురాణ కథలను శాస్త్రీయ పద్ధతులను వివరించారు. ఆషాడమాసంలో మ హిళలు తప్పనిసరిగా గోరింటాకు సంబరాలు వే డుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంద ని తెలిపారు. అనంతరం మహిళలందరూ తీర్థ ప్రసాదాలు స్వీకరించి తమ కాలనీలోని మహిళ లందరికీ గోరింటాకు తో అలంకరించారు. ఈ కా ర్యక్రమంలో అరుణ, కరుణ, సుగుణ, పద్మ, లక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది

**హర్ష మల్హోత్రా, కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు, రహదారుల సహాయ మంత్రి**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 16(నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని కేంద్ర మంత్రి హర్ష మల్హోత్ర అన్నారు. జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయాన్ని బుధవారం కేంద్ర సహాయ మంత్రి వర్యులు హర్ష మల్హోత్రా సందర్శించారు. భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, నాయకులు కేంద్ర మంత్రివర్యులను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి హర్ష మల్హోత్రా మాట్లాడుతూ వెనకబడ్డ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇతోధికంగా నిధులు కేటాయిస్తుందన్నారు. అందులో భాగంగా జల్ జీవన్ మిషన్, పీఎం జన్మన్, పీఎం జుగా, రూర్బన్, పీఎం విశ్వకర్మ, పీఎంఈజీపి తదితర పథకాల సమీక్షకై తాను రెండు రోజులు జిల్లా పర్యటనకు వచ్చానని తెలిపారు. చాలా అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం భాజపా జిల్లా పార్టీ కార్యాలయ ఆవరణలో కేంద్ర మంత్రి వర్యులు మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు, భాజపా జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, మాజీ జడ్పీటీసీ అరిగేల నాగేశ్వర్ రావు, కోట్నాక విజయ్, కృష్ణ కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, అసెంబ్లీ కన్వీనర్లు గొల్లపల్లి వీరభద్ర చారి, సొల్లు లక్ష్మి, మాజీ ఎంపిపి అరిగేల మల్లికార్జున్, ఆంజనేయులు గౌడ్, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

"ఆరోగ్య మహిళ" వైద్య పరీక్షలు

# వేగవంతం చేయాలి

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి

అన్ని మందులు అందుబాటులో ఉంచాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**జమ్మికుంట (నినాదం):** జమ్మికుంట సామాజిక ఆసుపత్రి పరిధిలో మహిళలందరికీ ఆరోగ్య మహిళా ఉచిత వైద్య పరీక్షలు వేగవంతం చేయాలని, ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని జిల్లా కలె క్టర్ బుధవారం సందర్శించారు. వార్డులు, ఓపి విభాగం, ల్యాబ్, మెడికల్ స్టోర్స్, లేబర్ రూమ్ సందర్శించారు. వార్డులు పరిశీలించి రోగులతో మా డారు. ఆస్పత్రి సిబ్బంది వారికి అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు కంటే ముందే ఆస్పత్రిలో చేర్చుకోవాలని అన్నారు. ప్రతి నెలా ఓపి, ఐపి, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య మహిళ, డెలివరీల నెలవారి నివేదికలను సిద్ధం చేసి పంపాలని అన్నారు. రోగుల పట్ల మానవీయకోణంలో వ్యవహరించి వారికి సేవలు అందించాలని సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా బీపీ, షుగర్ సంబంధిత మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నప్పటికీ ప్రైవేటులో కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉచితంగా మందులు తీసుకునేలా చూడాలని సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 13 సంవత్సరాలు నిండిన మహిళలు, బాలికలందరికీ అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బీపీ షుగర్ థైరాయిడ్ వంటి మందులను అందించాలని అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు వివిధ రకాల ఆరోగ్య సేవలు సులభంగా అర్థమయ్యే విధంగా బోర్డులు డిస్ప్లే చేయాలన్నారు. టీబి వ్యాధి నివారణకు వీలైనన్ని ఎక్కువ పరీక్షలు చేయాలన్నారు. ఊయలను అందరికీ కనిపించేలా ఆవరణలో ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళలకు క్యాల్షియం, ఐరన్, మల్టీ విటమిన్, విటమిన్ సి మాత్రలు పంపిణీ చేయాలన్నారు. హాస్పిటల్లో కావలసిన అత్యవసర సదుపాయాలను వెంటనే సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రైవేట్ అంబులెన్సులు ఆస్పత్రికి దూరంగా నిలపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ బాబు, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఆడపిల్ల సూపరింటెండెంట్ శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

కేంద్ర రోడ్డు, రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర



**ఆసిఫాబాద్,జులై 16 (నినాదం):** వివిధ అనారోగ్య సమస్యలపై ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కేంద్ర రోడ్డు, రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర అన్నారు. బుధవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనప కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి సందర్శించి ఔషధ నిల్వల గదిని పరిశీలించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా వైద్యులు, సిబ్బందికి సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని, గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గర్భిణులు సకాలంలో అవసరమైన పరీక్షలు నిర్వహించుకునేలా వారికి అవగాహన కల్పించాలని, గర్భస్థ సమయంలో పాటించవలసిన జాగ్రత్తలపై గర్భిణులకు వివరించాలని తెలిపారు. అనంతరం మండలంలోని లింబుగూడ పి. వి. టి. జి. గ్రామంలో ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద 60 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన బహుళార్ధక ప్రయో జన కేంద్రాన్ని సందర్శించి అంగన్వాడి కేంద్రం, ఆరోగ్య కేంద్రం, కంప్యూటర్ తరగతిగది, పంచా యతీ కార్యదర్శి గదిని పరిశీలించారు. వెబ్ సైట్ ద్వారా ఖాన్ ఆన్లైన్ తరగతులను విద్యార్థులతో కలిసి వీక్షించారు. గ్రామాలలో బహుళార్ధక ప్రయోజన కేంద్రాలు సంతృప్తికరంగా ఉన్నాయని, ఈ కేంద్రాల ద్వారా అన్ని రకాల సేవలు ఒకే చోట అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.అంతకు ముందు గ్రామానికి విచ్చేసిన కేంద్ర సహాయ మంత్రి అధికారులతో కలిసి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి ఆడేపు భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి బాటలు

పటాన్ చెరులో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

ఇందిరా మహిళా శక్తితో మహిళల జీవితాల్లో వెలుగులు : కలెక్టర్






**జిన్నారం జూలై 16 (నినాదం):** ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల జీవితాల్లో ప్రభుత్వం వెలుగులు నింపుతున్నదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం పటాన్చెరువులో జరిగిన నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలకు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం ఉపాధి పథకాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం బ్యాంకు లింగేజి రుణాలు మంజూరు చేయడం ద్వారా మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతున్నది అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గం లోని అమీన్ పూర్ గుమ్మడిదల ,జిన్నారం, పటాన్ చెరువు ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులకు బ్యాంకులింకేజ్ రుణాలు కింద ముప్పై ఆరుకోట్ల నలభై నాలుగు లక్షల పద్దెనిమిది వేల రూపాయలు (36 ,44,18000) , అలాగే ఐదుగురు సభ్యులకు ప్రమాద భీమా , మరియు లోన్ భీమా ఇన్సూరెన్సు క్లెయిమ్ కింద పన్నెండు లక్షల యాభై వేల తొమ్మిదివందల తొంభై మూడు రూపాయలు చెక్లను పంపిణి చేశారు . ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడంతోపాటు, ప్రమాద బీమా ను కూడా కల్పిస్తుంది అన్నారు. బ్యాంకు లింకేజీ శ్రీనిధి ద్వారా మహిళలకు రుణాలు అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు . మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పెట్రోల్ పంపు, మహిళా శక్తి క్యాంటీన్లు విజయవంతంగా నడుస్తున్నట్లు తెలిపారు. మహిళలు వ్యాపార రంగంలో రాణించడం కోసం మహిళా శక్తి కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులను మార్కెటింగ్ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. పీఎం కౌశల్ యోజన కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ యూనిట్లు ఏర్పాటుకు కూడా రుణాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వీటితోపాటు అన్ని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను మహిళా సంఘాల సభ్యులతో ఏర్పాటుచేసి ప్రభుత్వ పాఠశాలలో జరిగే అభివృద్ధి పనులు మహిళా సంఘాల సభ్యులతో జరిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.రానున్న రోజుల్లో మహిళలకు ఇంకా ఎక్కువ మొత్తంలో రుణాలు అందజేసి ప్రభుత్వ సహాయాన్ని అందజేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ మెప్మా ల ఆధ్వర్యంలో సంయుక్తంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజ, సంబంధిత శాఖల అధికారులు ఎస్ హెచ్ జి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సానిటేషన్ సిబ్బంది సంక్షేమమే నగరపాలక సంస్థ లక్ష్యం

జవహర్ నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత



**జవహర్ నగర్ జూలై 16 (నినాదం):** మున్సిపల్ సానిటేషన్ సిబ్బంది సంక్షేమమే నగరపాలక సంస్థ యొక్క ప్రధాన లక్ష్యమని జవహర్ నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వందరోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా బుధవారం డ్వాక్రా భవనం లో," జాతీయ యాంత్రిక పారి శుద్య పర్యావరణ వ్యవస్థ కోసం చర్య"లో భాగంగా కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి పిపిఈ కిట్స్ (పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్మెంట్ కిట్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేవలు అందిస్తున్న శానిటేషన్ సిబ్బంది సేవలు అమోఘమని, ఆరోగ్యపరంగా వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారి సంక్షేమం కోసమే మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి తగిన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. వారు చేస్తున్న సేవలు అమోఘమని, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మిగతా అన్ని కార్పొరేషన్ల కంటే అభివృద్ధిలో మెరుగైన ఫలితాలని సాధిస్తున్నదని శుభ్రత పరిశుభ్రత విషయంలో కార్పొరేషన్లతో పోటీ పడుతున్నదని తెలిపారు. పర్యావరణం పచ్చదనం కోసం ప్రజలు విరివిగా మొక్కలు నాటాలని ప్రజలను చైతన్య పరచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జట్టింగ్ సిబ్బందికి ప్రత్యేక కిట్స్ ను అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు . ఈ కార్యక్రమంలో మేనేజర్ నగేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ కృష్ణప్ప, కృష్ణారెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సందీప్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA



## ఓటిటికి రెడీ అవుతున్న తమ్ముడు

వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న నితిన్.. ఈసారి కెరీర్లో నిలబడాలంటే ఖచ్చితంగా హిట్ కొట్టాలనే ఉద్దేశంతో 'తమ్ముడు' సినిమాకు ఓకే చెప్పారు. కానీ దర్శకుడు వేణు శ్రీరామ్ తెరకెక్కించిన ఈ మూవీ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. వర్ష బొల్లమ్మ సప్తమి గౌడ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం, జూలై 4న థియేటర్లలో విడుదలై మిక్స్డ్ టాక్తో కలెక్షన్ల పరంగా బలహీనపడిరది. ఈ మూవీతో హిట్ కొట్టాలని అనుకున్న నితిన్ కలలు కల్లలయ్యాయి. బాక్సాఫీస్ జర్నీ ప్రారంభించినప్పటి నుంచి ఒక్కసారి కూడా ఈ చిత్రం పాజిటివ్ రిజల్ట్ చూపించలేకపోయింది. కీలకమైన వీకెండ్లోనూ కనీస కలెక్షన్ కూడా రాలేదు. దీంతో, చిత్రబృందం త్వరగానే ఓటీటీ రిలీజ్కు మారుతున్నట్లు– తెలుస్తోంది. ఇప్పటికే నెట్ఫ్లిక్స్ ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఆగస్టు 1 నుంచి స్ట్రీమింగ్ కి వచ్చేస్తుందిని తెలుస్తుంది.



## వార్-2పై పెరుగుతున్న అంచనాలు

### డిఫరెంట్ రోల్తో ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీ

ఆడియన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2'. 2019లో హృతిక్ రోషన్, –టైగర్ ష్రాఫ్ కాంబినేషన్లో వచ్చిన మూవీ భారీ హిట్ అయ్యింది. అదే సిరీస్కు ఇది సీక్వెల్. ఈసారి కథ మరింత ఇంటెన్స్గా ఉండబోతుందన్న అంచనాలు ఉన్నాయి. హృతిక్ మళ్లీ రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించబోతుండగా, ఎన్టీఆర్ తొలిసారిగా హిందీ లో పెద్ద స్కోప్ ఉన్న ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా, అలాగే, యష్ రాజ్ ఫిలిమ్స్ అధినేత ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇక కియారా అద్వానీ హీరోయిన్గా నటిస్తున్న ఈ మూవీ నుంచి, అభిమానుల ఎదురు చూపులకు చెక్ పెడుతూ తాజాగా మరో ఆసక్తికర అప్డేట్ వచ్చేసింది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి కౌంట్డౌన్ పోస్టర్ విడుదలై బజ్ పెంచింది. తాజాగా విడుదలైన ఈ కౌంట్డౌన్ పోస్టర్లో ఎన్టీఆర్ పవర్ఫుల్ లుక్లో కనిపించారు. మాస్కతో, టెన్నింగ్ గ్లాస్లు ధరించి, బ్లాక్ గేర్లో కనిపించిన ఎన్టీఆర్ లుక్ ఫ్యాన్స్కి ఫుల్ మాస్ హై ఇచ్చింది. ఆయన ఎక్స్ వేదికగా ఈ పోస్టర్ను పంచుకోవడం కూడా మరో హైలైట్. ఇక అభిమానులు 'విలన్ అయినా వీర్గా ఉన్నాడు', 'డార్క్ షేడ్స్లో ఎన్టీఆర్ ఓ రేంజ్' అంటూ కామెంట్లతో సోషల్ మీడియాలో ముంచెత్తుతున్నారు.






### ఆగస్టులో రాజాసాబ్

## ఫస్ట్ సింగిల్

ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ప్రభాస్కి ఉన్న స్థానం ప్రత్యేకమైనది. 'బాహుబలి' తర్వాత ఆయన సెలబ్రిటీ– స్టేటస్ అంతర్జాతీయంగా పెరిగింది. దీంతో ఆయన ప్రతి సినిమా మీదా అభిమానుల్లో, ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన అంచనాలు నెలకొంటున్నాయి. ప్రస్తుతం ఆయన నటిస్తున్న మాస్ ఎంటర్–టైనర్ 'ది రాజా సాబ్' మూవీ కోసం ప్రేక్షకులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీ నుండి రీసెంట్గా విడుదలైన టీజర్లో ప్రభాస్ విభిన్న లుక్స్తో, కామెడీ, హీరోయిజం రెండు చూపించి అంచనాలు రెట్టింపు చేశాడు. మారుతి ప్రభాస్తో ఏదో అద్భుతం చేస్తున్నాడు అని క్లియర్గా అర్థం అవుతుంది. ఇందులో మాళవిక మోహన్, నిధి అగర్వాల్,రిద్ధి కుమార్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. కాగా ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా, తాజాగా ఈ మూవీ నుంచి ఇప్పుడు మరో ఆసక్తికర అప్డేట్ బయటికి వచ్చింది. అదే ఫస్ట్ సింగిల్ గురించి. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, 'ది రాజా సాబ్' నుంచి ఫస్ట్ సింగిల్ను ఆగస్ట్ మొదటి వారంలో విడుదల చేయాలని చిత్రబృందం భావిస్తోంది. ఇది ప్రభాస్ పైనే డిజైన్ చేసిన సోలో మాస్ సాంగ్ అని సమాచారం. ప్రస్తుత టాలీవుడ్ ట్రెండ్ను బట్టి చూస్తే, థమన్ సాగే మాస్ బీట్, విజువల్స్తో ఈ పాటకు మంచి వర్షన్ వచ్చే అవకాశం ఉందట. ఇటీవలే విడుదలైన టీజర్కి మాస్ రెస్పాన్స్ రాగా, థమన్ అందించిన మ్యూజిక్కి ప్రత్యేకంగా ప్రశంసలు లభించాయి. ఇదే ఊపులో, తాజాగా వినిపిస్తున్న బజ్ ప్రకారం ప్రభాస్పై ప్రత్యేకంగా తెరకెక్కిన సోలో సాంగ్కు కూడా, తన మాస్ మేజిక్ని చూపించబోతున్నారట.

## రవితేజకు పితృవియోగం

రాజగోపాల్ మృతికి పలువురు సంతాపం



టాలీవుడ్లో మరో విషాదం నెలకొంది. మాస్ మహారాజా రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు (90) మంగళ వారం రాత్రి కన్నుమూశారు. గత కొంత కాలంగా వయో భారం, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన హైదరాబాదులోని రవితేజ నివాసంలో తుది శ్వాస విడిచారు. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు వారి కుటుంబ సభ్యులకు సోషల్ మీడియా ద్వారా తమ సంతాపం తెలిపారు. రవితేజ తండ్రి భూపతి రాజు రాజగోపాల్ వృత్తి రీత్యా ఫార్మసిస్ట్ గా పని చేసేవారు. ఈ నేపథ్యంలో ఆయన పలు ప్రాంతాలలో ఉద్యోగం చేయాల్సి రావడంతో తాను అనేక ప్రాంతాలు చిన్నప్పుడే తిరగాల్సి వచ్చిందని రవితేజ పలు సందర్భాలలో పంచుకున్నారు. అలా అనేక ప్రాంతాలలో పనిచేస్తూ రావడంతోనే రవితేజకు అనేక యాసలు ఒంటబట్టాయని కూడా సన్నిహితులు చెబుతూ ఉంటారు. ఇక రాజగోపాల్ రాజుకు ముగ్గురు కుమారులు రవితేజ, రఘు, భరత్ రాజు. ఇక భూపతి రాజు రాజగోపాల్ రాజు స్వగ్రామం ఆంధ్ర ప్రదేశ్ లోని జగ్గంపేట. మెగాస్టార్ చిరంజీవి సహా చాలా మంది ప్రముఖులు రవితేజ తండ్రి మృతికి సంతాపం తెలియ జేస్తున్నారు.

### తల్లిదండ్రులైన

## కియారా, సిద్ధార్థ దంపతులు



బాలీవుడ్ స్టార్ కపుల్ కియారా అద్వానీ మరియు సిద్ధార్థ్ మల్హోత్రా దంపతులు తల్లిదండ్రులయ్యారు. మంగళవారం రాత్రి నటి కియారా అద్వానీ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ముంబైలోని హెచ్.ఎన్. రిలయన్స్ ఆసుపత్రిలో కియారా ప్రసవించినట్లు బాలీవుడ్ మీడియా వర్గాలు వెల్లడిరచాయి. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు– వైద్యులు తెలిపారు. ఇక కియారా, సిద్ధార్థ్ తల్లిదండ్రులు అవ్వడంతో వారికి బాలీవుడ్ ప్రముఖులతో పాటు సన్నిహితులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాము తల్లిదండ్రులైన విషయాన్ని కియారా–సిద్ధార్థ్లు సోషల్ మీడియాలో తెలుపుతూ.. మా హృదయాలు ఆనందంతో నిండిపోయాయి, మా ప్రపంచం పూర్తిగా మారిపోయింది. మాకు ఒక ఆడపిల్ల పుట్టింది, ఇది నిజంగా దేవుడిచ్చిన వరం అంటూ ఈ జంట రాసుకొచ్చింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741